# సేత్ విజ్ఞానం

# జీవితం ఒక వరం




వి.వి. రమణ

# జీవితం ఒక వరం

## సేత్ విజ్ఞానం

**V.V.Ramana**

**Akshara Publishers**
**VIJAYAWADA**

**Published by** :

**V. Krishna, V. Avinash**
**Akshara Publishers**
Plot -23, K.P. Colony,
VIJAYAWADA.
Cell No: 9963 258 796

**Title**

**Jeevitham Oka Varam (Telugu)**
**(Seth Vignanam)**
First Edition : Sept 2009
Cover design concept : V.V. Ramana
Special Price : **Rs. 130/-**

All rights reserved. No part of this book may be translated or reproduced in any form, or by any means without the permission of the Publishers

**DTP Layout :**

**Sri Lakshmi Graphics**
#31-20-10/A, D.B.R.K. Street,
Machavaram Down,
VIJAYAWADA - 4.
Cell : 9652 606 444, 9393921608

**For copies contact :** 9963 258 796, 9985 763 446
**copies available at : Vishalaandhra Book House** all branches at Hyderabad - Abids & Sultan Bazar, Vijayawada , Vizag, Guntur, Anantapur, Hanumakonda, Tirupathi, Kakinada, Karimnagar, Ongole, Srikakulam.

**Printed at :**

**Nagendra Enterprises**
Suryaraopet, VIJAYAWADA-2.
Ph : 0866-2432077

## మా ప్రచురణలు

1. మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)
2. థాట్ పవర్ (సేత్ విజ్ఞానం)
3. దివ్య సంపద [మీ సంపద మీ చేతుల్లో] (రామ్తా విజ్ఞానం)
4. జీవితం ఒక వరం (సేత్ విజ్ఞానం)
5. దివ్యసందేశం (థాట్‌పవర్ -2) (సేత్ విజ్ఞానం)
6. జీవిత వికాసం (సేత్ విజ్ఞానం)
7. మహా సంకల్పశక్తి (రామ్తా విజ్ఞానం)
8. అపరిమితమైన జీవితం
9. నాలుగు గొప్ప సత్యాలు (న్యూ ఏజ్ ఫిలాసఫి)
10. అందుకే నీవు యోగివి కా!
11. మహాజీవిత శాస్త్రం (సేత్ విజ్ఞానం)
12. అన్‌లిమిటెడ్ మైండ్ పవర్ (సేత్ విజ్ఞానం)

### <u>ప్రచురించవలసినవి</u>

1. మీ ఆత్మశక్తి అనంతం (సేత్ విజ్ఞానం)
2. మైండ్ పవర్ -2 (సేత్ విజ్ఞానం)
3. జయహో ఆనందం, జయహో జీవితం (రామ్తా విజ్ఞానం)
4. దివ్యాత్మలు మీరు (రామ్తా విజ్ఞానం)
5. జీవిత ధర్మ సూక్ష్మాలు (సేత్ విజ్ఞానం)
6. ధ్యానం ఎందుకు? (**Why meditation?**)
7. 2011 తర్వాత (దివ్య యుగం)
8. అవతార్ (మహా సందేశం)

# విషయ సూచిక


పేజి

1. జీవితం ఒక వరం ---------------------- 05

2. నమ్మక వ్యవస్థ -------------------------- 19

3. జీవితంలో విజయం --------------------- 33

4. వర్తమానంలో జీవించండి --------------- 73

5. మరణానంతర జీవితం------------------- 93

# 1. జీవితం ఒక వరం

ఆత్మ చైతన్య పరిణామం చెందడానికి మహామూల చైతన్యం నుండి వెలువడిన ఒకానొక (ఆత్మ) శకలం భూమి మీద ప్రస్తుతం ఒక జీవాత్మగా జన్మ తీసుకోవడం జరిగింది. జీవితం అనే మహా ప్రయాణంలో కోటానుకోట్ల లోకాలు దాటి ప్రయాణిస్తూ ఈ వర్తమానంలో 'భూమి' అనే పాఠశాలలో ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకుంటూ జ్ఞానాన్ని (knowledge) పురోగమింప జేసుకుంటున్నది.

భూమి మీద ఈ జీవితం ఒక గొప్పవరం! మనిషి తన జీవితంలో అన్ని కోణాలలో అభివృద్ధి చెందడానికి, చైతన్య పరిణామం చెందడానికి, ప్రతిక్షణమూ ఆనందంతో ఆస్వాదిస్తూ జ్ఞాన విస్తరణను కావించుకోవడానికి సర్వశక్తి సామర్థ్యాలను తనలో ఇముడ్చుకుని జన్మ తీసుకోవడం జరిగింది.

భూమి మీద సమస్త జీవజాతుల చైతన్య పరిణామంతో మమేకమయి ఆధ్యాత్మిక పురోభివృద్ధి చెందడం కోసం దానికనుగుణంగా మానవ దేహం జెనెటిక్ నిర్మాణం (genetic structure) తీసుకోవడం జరిగింది. భౌతిక పదార్థం (physical matter) తో ముడిపడిన భౌతిక సంఘటనలను (physical events) సర్వసమర్థవంతంగా ఎదుర్కొంటూ వాటిని జీవితానుభవాలుగా స్వీకరించడం ద్వారా మానసిక+ జీవిత+ ఆధ్యాత్మిక+ చైతన్య వికాసాన్ని విస్తరింప జేసుకుంటూ పరిణామం చెందడానికి అనుగుణమైన జెనెటిక్ నిర్మాణాన్ని మీ దేహంలో ఇముడ్చుకుని జన్మ తీసుకోవడం జరిగింది.

Life is sacred and All Life seeks value fulfilment,not physical survival -జీవశక్తి మహిమాన్వితమైనది. జీవాత్మలుగా జన్మ తీసుకుంటున్న ఈ జీవశక్తి మహామూల చైతన్యం (All That Is) నుండి ఉద్భవిస్తున్నది. కేవలం భౌతిక ప్రపంచంలో మనుగడ కోసం మాత్రమే గాకుండా ఎంతో అర్ధాన్ని, పరమార్ధాన్ని పొందం కోసం ఈ జీవశక్తి జీవాత్మలుగా జన్మలు తీసుకుంటున్నాయి.

ఈ భూమి మీద మీ జీవితానికి అర్థమూ,పరమార్థమూ అనేవి లేకపోతే ఇక్కడ జన్మ తీసుకోవలసిన అవసరం వుండదు. జీవాత్మలూ ఇక్కడ జన్మ తీసుకోవడం జరగదు. “నేను ఆధ్యాత్మికంగా పురోభివృద్ధి చెందుతున్నాను లేదా ఈ జీవితానికి అర్ధమూ, పరమార్ధమూ వుంది” అనే ఫీలింగ్స్ లేకపోతే జీవితం ముందుకు పురోగమించదు. ఆ ఫీలింగ్స్ లేనపుడు మనిషి (లేదా ఇతర జీవాత్మలు) మరణాన్ని ఆహ్వానించి దేహం నుండి నిష్క్రమించడం జరుగుతుంది. జీవాత్మల ఆధ్యాత్మిక చైతన్య పరిణామానికి ‘మరణం’ (death) అనేది తప్పని సరి.

ఈ మహామూల ప్రకృతిలో అన్ని జీవాత్మలూ ఎంతో విశిష్టతనూ పారమార్ధికతను కలిగివుంటున్నాయి. ప్రకృతి పట్ల అపారమైన నమ్మకంతో జీవించడం అలవాటు చేసుకోవడం అత్యంతావశ్యకం! కీటకజాతి, వృక్షజాతి, పక్షిజాతి ...ఇంకా అన్ని జీవజాతులూ ఈ ప్రకృతిపైన అపారమైన నమ్మకాన్ని కలిగి వుంటూ జీవచైతన్య పరిణామాన్ని పొందుతున్నాయి. సూర్యరశ్మి కోసమో,లేదా వర్షం కోసమో ఏ జంతువూ లేదా ఏ పక్షీ లేదా ఏ కీటకమూ భిక్షాటన చేయడం లేదు. వాటికి కావాల్సిన అన్నింటినీ ఈ మహాప్రకృతి సమకూరుస్తున్నది. జీవితాన్ని బహుముఖ కోణాలలో చైతన్య పరిణామం చెందించడానికి కావలసిన అన్ని వనరులనూ ఈ ప్రకృతి సమకూరుస్తున్నది. ఏ జీవాత్మ కూడ భయాందోళనలు లేకుండా జీవిత ప్రవాహాన్ని కొనసాగించడానికి అవసరమయ్యే సమస్త సంపదలను+సమస్త సౌకర్యాలను+సమస్త వనరులను ఈ ప్రకృతి ప్రసాదిస్తూన్నది.

ఈ ప్రకృతిలో ఏ జీవాత్మ కూడ భయాందోళనలకు గురి కాకుండా జీవ చైతన్య పరిణామాన్ని చెందించు కోగలుగుతున్నపుడు మనిషి దిగులు పడాల్సిన అవసరం ఏముంది? ప్రతి రోజూ సంపూర్తి ఆనందంతో జీవితానుభవాలను పొందుతూ చైతన్య పరిణామం చెందడం కోసమే మీరు జన్మ తీసుకోవడం జరుగుతూంది.

Life is a gift (and not a curse). You are a unique,worthy creature in the natural world -జీవితం ఒక గొప్ప వరం! ఈ మహా మూల ప్రకృతితో నిండిన ఈ ప్రపంచంలో మీరు ఎంతో విశిష్టమైన జీవాత్మగా ఎంచబడుతున్నారు. మీ చైతన్య పరిణామం (evolution of consciousness) సాటిలేనిది; అసామాన్యమైనది. మీ చైతన్య పరిణామం అన్ని జీవజాతుల చైతన్య పరిణామాన్ని ప్రభావితం చేస్తుంది.తద్వారా ఈ ప్రపంచం యొక్క సమిష్టి చైతన్య పరిణామాన్ని ప్రభావితం చేస్తుంది.

ఒక చీమ, ఒక రాయి, ఒక పక్షి, ఒక కొండ, ఒక నది, ఒక గ్రహం... ఒక గెలాక్సీ అన్నీ కూడ మహామూల చైతన్యం (All That Is = God) నుండి రూపాంతరం చెంది చైతన్య పరిణామం చెందుతున్న శకలాలే. మీరు ఎంచుకున్న దేహం + ఆత్మశక్తి కూడ ఆ మహా మూల చైతన్యం నుండి వెలువడిన ఒకానొక శకలమే. ఆ మహా మూల చైతన్యం యొక్క కోటాను కోట్ల శకలాలు వివిధ రూపాలలో, వివిధ లోకాలలో అంశాత్మలుగా విభజింపబడి ఆత్మ చైతన్య పరిణామం చెందుతూ వికాసం చెందుతున్నాయి.

మీరు ఎంచుకున్న ఈ దేహం మహా మూల చైతన్యం యొక్క ఒక భాగం. మీ దేహం (లోపలా మరి వెలుపలా) ఆత్మశక్తి (Soul stuff)తో నింపబడివుంది. ఈ ఆత్మశక్తి నిరంతరమూ చైతన్య పరిణామం చెందుతూంటుంది.

1. ఈ మహా ప్రకృతిలో ఏ జీవాత్మ కూడ కేవలం త్రీడైమన్షనల్ ఇంటెలిజెన్స్ (three dimensional intellegence) పై మాత్రమే ఆధారపడి జీవితం

ప్రవాహాన్ని కొనసాగించడం లేదు. త్రిదిశాతల ఇంటెలిజెన్స్ (లేదా త్రీడైమన్షనల్ ఇంటెలిజెన్స్) అనేది చాల పరిమితమైనది. అనంతమైన ఇంటెలిజెన్స్ (infinite intelligence) మహాసముద్రంతో పోల్చినపుడు త్రీడైమన్షనల్ ఇంటెలిజెన్స్ అనేది నీటి బిందువు పరిమాణంతో పోల్చవచ్చు.

2. దుర్భర పరిస్థితులు, కష్టాలు, అనారోగ్యం, దుఃఖం అనేవి చైతన్యశక్తిని అపక్రమ దిశలో వినియోగించడం వల్ల మీ జీవితంలోనికి ప్రవేశిస్తున్నాయి. మీ సంకల్పాలు, లక్ష్యాలను నిర్మాణాత్మక రీతిలో ఏర్పరచుకోవడం ద్వారా చైతన్యశక్తి సవ్యమైన దిశలో వినియోగింపబడుతుంది. Illness and suffering are due to misdirection of consciousness.

3. పరిమిత ఇంటెలిజెన్స్ పరిధిలో (in the range of limited intelligence),అహంకారం పరిధిలో (in the range of ego) మంచి,చెడు కర్మలు అనేవి నిర్ణయింపబడుతుంటాయి. ఈ మహా ప్రకృతిలో సృష్టిలో మంచి,చెడు అనేవి వుండవు. సమస్తమూ సృష్టే అయినపుడు తప్పు ఒప్పులనేవి వుండవు. అన్నీ కూడ చైతన్యపరిణామ విస్తరణ కోసమే సృష్టింపబడుతున్నాయి.

4. మీ యొక్క జడ్జిమెంట్ + అహంకారం (judgement + ego) పరిధిలో మాత్రమే మంచి కర్మలు, చెడు కర్మలు అని బేరీజు వేసుకుంటున్నారు. వాస్తవానికి అన్ని కర్మలనూ మీ అంగీకారంతోనే – మరింత చైతన్య పరిణామాన్ని పొందవచ్చుననే నమ్మకంతో – వాటిని ఎంచుకోవడం జరుగుతుంటుంది.

5. ఈ వర్తమానం నుండే (this present time) మీ జీవిత ప్రవాహం ముందుకు పురోగమిస్తుంటుంది. ఈ వర్తమానం అనేదే కేంద్రబిందువు (centre point). వృత్తం యొక్క కేంద్ర బిందువు (centre of the

circle) ఆధారంగా వృత్తపరిధి (circumference) ఎంత మేరకైనా విస్తరింపజేయవచ్చు. అదే మాదిరిగా వర్తమానం అనే కేంద్ర బిందువు ఆధారంగా ఎంతమేరకైనా మీ జీవితానుభవాల పరిధిని తద్వారా చైతన్య పరిణామ విస్తరణ పరిధిని పెంచుకోవచ్చు.

6. వృత్త పరిధి లేదా గోళం ఉపరితల పరిధి వాటి కేంద్ర బిందువు ఆధారంగా ఎంతమేరకైనా ఏవిధంగా విస్తరింపజేయవచ్చో అదే మాదిరిగా జీవితాన్ని బహుముఖకోణాలలో అపరిమితంగా విస్తరింపజేసుకునేందుకు గల అపారమైన శక్తి సామర్థ్యాలు ప్రతిమనిషిలోనూ ఇమిడివున్నాయి.

7. ఈ విశ్వసృష్టిని (సమస్త జీవాత్మలను) నడిపించేది వాటి అంతర్ ప్రపంచంలోని మూలచైతన్యమే (బ్రహ్మ పదార్థం = God stuff )

8. భూమి మీద జీవిత ప్రవాహం కొనసాగే ప్రక్రియలో భౌతిక ప్రపంచానికి (physical world) మరి అంతర్ ప్రపంచానికి (inner world = inner psyche) అనుసంధాన కర్తలుగా మానవ ఇంటెలిజెన్స్ మరి అహం (human intelligence and ego) వ్యవహరించడం జరుగుతుంది.

9. భౌతిక పదార్థం (physical matter) మరి శక్తి (energy) మధ్య గల సంబంధాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేయడం ద్వారా చైతన్య పరిణామం చెందడం కోసం ఇక్కడ జీవాత్మలు జన్మలు తీసుకోవడం జరుగుతుంటుంది. మానవజాతితో సహా అన్ని జీవాత్మలకూ ఈ భూమి మీద జీవితం ఒక గొప్ప వరం!

10. ఇతర జీవాత్మల చైతన్యపరిణామం మానవజాతి యొక్క చైతన్య పరిణామాన్ని మరింత ముందుకు నడిపించేందుకు దోహదపడుతుంది. జీవాత్మల చైతన్యపరిణామాన్ని ఆటంక పరచడానికి, జీవాత్మల పట్ల హింసకు పాల్పడడానికి ఏ మనిషికీ హక్కు లేదు.

11. You can not improve the quality of your own lives by destroying the quality of any other kinds of life - ఇతర జీవాత్మలు జీవిత ప్రవాహాన్ని ఆటంకపరచడం లేదా వాటి జీవిత విలువలను నాశనం చేయబూనుకోవడం లేదా హీనపరచడం ద్వారా మీ జీవిత విలువలను అభివృద్ధి చేయలేరు. ప్రతి జీవాత్మనూ పరమ పవిత్రమైన బ్రహ్మ పదార్థంగా (God stuff) ఎంచగలిగినపుడే మీలోని బ్రహ్మ పదార్థాన్ని గుర్తించగలుగుతారు. జీవాత్మలను చైతన్య పరిణామం చెందుతున్న పరమ పవిత్రమైన బ్రహ్మ పదార్థం శకలాలుగా (మహా మూల చైతన్య శకలాలుగా) గౌరవించినపుడు మాత్రమే జీవితంలో యదార్థమైన ఆనందాన్ని పొందుతారు. అంటే హింసను సంపూర్తిగా త్యజించాలి. కేవలం సక్సెస్ ఫిలాసఫీతో (success philosophy) మనిషి ఎదుగుతున్నాడనుకోవడం ఒట్టి భ్రమే! జీవాత్మల ఆత్మశక్తి పట్ల పవిత్రమైన భావం కొరవడినపుడు సక్సెస్ ఫిలాసఫీ మిమ్ములను కొయ్య గుఱ్రాల మాదిరిగా చేస్తుంది. అందులో జీవం వుండదు; ఆనందం వుండదు; సంతృప్తి వుండదు.

12. ప్రాపంచిక జీవితం (material life) మరి ఆధ్యాత్మిక జీవితం (spiritual life) వేరు వేరు కావు. రెండూ ఒకటే. జీవాత్మల పట్ల పవిత్రభావన లేనంత కాలమూ,సకలప్రాణి కోటి పట్ల అనురక్తి లేనంత కాలమూ, జీవ చైతన్యశక్తిని గుర్తించనంత కాలమూ – మనిషి సాధించే ప్రాపంచిక విజయాలన్నీ ఒట్టి కాగితపు పడవలే. మానవజాతి తక్షణమే హింసను విడనాడాలి. జీవజాతుల పట్ల హింసను తక్షణమే వదిలిపెట్టండి.

**హింస చోడో – హంస పకడో = హింసను వదిలి పెట్టి హంసను పట్టుకోండి.**

13. జీవాత్మలు వాటి చైతన్యశక్తి స్థాయిలో (consciousness level) కర్మలను ఎంచుకుంటాయి. కర్మల ఆచరణ + వాటి పర్యవసానాల (consequences) ఆధారంగా చైతన్య పరిణామం అనేది పురోభివృద్ధి చెందుతుంది.

**ఒక జీవాత్మకు గల నిర్ధిష్ట చైతన్యశక్తి స్థాయిలో మంచి కర్మలు లేదా చెడు కర్మలు అనేవి వుండవు. ఆ స్థాయిలో ఎంచుకున్న కర్మలు – వాటి పర్యవసానాలు ఆ జీవాత్మ పట్ల కరక్టుగానే (correct) వుంటాయి.**

ఒక నిర్ధిష్ట చైతన్యశక్తి స్థాయిలో ఆచరింపబడే కర్మలు మరింత ఉన్నత చైతన్యశక్తి స్థాయినుండి బేరీజు వేసినపుడు ఆ కర్మలన్నీ చెడువిగా అన్పిస్తాయి. అందుకే ఫలానా కర్మలు చెడువి లేదా ఫలానా కర్మలు మంచివి అని జడ్జిమెంట్ ఇవ్వడం సరియైన విధానం కాదు. ఈ సృష్టిలో మంచి కర్మలు మరి చెడు కర్మలు అంటూ ఏవీ వుండవు. జీవాత్మలు ఎంచుకునే కర్మలన్నీ జీవితానుభవాలు పొందడానికేనని మీరు తెలుసుకోవాలి. జీవితానుభవాల ద్వారా భావసంపద + జ్ఞానసంపద విస్తరిస్తాయి; చైతన్యపరిణామం పరంగా ముందడుగు వేయడం జరుగుతుంది.

In non duality, in no one instant any such thing as a 'problem','conflict','suffering' occur. Although, in reality, there is neither 'good' nor 'bad', it is obvious that all 'Actions' have consequences - 'అంతా తానే' అయినపుడు (అంటే అద్వైతంలో) సమస్య,బాధ,దుఃఖం,సంఘర్షణ అనేవి వుండవు. మంచి కర్మలు.చెడు కర్మలు అని వేర్వేరుగా వుండవు. జీవాత్మలు ఆచరించే 'కర్మలు + వాటి పర్యవసానాలకు' అనుగుణంగా జీవితంలో పాఠాలు (lessons) నేర్చుకోవడం జరుగుతుంటుంది.

(ఆధ్యాత్మిక) జ్ఞాన విస్తరణ అపారంగా వున్న జీవాత్మలు ఎంచుకుని ఆచరించే కర్మలు + వాటి పర్యవసానాలు ఎంతో నిర్మాణాత్మకంగా వుంటాయని ఇదివరకే చెప్పడం జరిగింది. అందుకే జ్ఞాన విస్తరణ అత్యంతావశ్యకం!

ఒక మనిషికి చైతన్యశక్తి స్థాయి తక్కువగా వున్నపుడు అతడు ఎంచుకునే కర్మలు నిర్మాణాత్మకంగా వుండవు. ఆ కర్మల పర్యవసానాలు వినాశకర రీతిలో వుంటాయి! అలాంటి వ్యక్తి తనను తాను హింసించుకోవడమే గాకుండా ఇతర జీవాత్మల పట్ల కూడ హింసాత్మక ధోరణిని కలిగి వుంటాడు. జ్ఞానసంపదను మరి చైతన్యశక్తిని విస్తరింప చేసుకోవడం ద్వారా మీరు ఎంచుకొనే కర్మలలో క్వాలిటినీ (quality) మరి వాటి పర్యవసానాలు నిర్మాణాత్మకంగాను వుంటాయి.

మనిషి యొక్క జ్ఞాన విస్తరణకు మరి చైతన్యశక్తి విస్తరణకు అవధులు (limitations) లేనేలేవు. నేను అభివృద్ధి చెందాలి. నాకు అపారమైన జ్ఞానసంపద కావాలి, ఈ విశ్వం ఎల్లవేళలా నన్ను ప్రేమిస్తూనే వుంది, ఈ జీవితంలో ఆనందాన్ని, అపరిమితమైన సంపదను పొందగలను - అనే దృక్పథంతో మీరు వుండగలిగినపుడు చాల అప్రయత్న పూర్వకంగా మీ అంతర్ ప్రపంచం మిమ్ములను ముందుకు నడిపిస్తుంది.

మీరు కలిగివుంటున్న బాహ్య ఇంటెలిజన్స్ (outer intelligence) మరి అహం లేదా అహంకారం (ego) మిమ్ములను తప్పుదోవ (mislead) పట్టించవచ్చునేమో గాని మీ అంతర్ ప్రపంచం మిమ్ములను ఎప్పటికీ, ఎల్లవేళలా సరియైన మార్గంలోనే నడిపిస్తుంటుంది.

14. అపరిమితమైన ఆత్మశక్తిని మీరు సంపూర్ణంగా విశ్వసించి తీరాలి. మానవ ఇంటెలిజెన్స్‌కు పరిమితులు వుంటున్నట్లు భ్రమ కలగవచ్చు గాని అంతర్‌శక్తికి పరిమితులు అనేవి లేవు. The Inner Self has no limitations. You are an unlimited being. You are God. Secrets are no longer

possible in the life. జీవితంలో రహస్యాలంటూ ఏవి వుండవు. నీవే దేవుడివి. నీవు అపరిమితుడివి.

15. **Lower consciousness in human beings causes negative, anti-life, false and destructive actions - మానవజాతికి తక్కువ స్థాయిలో చైతన్యశక్తి వుంటున్నపుడు నిరాశాకర ధోరణితో కూడిన కర్మలు, జీవశక్తికి చైతన్యానికి వ్యతిరేకమైన కర్మలు, అపక్రమ కర్మలు, మరి వినాశకర కర్మల వైపు ఆకర్షితమవడం జరుగుతుంది.**

మానవజాతికి చైతన్యశక్తి స్థాయి అధికంగా గల ప్రాంతం/దేశం / ప్రపంచంలో అక్కడి ప్రజలకు ఎంతో మానసిక పరిణితి, ఆధ్యాత్మికత, ఆరోగ్యం, మరి ఆనందం వుంటాయి. అక్కడి సమాజం పరిణితి చెందినదిగా వుంటుంది. ఒక ప్రాంతం / దేశంలోని ప్రజలకు ఆధ్యాతిక సంపద + చైతన్యశక్తి అధికంగా వుంటున్నపుడు వారి జీవనశైలి ఎంతో విశాల దృక్పథాన్ని (open mindedness) కలిగి వుంటుంది.

మనిషికి విశాలదృక్పథం అనేది ఆధ్యాత్మిక శక్తితో మాత్రమే అలవడుతుంది. ఆధ్యాత్మిక సంపదగల దేశంలోని/ ప్రపంచంలోని ప్రజలు సుభిక్షంగా వుంటారు; అక్కడి ప్రజలు ఆనందంగా ఆరోగ్యంగా జీవించగలుగుతారు.

16. ఈ సృష్టిలోని సమస్త జీవాత్మలూ శుభప్రదమైనవే. ఈ సృష్టి మొత్తమూ పవిత్రమైనదే, విశిష్టమైనదే, ఈ సృష్టిలో అసంభవమైనది ఏది వుండనే వుండదు. తర్కం ద్వారా విశ్లేషణ ద్వారా ఈ సృష్టిలో లోపాలను వెదకడం అనేది మీ మూర్ఖత్వం వల్ల జరుగుతుంటుంది.

☆ ☆ ☆

Judge yet not – ఏ తీర్పు ఇవ్వవద్దు. ఈ సృష్టి సమస్తము అద్భుతమైనదే అయినపుడు లోపాలను ఎలా వెదకగలరు? మీకు కనిపించే లోపాలన్నీ మీ మనస్సును ప్రతిబింబింపజేస్తున్నాయి.

**కారణాలను సాకుగా చూపి జీవాత్మలను చంపడం నేరం. మీపై దాడిచేసిన జీవాత్మను చంపడం కూడా నేరమే. మీ ఆత్మరక్షణ కోసం జీవాత్మను చంపడమూ నేరమే.** ఆత్మహత్య (suicide) నేరం; ఈ కర్మలన్నీ మీ అంతర్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తాయి; చైతన్య పరిణామాన్ని మందగమనంలో వుండేటట్లు చేస్తాయి.

**ఉదాహరణకు** : ఒక వ్యక్తి తనపై దాడి జరిగినపుడో లేదా తన కుటుంబ సభ్యులు ఇతరులచే హతం అయినపుడో ప్రతీకారచర్యగా ఇతరులను చంపడం లేదా ఆత్మరక్షణ కోసం ఇతర జీవాత్మను చంపడం అనేది హింస క్రింద లెక్క. అది భ్రష్టత్వమే అవుతుంది.

మానవ ఇంటెలిజెన్స్‌తో (human intelligence) తర్కం + విశ్లేషణ ద్వారా తను ఒక జీవాత్మను చంపడం సరియైనదేనని భావిస్తూ మభ్యపెట్టవచ్చు కాని అది హింసే! భౌతిక సంఘటనలను సృష్టించే శక్తిని మీరు కలిగి వుంటున్నపుడు ప్రతీకారం లేదా ఆత్మరక్షణ అనే మాటలు అర్థరహితం! జీవితంలో మీ ఇష్టానుసారంగా భౌతికానుభవాలను సృష్టించుకోవచ్చు.

To kill an animal or a man, under any circumstances, is a violation – ఎటువంటి పరిస్థితులలోనైనా సరే ఒక జంతువును లేదా మనిషిని చంపడం భ్రష్టత్వమే. అది మీ ఆధ్యాత్మిక చైతన్య ప్రగతిని ఆటంకపరుస్తుంది.

17. జీవితం మహిమాన్వితమైనది; పరమ పవిత్రమైనది; పరమాద్భుతమైనది; జీవితంలో ప్రతి క్షణాన్నీ నిత్యోత్సవం + నిత్యోత్సాహం + నిత్యానందంతో నింపాలి. మీ ఇంటెలక్టుకు (intellect) అర్థం కాకపోయినా సరే, జీవితం ఒక అంతుచిక్కని చిక్కు ముడుల ప్రయాణం అని అనిపించినా సరే మానవ

చైతన్య పరిణామాన్ని ఆమోదించి తీరాలి. జ్ఞాన విస్తరణతో ఒక్కొక్క చిక్కుముడి విడిపోతుంటుంది.

జీవితం అంటే సత్యం, శివం, సుందరం! జీవితం అనందమయ రూపకం!

18. మీ లక్ష్యాలు, సంకల్పాలు, ఆశలు, ఆకాంక్షలు, భయాలు, సందేహాలు, కోరికలు ఆలోచనా తరంగాలను ఉత్పత్తి చేస్తాయి. ఈ ఆలోచనా తరంగాలు ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ గలవి మాత్రం భౌతికతలంలో (physical plane) జీవితానుభవాలుగా మీకు తారసపడుతుంటాయి.

మీరు ఎదుర్కొంటున్న భౌతిక సంఘటనలన్నీ మీ అంతర్ ప్రపంచం నుండి సృష్టింపబడుతున్నాయి. మీ జీవితంలో ప్రవేశించే ఏ భౌతిక సంఘటన కూడ ఏదీ యాదృచ్ఛికంగా సంభవించదు. ప్రతి భౌతిక సంఘటనా (అది మంచిదిగాని లేదా చెడుది గాని) మీకు ఆధ్యాత్మిక సందేశాన్ని మోసుకొస్తుంటుంది.

Energy is boundless. It is exuberant. It knows no limits – ఈ విశ్వశక్తి అపారమైనది; అప్రమేయమైనది, అపరిమితమైనది. ఈ విశ్వశక్తి మీ వినియోగం కోసం ఎల్లవేళలా సిద్ధంగా వుంది. జీవితాన్ని అపరిమితంగా వ్యాకోచింపజేయండి. జీవిత సత్యాలను అపరిమితంగా వ్యాప్తి చెందించండి.

జీవితంలో ఎదురయ్యే అన్ని సంఘటనలూ శుభప్రదమైనవే; ఆధ్యాత్మిక సందేశాన్ని మోసుకొచ్చేవే;

**ఈ విశ్వంలో సమస్త జీవాత్మలూ తమ వాస్తవాన్ని తామే సృష్టించుకుంటున్నాయి.**

❁ ❁ ❁

భూమి మీద గల అన్ని జీవాత్మలలోనూ ఒకే వ్యాప్తిగల (a certain range) చైతన్యశక్తి ప్రవహిస్తూంది. ప్రతి జీవాత్మ ఎంతో విశిష్టతను, ప్రాముఖ్యతను సాటిలేనితనాన్ని కలిగివుంటూంది.

భూమి మీద జన్మ తీసుకున్న ప్రతి మనిషి కూడ ఎంతో అద్భుతమైనవాడే. ప్రతిమనిషిలోనూ ఒకే విశ్వచైతన్యశక్తి ప్రవహిస్తున్నది. ప్రతి మనిషి తన చైతన్యశక్తి రేంజిలో (in the range of consciousness) తన ఇష్టపూర్వకంగా కర్మలను (ఎంచుకుని) ఆచరించడం జరుగుతుంటుంది. వాటి పర్య వసానాలను, ఫలితాలను ఆస్వాదిస్తూ ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తుంటాడు.

భూమి మీద మనుషులు మరి ఇతర జీవాత్మలను ఇతర లోకవాసులు గాని లేదా గ్రహాంతర వాసులుగాని లేదా మీరు భావించే దేవతలు శాసించడమో లేదా నియంత్రించడమో ఎప్పటికీ సంభవించదు.

భూమి మీద గల జీవాత్మల చైతన్య పరిణామాన్ని ఆత్మజ్ఞాన విస్తరణను ఆటంకపరిచే శక్తులు ఈ విశ్వంలో ఎక్కడా వుండవు. మనిషి యొక్క ఆధ్యాత్మిక పురోగతిని ఆటంకపరిచే దుష్టశక్తులు అనేవి ఈ విశ్వంలో లేనేలేవు. ఉన్నది ఒకే విశ్వశక్తి. అందులో దుష్టశక్తులు లేదా మంచిశక్తులు అంటూ వేరువేరుగా వుండవు.

గ్రహాంతర వాసులు లేదా హైయర్ డైమన్షన్స్‌లోని జీవాత్మలు (మీరు భావిస్తున్న దేవతలు) భూమిమీదగల మనుషులు + ఇతర జీవజాతులను భయపెట్టడం లేదా ఆధ్యాత్మిక పురోగతిని ఆటంకపరచడం అనేవి జరగవు. ఈ విశ్వంలో ఎల్లప్పుడూ పరస్పర సహాయసహకారాలు వుంటుంటాయి తప్ప ఒకరు ఇంకొకరిని భయపెట్టడం లేదా ఆటంకపరచడం జరగదు.

మహా మూలచైతన్యం నుండి వెలువడిన కోటానుకోట్ల ఈ శకలాలే

గెలాక్సీలుగా, నక్షత్రాలుగా, సౌర వ్యవస్థలుగా, గ్రహాలు + అందులోని జీవాత్మలుగా ఇంకా మీ ఊహాశక్తికి అందని వివిధ స్థితులు మరి వివిధ డైమన్షన్స్ గల లోకాలుగా సృష్టింపబడి చైతన్య పరిణామం చెందుతున్నాయి.

మహామూల చైతన్యం నుండి వెలువడిన ప్రతి శకలమూ ఒక అంశాత్మగా ఎదుగుతూ చైతన్యపరిణామం చెందుతుంది. కొన్ని అంశాత్మలు విశిష్టమైనవి లేదా గొప్పవి ఇతర అంశాత్మలు అల్పమైనవి లేదా విశిష్టత లేనివి అంటూ వుండవు. అన్ని అంశాత్మలూ విశిష్టమైనవే; అన్ని అంశాత్మలూ పరమపవిత్రమైనవే!

ఒక ఎలక్ట్రాను (electron) ఒక గడ్డిపోచ ఒక చీమ ఎంతటి విశిష్టత + సాటిలేనితనం + పవిత్రత కలిగివుంటాయో అదే మాదిరిగా ఒక పర్వతం, ఒక గ్రహం లేదా ఒక గెలాక్సీ అంతే విశిష్టత + సాటిలేని తనం + పవిత్రతను కలిగివుంటాయి.

ఈ విశ్వంలో భూమి ఎంతో విశిష్టత + సాటిలేనితనం + పవిత్రతను కలిగివుంది. అదే మాదిరిగా ఈ కోటాను కోట్ల లోకాలన్నీ వుంటున్నాయి. భూమి కంటే గొప్ప లోకాలు లేదా అల్పమైన లోకాలు అంటూ ఏవీ వుండవు. అన్ని లోకాలు విశిష్టమైనవే; అన్ని లోకాలు సాటిలేనివే; అన్ని లోకాలు పవిత్రమైనవే!

ఈ విశ్వంలో అన్ని లోకాలూ ప్రత్యేకమైనవే. ఒకటి ప్రత్యేకమైన లోకం, మరొకటి ఉన్నతమైన లోకం, ఇంకొకటి అల్పమైన లోకం – ఇలా విశ్వాన్ని విభజించడం అసాధ్యం! భూమి పరమ పవిత్రమైన లోకమని మీరు భావించుకోండి. ఎంచేతంటే ఈ విశ్వంలో పవిత్రం కానివంటూ ఏవీ వుండవు.

ఈ విశ్వచైతన్యం సర్వకాల పరిస్థితుల్లోనూ మీ ఆధ్యాత్మిక పురోగతికి సిద్ధంగా అందుబాటులో వుంటూంది. ఏవో దుష్టశక్తులు మిమ్ములను ఆటంకపరుస్తాయని, ఇతర గ్రహాంతర వాసులెవరో మిమ్ములను

భయభ్రాంతులకు గురిచేస్తారని, ఇతర లోకవాసులు (దేవతలు) మిమ్మలను నియంత్రిస్తారని – ఇలాంటి అనవసర భయాలను + భ్రమలను + మూర్ఖత్వపు భావనలను విడిచిపెట్టండి.

**భూమి అనే మహాస్వేచ్ఛా క్షేత్రంలో ప్రతి జీవాత్మ తన ఇష్టానుసారంగా ఆధ్యాత్మిక పురోగతిని చెందించుకోవచ్చు.**

**ఈ విశ్వంలోని అన్ని లోకాలు మహాస్వేచ్ఛా క్షేత్రాలే!**

జీవితాన్ని ఆనందరూపకంగా మల్చుకుని స్వేచ్ఛగా ఆధ్యాత్మిక పురోగతిని చెందుదురు గాక!

# 2. నమ్మక వ్యవస్థ

(Belief System)

మనిషి మరి జీవాత్మలు భూమికి గల చైతన్యశక్తి రేంజిలో (range of earth's consciousness) ప్రవేశించి జన్మలు తీసుకోవడం వల్ల ఆత్మశక్తి యొక్క అపరిమితమైన శక్తి సామర్థ్యాలను మర్చిపోవడం జరుగుతుంటుంది. భూమి మీద గల చైతన్యశక్తి రేంజిలోనే నమ్మక వ్యవస్థను ఏర్పరుచుకోవడం జరుగుతుంటుంది.

శిశువులకు (infants) మీ వైద్యవ్యవస్థ (medical system) రూపొందించిన వ్యాక్సిన్సు (vaccines) ఇవ్వాల్సిన అవసరం వుండదు. ఆ శిశువులకు అపారమైన శక్తియుక్తులు ఎలాంటి వ్యాధినైనా ఎదుర్కోగల నిరోధక వ్యవస్థను (resisting system) తమ దేహాలలో ఇమిడి వుంటుంది.

కాని భూమి మీద జన్మ తీసుకున్న కొన్ని క్షణాల నుండే శిశువు యొక్క కాన్షియస్ మైండ్ భూమి యొక్క జీవాత్మల చైతన్యశక్తి స్థాయికి సర్దుబాటు చేసుకోవడం ప్రారంభిస్తుంది; అందుకనుగుణంగా తన నమ్మక వ్యవస్థను రూపొందించుకుంటుంది. ఈ ప్రక్రియ మొదట్లో చాల నెమ్మదిగా కొనసాగుతూ క్రమక్రమంగా బలమైన నమ్మక వ్యవస్థను అలవాటు చేసుకోవడం జరుగుతుంటుంది. క్రమక్రమంగా మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) మరి అహంగా (ego) రూపు దిద్దుకుని జీవితంలో ఒక భాగం అయిపోతాయి; తర్కం, విశ్లేషణల ప్రభావం బలంగా పనిచేస్తుంటుంది.

మతాలు,సమాజం ఇచ్చే విద్య, సంఘం ఇచ్చే బుద్ధి ప్రభావానికి లోనయి ఆత్మకు గల అపరిమితమైన శక్తిని మర్చిపోవడం జరుగుతుంటుంది. పరిమిత ఇంటెలిజెన్స్ (limited intelligence) మరి అహం (ego) ద్వారా మీ నమ్మక వ్యవస్థ, మంచి – చెడు, ఆరోగ్యం – అనారోగ్యం,ధనం – దారిద్ర్యం, మంచి మానవ సంబంధాలు – చెడు మానవ సంబంధాలు, మంచి మతం – చెడు మతం, ఉన్నత కులం – నీచ కులం... ఇలా విశ్లేషణ చేసుకుంటూ అలవాటు పడడం జరుగుతుంటుంది. వాస్తవానికి ఇవన్నీ ఈ విశ్వంలో ఎక్కడా లేవు. మంచి – చెడు, ధనం – దారిద్ర్యం ... అనేవి మీ పరిమిత ఇంటెలిజెన్స్ + అహం వల్ల అవి విభజింపబడుతున్నాయి.

Illness and suffering are caused due to misdirection of creative energy (consciousness) – చైతన్యశక్తిని సవ్యమైన రీతిలో వినియోగించకపోవడం వల్ల అనారోగ్యం మరి బాధాకరమైన భౌతిక సంఘటనలు సంప్రాప్తిస్తాయి.

ఆరోగ్యం,అందం,సంపద,ఫలానా మతం, ఫలానా దేశం,ఫలానా రంగు గల మనుషులు, ఫలానా ప్రాంతం వారు, ఫలానా అలవాటు గల వారు ... ఇలా అన్నింటి పట్ల (మీ కాన్షియస్ మైండ్ పరిధిలో) ఇంటెలక్టు + అహం ఆధారంగా అభిప్రాయాలు ఏర్పరుచుకుని, తర్వాత అవి ఒక నమ్మక వ్యవస్థగా రూపొందించుకుని జీవించడానికి (మీరు) అలవాటు పడిపోయారు. ఆత్మకు గల అపరిమితమైన శక్తిని విస్మరించారు.

ఈ మహా విశ్వసృష్టిలో, ఒకటి ఎక్కువ – మరొకటి తక్కువ, ఒకటి పవిత్రమైనది – మరొకటి అపవిత్రమైనది, కొందరు ఉన్నతమైన వారు – మరి కొందరు నీచమైన వారు... అని వుండదు. సృష్టి సమస్తమూ పరమ పవిత్రమైనదే; పరమోత్కృష్టమైనదే. ప్రతి మనిషి యొక్క జన్మ కూడ

మహిమాన్వితమైనదే.

జీసస్ (Jesus) ఎప్పుడూ 'పాపాత్ములు' అనే పదం వాడుక చేయలేదు. ఆయన వాదనల సారాంశమంతా – (1) మానవునికి అపరిమితమైన శక్తి సామర్థ్యాలు అతని అంతర్ ప్రపంచంలోనే ఇమిడి వుంటున్నాయి; (2) ఎవరి వాస్తవాన్ని వారే సృష్టించుకుంటున్నారు; (3) మొదట తండ్రి రాజ్యాన్ని శోధించండి, తక్కినవన్నీ వాటంతట అవే పొందబడును (తండ్రి రాజ్యం = మీలోని దైవత్వం). ఈ మహామూల ప్రకృతిలో కోటాను కోట్ల వైవిధ్యాలు (varieties) గలిగిన సృష్టి వుంటుంది. భూమి మీద కూడ జీవాత్మలలో ఎంతో వైవిధ్యం వుంది. వృక్షాలు, కీటకాలు, చేపలు, పక్షులు – వీటిలో ఎన్నో భిన్న జాతులు వుంటున్నప్పటికీ ప్రతి జీవాత్మా ఎంతో పవిత్రమైనదిగానే ఎంచబడుతుంది.

వైవిధ్యం, విభిన్నత్వం లేకుండా జీవాత్మలు బహుముఖ కోణాలలో చైతన్య పరిణామం చెందలేవు. మహా మూల చైతన్యం కోటాను కోట్ల వైవిధ్యాలుగా తనను విభజించుకుని నిరంతరాయంగా వ్యాప్తి + వ్యాకోచాన్ని పొందుతూంది. మనిషి జన్మ కూడ నిరంతర వ్యాప్తి + వ్యాకోచం కోసం ఉద్దేశించబడింది.

ఈ భౌతిక ప్రపంచంలో (అంటే త్రిదిశా తలంలో) కాన్షియస్ మైండ్‌కు (conscious mind) మరి సబ్ కాన్షియస్ మైండ్‌కు (subconscious mind = super conscious mind) మధ్య వారధిగా మెదడు (brain) అనే అవయువం దేహంలో పని చేస్తుంటుంది.

మనోశక్తిలో (mind power) అనంతమైన శక్తి వున్నప్పటికీ మెదడు ద్వారా త్రిదిశా తలంలో భౌతిక సంఘటనల వైపు మళ్ళింపబడుతుంటుంది.

ఫలానా వ్యా ధి నయమవుతుందని మీరు ప్రగాఢంగా విశ్వసించినపుడు మనోశక్తి నుండి వెలువడే సంకేతాల ఆధారంగా మెదడు అందుకు సరిపడా

జీవ రసాయనాలను విడుదల చేసి దేహంలోని వ్యాధిని నయం చేస్తుంటుంది. వ్యాధిని నిర్మూలించడంలో నమ్మకం (belief) ప్రధాన పాత్ర వహిస్తుంది.

దేహం తనకు గల అపరిమితమైన శక్తులతో ఏవిధమైన జీవనసాయనాన్ని అయినా ఉత్పత్తి చేసుకోగలదు. క్యాన్సరు (cancer) , ఎయిడ్స్ (AIDS)తో సహా మనిషికి సంక్రమించిన ఏవ్యాధి అయినా సరే – ఈ భూమి మీద తటస్థించే ఏ వ్యాధి అయినా సరే – నయం చేయగల శక్తి దేహానికి వుంది. ఆత్మశక్తి అపరిమితమైనది.

చిన్న పిల్లలు మరి శిశువులు ఈ వర్తమానంలోని భూ చైతన్యశక్తికి (Earth's consciousness) అనుగుణంగా ఇమిడి పోవడం వల్ల వారి కాన్షియస్ మైండ్ + అహం పరిధిలోనే నమ్మక వ్యవస్థను పొందడం జరుగుతుంటుంది. శిశువు లేదా చిన్న పిల్లవాడు ఫలానా వ్యాధి నయమవుతుందని తన అంతరంగంలో ఒక నమ్మకాన్ని కలిగి వుంటున్నట్లయితే అది ఎలాంటి భయానకమైన వ్యాధి అయినా సరే నయం అవుతుంది.

ఆ స్థాయిలో చిన్న పిల్లలు లేదా శిశువులకు మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) వుండాల్సిన అవసరం లేదు. ఆ వర్తమానంలో వుండే భూచైతన్యశక్తి స్థాయిలో ఒక నమ్మకాన్ని సబ్ కాన్షస్‌గా (sub-conscious) ఏర్పరుచుకుంటే సరిపోతుంది.

అందుకే భూమి మీద మానవజాతి యొక్క సమిష్టి చైతన్యశక్తి (collective consciousness) స్థాయి గణనీయంగా పెరగాల్సివుంది. భూమి మీద మానవజాతికి ఆధ్యాత్మిక శక్తి ఏ స్థాయిలో వుందో, ఆ స్థాయి నుండి (ఆ వర్తమానంలో జన్మలు తీసుకుంటూన్న) శిశువులు నమ్మక వ్యవస్థను ఏర్పరుచుకుని చైతన్య పరిణామం చెందడం జరుగుతుంటుంది.

మీకొక సందేహం రావచ్చు – అపుడే జన్మ తీసుకున్న శిశువుకు ఎయిడ్స్ (AIDS) లేదా ఇతర వ్యాధి ఎందుకు సంక్రమిస్తుంది? దానిని నయం చేసుకునే శక్తి ఆ శిశువుకు వుండదా? అని. ఆ వర్తమానంలో వున్న భూమి చైతన్య శక్తికి అనుగుణంగా నమ్మక వ్యవస్థను ఏర్పరుచుకోవడం వల్ల వ్యాధిని సంక్రమింపజేసుకోవచ్చు లేదా ఆ వ్యాధిని తన మనోశక్తి పరిధిలో డిజైన్ (design) చేసుకోవచ్చు. మనిషిఆత్మ శిశువు స్థాయిలో వున్నా లేదా ఏ వయస్సులో వున్నా ఒకే విధమైన ఆత్మశక్తిని వుంటుంది. శిశువుగా వున్నపుడు ఫలానా వ్యాధి నయం కావాలి అని ఒక స్ఫులింగం (spark) మనోశక్తి నుండి వెలువడినట్లయితే అందుకు అనుగుణంగా – దేహం స్పందించి అనూహ్యమైన రీతిలో జీవరసాయనాలను విడుదల చేసి వ్యాధిని నయం చేయడం జరుగుతుంది.

మానవజాతి సమిష్టి చైతన్యశక్తిని ఇతోధికంగా పెంచడానికి అందరూ సాధనను ఆశ్రయించండి. భూమి మీద మనిషి యొక్క నమ్మక వ్యవస్థ సమిష్టి చైతన్యశక్తికి అనుగుణంగా రూపొందుతుంటుంది. **బుద్ధుడు (Buddha) జీసస్ (Jesus) లాంటి యోగులు వాటికి అతీతంగా వుంటారు.**

ఆ నమ్మక వ్యవస్థను ఛేధించుకుని నూతన ఒరవడితో నిత్యోత్సవం + నిత్యోత్సాహంతో ముందడుగు వేయడానికి గల సర్వ సామర్థ్యాలు ప్రతి శిశువులోనూ, ప్రతి మనిషిలోనూ ఇమిడి వున్నాయి. **'నేను మారాలి?' – అనే సంకల్పం చాలు మిగతావన్నింటినీ మీ అంతర్ ప్రపంచం నడిపిస్తుంది.**

శిశువులు జన్మలు తీసుకునే ముందరే ఒక లక్ష్యం, పరమార్థం ఎంచుకుని అందుకు సరిపడా పరిస్థితులను ఎదుర్కునేందుకు సిద్ధపడి

సర్వశక్తియుక్తులను + జ్ఞానాన్ని తమ అంతర్ ప్రపంచంలో ఇముడ్చుకుని రావడం జరుగుతుంది. కాని శైశవ స్థితి ప్రారంభదశలో భూచైతన్యశక్తిలో ఇమడడమూ, మెల్లమెల్లగా తల్లిదండ్రుల ప్రభావానికి లోనవడం, తమ కాన్షియస్ మైండ్ ద్వారా ఈ భౌతిక ప్రపంచంతో అనుసంధానింపబడడం ద్వారా నమ్మక వ్యవస్థను ఏర్పరచుకోవడం జరుగుతుంది. పర్యవసానంగా శిశువులు తమ ఆత్మశక్తిని ఒక నిర్ధిష్ట పరిధిలో కేంద్రీకరింపజేసి భౌతికతలంలో (physical plane = Earth) లక్ష్యాలు ఏర్పరుచుకోవడం జరుగుతుంది.

మనిషి యొక్క జీవిత ప్రారంభదశలో – శైశవస్థితి నుండి – నమ్మకవ్యవస్థ ఏర్పడి క్రమక్రమంగా అదే జీవితంగా మారిపోవడం వల్ల జీవితం అనేది పరిమితులలో (limitations) ఇరుక్కుపోతుంది. ప్రతి మనిషి ఈ పరిమితులను చేధించాల్సివుంది. అందుకోసం ఊహాశక్తి (imagination), అంతర్ ప్రయాణం (inner journey)లను ఇతోధికంగా సాధన చేయాల్సి వుంది.

ఈ భౌతిక ప్రపంచంలో ఏర్పడిన నమ్మకవ్యవస్థను చేధించడానికి బాల్యస్థితి నుండే అంతర్ ప్రయాణానికి సంబంధించిన సాధనను పిల్లలకు నేర్పాల్సివుంది. ఊహాశక్తిని సరియైన రీతిలో వినియోగించడం కోసం పాత నమ్మక వ్యసవ్థను (old belief system) చేధించాల్సిన అవసరముంది.

ఊహాశక్తి + ఎమోషన్స్‌ను ప్రభావితం చేసేది నమ్మకవ్యవస్థే. నమ్మక వ్యవస్థను మార్చుకోవడం చాల తేలికైన విషయం. అందుకు మీరు సంసిద్ధంగా వుండాలి. ఉదాహరణకు, నాలుగేళ్ళ ప్రాయంలో రోడ్డును దాటడం చాల ప్రమాదకరం అని మీ తల్లి చెప్పిన మాట ఒక బలమైన నమ్మకంగా మీలో కొన్నేళ్ళపాటు నాటుకుపోయివుంటుంది. మీకు ఇరవై ఏళ్ళు వచ్చేసరికి ఆ నమ్మకం (belief) అర్థం లేనిదని గ్రహిస్తారు. అదే మాదిరిగా ఇతర నమ్మకాలనూ వదలించుకోవచ్చు. ఇందుకోసం మీకు స్పష్టత కావాలి.

జ్ఞానవిస్తరణ ద్వారా స్పష్టత యొక్క రేంజి (range) కూడ విస్తరిస్తుంటుంది.

నమ్మక వ్యవస్థ దిశ మారడం వల్ల ఎమోషన్స్ + ఊహాశక్తి కూడ తమ దిశను మార్చుకోవడం వల్ల జరుగుతుంది.

తప్పుడు నమ్మకాలు (false beliefs) ఈ క్షణం వరకూ మిమ్ములను అపక్రమ దిశలో నడిచేటట్లు చేసి దుర్భర పరిస్థితులను సృష్టించాయి. జ్ఞానం అనే వెలుగులో మీరు ప్రతిక్షణమూ క్రొత్త నమ్మకాలను ఏర్పరుచుకుంటూ ముందడుగు వేయాల్సివుంది.

**ఉదాహరణకు** :

1. పేదరికంలో పుట్టిన ఒక వ్యక్తి ఇదివరకు ఏర్పరుచుకున్న నమ్మకాలనుండి బయుటపడాలి. ధనాన్ని నిర్మాణాత్మకంగా + ధారాళంగా ఖర్చుపెడుతున్నట్లు, ఇల్లు, వాహనం, ఇతర వస్తువులు కొనుక్కున్నట్లు, వాటిద్వారా అనుభూతులు పొందుతున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో సహా కలలుగనాలి. ఆత్మశక్తితో అన్నీ సాధ్యమే అనే ఎరుకతో ఊహాశక్తిని వుపయోగించాలి.

2. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తి, తనకు ఇప్పటికే పరిపూర్ణ ఆరోగ్యం వుంటున్నట్లు, పరిపూర్ణం ఆరోగ్యం వుంటే ఎలాంటి వుత్సాహం వుంటుందో, అన్నీ పనులూ తానే చేసుకుంటున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కలలు గనాలి.

3. బంధువులు, స్నేహితులు లేకుండా ఒంటిరిగా జీవిస్తూండే వ్యక్తి - తాను ఎంతోమంది బంధువులను, స్నేహితులను కలిగివుంటున్నట్లు, మానవ సంబంధాలపట్ల ఎంతో అవగాహన + గౌరవం కలిగి ప్రవర్తిస్తున్నట్లు, తనకు ఎంతో పరిణితి చెందిన కమ్యూనికేషన్ స్కిల్స్

(communication skills) కలిగివుంటున్నట్లు ఇలా రకరకాలుగా ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కలలుగనాలి.

4. ఒక స్త్రీ తను జీవితంలో ఏవేవి కోరుకుంటుందో, వాటన్నింటినీ ఇప్పటికే తన జీవితానుభవాలుగా పొందివుంటున్నట్లు ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కలలుగనాలి.

ఆత్మశక్తి అనంతమైనది; అపరిమితమైనది. ఊహాశక్తిని వుపయోగించండి; మీరు కోరుకున్న జీవితానుభవాల కోసం కలలుగనండి. మీ అంతర్‌ప్రపంచం అన్నింటినీ సమకూరుస్తుంది. అంతర్ ప్రపంచంపై ఆధారపడండి. మీ అంతర్ ప్రపంచమే మహా సంరక్షకుడు.

❁ ❁ ❁

- ఊహాశక్తి (power of imagination) అనేది మనిషికి ఇవ్వబడిన గొప్ప కానుక.
- ఊహాశక్తి + ఎమోషన్స్ + ఫీలింగ్స్‌కు అనుగుణంగా మీ అంతర్ ప్రపంచం స్పందించి బాహ్య ప్రపంచంలో వాస్తవరూపం (manifestation) చెందిస్తుంది.
- ఈ విశ్వంలో ఏ శక్తీ మిమ్మలను భయభ్రాంతులకు గురిచేయడం గాని, నియంత్రించడంగాని, ఆటంకపరచడం గాని, తప్పుదోవ పట్టించడంగాని చేయదు. మహామూల చైతన్యంలో ఏ ధర్మాలయితే వుంటున్నాయో అవే ధర్మాలు మీ అంతర్ ప్రపంచంలోనూ ఇమిడి వుంటున్నాయి. అటువంటపుడు మీలోని బ్రహ్మపదార్థాన్ని గ్రహాంతర వాసులో, లేదా ఇతరలోకవాసులో తప్పుదోవ పట్టించడం అసంభవం. ఆత్మకు ఆత్మే ప్రభువు! **ఆత్మకు ఆత్మే దైవం! ఆత్మకు ఆత్మే గురువు!**

- ఆత్మజ్ఞానం లేకపోవడం వల్ల భయాందోళనలు ఆవహిస్తాయి. ఆతృత, అసహనం వేధిస్తాయి.

- జీవాత్మలకు అకర్మణత్వం అనేది వుండనే వుండదు. The spider must spin his web. If he chooses not to, he will not survive. A bird must construct his nest. If he chooses not to, he will not survive – ఒక సాలెపురుగు తన గూడును తానే నిర్మించి తీరాలి లేకపోతే తను నశించిపోతుంది. ఒక పక్షి తన గూడును తనే నిర్మించి తీరాలి, లేకపోతే తను నశించిపోతుంది.

- Your heart beats whether or not you understand anatomy. Your innerworld works whether or not you understand its dynamics - శరీర నిర్మాణ శాస్త్రం మీకు తెలిసినా తెలియకపోయినా మీ గుండె పనిచేస్తూనే వుంటుంది. అలాగే అంతర్ప్రపంచం యొక్క గతిశాస్త్రం (dynamics) మీకు తెలిసినా తెలియకపోయినా అది తన పనిని తాను చేసుకుంటుంది.

- It is true to say that the world begins and ends with each person. That is, each of your actions is so important, contributing to the experience of others whom you do not know, that each individual is like a center about which the world evolves – ఈ ప్రపంచం ప్రతి మనిషితో ప్రారంభమై మళ్ళీ అంతమవుతుంటుంది. మీరు ఆచరించే కర్మలన్నీ ఎంత ప్రాశస్త్యమైనవంటే – అవి మిమ్ములను మాత్రమే కాకుండా ప్రపంచంలోని ఇతరులందరినీ ప్రభావితం చేస్తూ తద్వారా ప్రపంచ చైతన్య పరిణామానికి కారణభూతమవుతున్నాయి. ప్రతి మనిషినీ ఒక కేంద్ర బిందువుగా చేసుకుని ప్రపంచ చైతన్య పరిణామం కొనసాగుతుంటుంది.

- మీరు ఆచరించే కర్మల తాలూకు పర్యవసానాలు మిమ్ములను మరి ప్రపంచంలోని అన్ని జీవజాతులను ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి మీరెంచుకునే కర్మలలో క్వాలిటీని (quality) ఎంచుకునే బాధ్యత మీదే. క్వాలిటీ అనేది జ్ఞానం (knowledge) యొక్క విస్తరణ పైన ఆధారపడి వుంటుందని ఇదివరకే చెప్పడం జరిగింది.
- The imagination belongs to the language of the psyche – ఊహాశక్తి అనేది ఆత్మశక్తి యొక్క భాష, అంతర్ ప్రపంచానికి తెలియజేసే భాష. ఊహాశక్తి + ఎమోషన్స్ ద్వారా సబ్ కాన్షియస్ మైండ్‌తో (sub-conscious mind) కమ్యూనికేట్ (communicate) చేసి ఆత్మశక్తికి గల అపరిమితమైన శక్తిని వినియోగించుకోవచ్చు. ఇది వరకూ చెప్పబడుతూ వచ్చిన పరిమితులను ఛేధించి మానవ ఇంటెలిజెన్స్‌ను (human intelligence) ఎంత మేరకైనా విస్తరింప జేయడానికి ఊహాశక్తి దోహదపడుతుంది.
- మీరు ఎరుకలో వున్నా లేకపోయినా, జ్ఞానం వున్నా లేకపోయినా సరే ప్రతిక్షణమూ – మీ లోపలా వెలుపలా సమస్తమూ – మల్టిడైమన్షనల్ ఆత్మచే ఆవరింపబడివున్నారు. టెలిపతి ద్వారా ప్రతిక్షణమూ మీ అంతర్ ప్రపంచానికి సందేశాలు, సూచనలు చేరవేయబడుతూనే వుంటాయి.

**'తెలిసిన జ్ఞానం నీటి బిందువంత – మరి తెలియాల్సింది మహాసముద్రమంత' అని మీరు ఎన్నోసార్లు వినివుంటారు.**

ఆంశాత్మ (ఆత్మ శకలం) మానసికంగా, భౌతికంగా, ఆధ్యాత్మికంగా, భావోద్వేగాల పరంగా సంతృప్తి చెందినపుడు ఎన్నో విశ్వరహస్యాలు తెలుసుకునే అవకాశం ఏర్పడుతుంది.

ఈ విశ్వంలో కోటానుకోట్ల వాస్తవాలు (realities) ఇమిడివున్నాయి. మీరు నివసిస్తున్న ఈ భౌతికతలం ఒకానొక వాస్తవం. ఈ వాస్తవాన్ని ఛేధించడం ద్వారా ఇతర వాస్తవాలు ఒక్కొక్కటీ అర్థం కావడం ప్రారంభమవుతుంది.

ఒక పక్షిరాగంలోనో లేదా ఒక సెలయేరు చేసే శబ్దంలోనో లేదా రెపరెపలాడే ఒక చెట్టు ఆకులోనో, లేదా సంధ్యాసమయాన్ని వీక్షిస్తూనో తాదాత్మ్యం చెందునపుడు ఈ ప్రకృతి రహస్యాలు మీకు విశదం కావచ్చు. ఈ ప్రకృతిలో ఆనందపారవశ్యంతో మమేకమయినపుడు ప్రకృతి రహస్యాలు మీకు విశదపరచబడుతాయి. ఇందుకోసం మీరు ప్రామాణికంగా ఎంచే మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) విశేషంగా వుండనవసరం లేదు.

- ఇది నిర్దాక్షిణ్యమైన విశ్వం కానేకాదు. జన్మలను మీ ఇష్టపూర్వకంగానే ఎంచుకోవడం జరుగుతుంటుంది. కొన్ని జన్మలు భోగభాగ్యాలతో తులతూగేవిగా, కొన్ని జన్మలు పరిపూర్ణ ఆరోగ్యంతో, కొన్ని జన్మలు అవిటివాడుగా... ఆయా జన్మలతో ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకునేందు కోసం సవాళ్ళుగా ఎంచుకుని భూమి మీదకు ప్రవేశించడం జరుగుతుంది.
- ఏ క్షణంలోనైనా జీవిత ప్రవాహదిశను తన ఇష్టానుసారంగా మార్చుకునే స్వేచ్ఛ స్వతంత్రతలు ప్రతి ఆత్మశకలానికీ వుంది. ఈ ప్రకృతి, నిర్దయతో ఏ జీవాత్మ పట్లా లేదా ఏ మనిషి పట్లా వ్యవహరించదు. జీవాత్మ యొక్క సంకల్పం లేదా భయం లేదా సందేహం లేదా ఆకాంక్షలకు అనుగుణంగా – అంతర్‌ప్రపంచం నుండి ఏదైతే వెలువడుతుందో దానికనుగుణంగా – అవన్నీ వాస్తవరూపం చెంది జీవితంలో ప్రవేశించడం సంభవిస్తుంటుంది.
- గతం, వర్తమానం, భవిష్యత్తు అన్నీ ఏకకాలంలో జరుగుతున్నాయి.

ఆత్మయొక్క మల్టి డైమన్షనల్ స్వరూపంలో (multi dimensional form) అన్ని జన్మలూ ఏకకాలంలో సంభవిస్తున్నాయి; ఏకకాలంలో ఆత్మ తన చైతన్య పరిణామాన్ని అనేకానేక దిశలలో విస్తరింపజేసుకుంటున్నది.

- ఏకకాలంలో లక్షలాది జన్మలు తీసుకుని లక్షలాది దేహాలలో ఆత్మశకలం చైతన్య పరిణామం చెందుతూంది. లక్షలాది దేహాలు అనడం కంటే కోట్లాది దేహాలు అనడం సరియైనదిగా చెప్పవచ్చు. అన్ని జన్మలలోనూ సముపార్జిస్తున్న జ్ఞానం ఏకకాలంలో పరస్పర మార్పిడి జరుగుతుంటుంది.
- ఆనంతతత్వంగల ఆత్మశక్తిని సంపూర్ణంగా అర్థం చేసుకోవడానికి ప్రస్తుతం మీరు కలిగివుంటున్న మానవ ఇంటెలిజెన్స్‌కు ఏమాత్రమూ అందే స్థితి లేదు. దానిని అర్థం చేసుకోవడానికి అంతరేంద్రియాలను ఆశ్రయించండి.

జీవితానికి ఒక పరమార్థం వుంది అని మీరు సంపూర్ణంగా విశ్వసించ గలిగినపుడు మీ దేహంలోని కణాలు మరి అవయవాలు ఎంతో ఉత్తేజితం పొంది పరిపూర్ణ ఆరోగ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది. అలాంటి ప్రగాఢమైన విశ్వాసంగల వారు మాత్రమే ప్రకృతినుండి విశేషమైన సహాయసహకారాలు పొందగలుగుతారు.

- మీ దేహంలో జీవకణాలు ఎలాంటి స్థానాన్ని సంపాదించాయో జీవితంలో ఆలోచనలు అలాంటి స్థానాన్నే కలిగివుంటున్నాయి. జీవకణాలు లేకుండా దేహనిర్మాణం ఎలా వుండదో, ఆలోచనలు లేకుండా జీవితం యొక్క నిర్మాణం వుండదు.
- సర్వ జీవాత్మలకూ ప్రేమ అనేది అత్యంతావశ్యకం! ప్రేమ అనేది ఆధ్యాత్మిక అవసరం! ప్రేమ అనేది జీవశక్తి తోడ్పాటుకు అవసరం!

ప్రేమ అనేది మానసిక అవసరం! ప్రేమ అనేది చైతన్యశక్తి పరిణామానికి అవసరం!

- ప్రేమ, సంకల్పం, నమ్మకం, లక్ష్యం – ఈ నాలుగూ మీ దేహాన్ని ఆధ్యాత్మికంగా + మానసికంగా + భౌతికంగా + ఎమోషనల్‌గా ప్రభావితం చేసి ఆత్మశక్తితో అనుసంధానం కలిగివుండేటట్లు చేస్తాయి. ఈ నాలుగూ లోపించినపుడు జీవశక్తి చైతన్యపరిణామం అనేది వేగవంతంగా వుండదు. ఈ నాలుగింటిలో ఏవైనా లోపించినాయని జీవాత్మ భావించినపుడు మరణాన్ని (death) ఎంచుకుని దేహం నుండి నిష్క్రమించడం జరుగుతుంది.

- Events are attracted or repelled by you according to your loves, beliefs, intents, and purposes, your world provides a theatre in which certain events can or cannot occur – మీ ప్రేమ, నమ్మకాలు, సంకల్పాలు, లక్ష్యాలకు అనుగుణంగా మీ జీవితంలో భౌతిక సంఘటనలు ఆకర్షింపబడుతుంటాయి లేదా వికర్షింపబడుతుంటాయి. ప్రపంచం అనే తెరమీద మీరు ఆకాంక్షించే జీవిత చిత్రాలు (సంఘటనలు) మాత్రమే ప్రదర్శింపబడుతుంటాయి. మీ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఏ భౌతిక సంఘటనలూ మీ జీవితంలోనికి ఎదురుకావు.

- భౌతిక సంఘటనలు అనేవి అదృశ్యమూలాలనుండి (unseen sources) (మీ సంకల్పాలు లక్ష్యాల ద్వారా) దృశ్య ప్రపంచంలోనికి వాస్తవరూపం చెందుతుంటాయి.

- ఈ మహామూల ప్రకృతిలో మీ కలలు, ఆకాంక్షలు, సంకల్పాలు, లక్ష్యాలు, కోరికలు, భయాలు, సందేహాలు ఏవి కూడా ఎప్పటికీ నిష్ఫలం కానేకావు.

అవి భౌతికతలంలో (physical world) వాస్తవరూపం చెందడమో లేదా వాటి శక్తిస్థాయి + ఫ్రీక్వెన్సీ స్థాయి (energy level + frequency level) గల ఇతర తలాలలో వాస్తవరూపం చెందడమో జరుగుతుంది.

- మీ అంతరంగం నుండి వెలువడే ప్రతి ఆలోచనా తరంగమూ ఏదో ఒక తలంలో వాస్తవరూపం (manifestation) చెంది తీరుతుంది. మీరు సృష్టి కర్తలు. ఎంచేతంటే మీ యొక్క ప్రతి ఆలోచనా తరంగమూ ఏదో ఒక తలంలో వాస్తవరూపం చెందడానికి మీరే కారకులవుతున్నారు. మీ అంతరంగం నుండి వెలువడే ప్రతి ఆలోచనకూ బాధ్యత వహించాల్సింది మీరే! ఈ విశ్వంలో జీవాత్మల నుండి వెలువడే ఆలోచనా తరంగాలన్నీ ఎప్పటికీ వృధా కానేరవు.
- సృష్టి మరి సృష్టి కర్త ఎప్పటికీ వేరువేరు కావడం సంభవం కాదు. మీ సృష్టికి మీరు సంపూర్తి బాధ్యత వహించాలి. ఇది విశ్వనియమం.

**జీవచైతన్యశక్తిని ఎంతో ఎరుకతో గుర్తించి సకల ప్రాణికోటి పట్ల అనురక్తి కలిగి వుందురు గాక!**

# 3. జీవితంలో విజయం

ఆధ్యాత్మికంగా, భౌతికంగా, మానసికంగా, భావోద్వేగాల పరంగా జీవితానుభవాలను స్వీకరించి తద్వారా చైతన్య పరిణామం చెందుతూ ఆనందంగా జీవితాన్ని ఆస్వాదింప జేసేదే విజయం.

ప్రాపంచిక జీవితం మరి ఆధ్యాత్మిక జీవితం వేరువేరు కావు. ప్రతి జీవితానుభవమూ భావసంపదనూ, జ్ఞాన విస్తరణనూ పెంచుతూ ఆధ్యాత్మిక పురోగతిని చెందింపజేస్తుంది.

Seek within yourself - మీ అంతర్ ప్రపంచం నుండి అన్నింటినీ పొందండి.

సమస్త జీవిత అనుభవాలు అంతర్ ప్రపంచం నుండి సృష్టింపబడి భౌతిక ప్రపంచంలో వాస్తవ రూపం చెందుతున్నాయి.

మహా మూల చైతన్యం మీ ద్వారా తన చైతన్య పరిణామ విస్తరణను పొందాలని ఎంతగానో ఆకాంక్షిస్తుంది. మీరు విస్తరింపజేసే చైతన్య పరిణామం అనంత మూల చైతన్యానికి (All That Is = God) సంబంధించినది.

ఈ వర్తమానంలో ఇపుడున్న ఈ జీవితాన్ని విస్మరించి పరలోకాలలో ఆనందాన్ని వెదకడం, ఈ జీవితం తర్వాత పరమాత్మలో ఐక్యమైపోయి పరమానందాన్ని పొందగలమని విశ్వసించడం ఆధ్యాత్మిక మూర్ఖత్వానికి పరాకాష్ట.

ఈ జీవితం ఉన్నదే ఆధ్యాత్మిక చైతన్య పరిణామం చెందడం కోసం! ఈ వర్తమానాన్ని, ఈ క్షణాన్ని, ఈ క్షణంలో ఆనందాన్ని, ఇప్పటి జీవితానుభవాలను విస్మరించడం ద్వారా ఆనందాన్ని + ఆధ్యాత్మికతను పొందలేరు.

ఈ విశ్వశక్తి, ఈ మహా మూల చైతన్యం నిత్యమూ ఎంతో ఉత్తేజంతో వ్యాకోచం చెందుతోంది. ఈ సృష్టి నిత్యోత్సాహంతో నిత్యోత్సవంతో చైతన్యపరిణామం చెందుతోంది.

మనిషి జీవితమూ నిత్యోత్సాహంతో నిత్యోత్సవంతో చైతన్యపరిణామం చెందుతోంది.

జీవ చైతన్యశక్తిని విస్మరించి సాధించబడే ఏ భౌతిక విజయమూ మీకు ఆనందాన్ని ఇవ్వదు.

జీవితం మహా సమృద్ధమైనది. సర్వశక్తియుక్తులనూ అంతర్ ప్రపంచంలో ఇముడ్చుకుని (మీరు) జన్మ తీసుకోవడం జరిగింది.

జీవ చైతన్యశక్తిని వ్యాకోచింపజేసి, ఉత్తేజింపజేసి, పరిణామం చెందించి, పురోగతిని చెందించడం ద్వారా అపారమైన విశ్వశక్తి మీలోనికి ప్రవహిస్తుంటుంది.

సమస్త సృష్టి పట్ల అపరిమితమైన ప్రేమ మీ అంతరంగం నుండి ఉద్భవిస్తున్నపుడు ఈ విశ్వశక్తి మిమ్ములను మరింత ఉత్తేజింపజేసి జీవిత ప్రవాహంలో ఆనందాన్ని పరమానందాన్ని నింపుతుంది.

జీవాత్మల చైతన్య పరిణామాన్ని, ఆధ్యాత్మిక పురోగతిని విస్మరించి ఏ మనిషి కూడ సంపూర్ణమైన ఆనందాన్ని పొందలేడు. చైతన్యశక్తి (consciousness) పరంగా మనిషి మరి భూమి మీద సమస్త జీవజాతులు అనుసంధానింపబడివున్నారు.

కేవలం మానవులను మాత్రమే కాకుండా వృక్షాలు, జంతువులు, పక్షులు ... ఇలా సర్వ జీవాత్మలనూ గౌరవిస్తూ, వాటి చైతన్య పరిణామానికి ఏమాత్రం భంగం కలిగించకుండా – సర్వ జీవరాశులకూ జీవించే హక్కుంది అని విశ్వసించి వాటితో అనురక్తితో సత్యవర్తనంతో ఉన్నపుడు మాత్రమే నిజమైన ఆనందం సంప్రాప్తిస్తుంది.

బౌద్ధిక, ఆత్మిక, మానసిక, భౌతిక, ఆధ్యాత్మిక, భావోద్వేగాల స్థితులు అన్నీ ఏకకాలంలో పరిణామం చెందడం జరుగుతుంటుంది. ఈ స్థితుల మధ్య విభజన అనేది వుండదు. విభజన వుందని మీరు భావిస్తున్నట్లయితే ఆధ్యాత్మిక చైతన్య పరిణామంలో దేహం యొక్క ప్రాముఖ్యతను మీరు విస్మరిస్తున్నట్లే!

**To be healthy, you must believe in health.**

**To be wealthy, you must believe in wealth**

**ఆరోగ్యం కావాలంటే మీకు సంపూర్ణ ఆరోగ్యం పట్ల ప్రగాఢమైన నమ్మకం వుండాలి. మీ జీవితంలో సంపద కావాలంటే సంపద పట్ల గౌరవం నమ్మకం వుండాలి.**

మీ జీవితంలో కావాల్సిన వాటన్నింటినీ మీ ఆత్మనిధి సమకూరుస్తుంటుంది. మీరు ఏవేవి వాంఛిస్తున్నారో దేని గురించి కలలు గంటున్నారో వాటిని మాత్రమే మీ అంతర్ ప్రపంచం వాస్తవ రూపం చెందిస్తుంటుంది.

మీ కలలు, వాంఛలు, ఆకాంక్షలు, లక్ష్యాలు, సంకల్పాలు, భయాలు, సందేహాలు అన్నీ కూడ ఆలోచనా తరంగాలను ఉద్గారం చేస్తాయి. అన్ని ఆలోచనా తరంగాలూ భౌతిక తలం (physical plane or physical world) లో లేదా ఇతర తలాల్లో వాస్తవ రూపం చెందుతాయి.

అవి అంతర్ ప్రపంచం నుండి వాస్తవరూపం చెందే ప్రక్రియలో (process) ధ్వని, కాంతి, విద్యుదయస్కాంత శక్తిని సంగ్రహించి భౌతిక సంఘటనలుగా రూపుదిద్దుకుంటాయి.

ఆనందం, ఆరోగ్యం, దుఃఖం, అనారోగ్యం... జీవిత పరిస్థితులు, జీవిత సంఘటనలు ఏవైనా కానీ గాక అన్నింటినీ మీరే అంతర్ ప్రపంచం నుండి సృష్టించుకుంటున్నారు.

మీ అనుమతి అంగీకారం లేకుండా ఏ భౌతిక సంఘటన కూడ మీ జీవితంలో ప్రవేశించదు.

You must realize that no one can change your beliefs for you nor can be forced upon you from without - నమ్మకాలను ఏర్పరచుకోవడం, లేదా ఇపుడున్న తప్పుడు నమ్మకాలను మార్చుకోవడం కోసం మీ అంతట మీరే చొరవ తీసుకోవాలి తప్ప ఈ పనిని ఇతరులెవరూ చేసి పెట్టరు. మీ అనుమతి + అంగీకారం లేకుండా ఇతరులు మీపై నమ్మకాలను బలవంతంగా రుద్దలేరు.

సంపద పట్ల మీ నమ్మకాలు ఎలా వుంటాయో వాటి కనుగుణంగా మీ జీవితంలో సంపద ప్రవేశిస్తుంది.

ఆరోగ్యం పట్ల మీ నమ్మకాలు ఎలా వుంటాయో వాటి కనుగుణంగా మీకు ఆరోగ్యం సంప్రాప్తిస్తుంది.

జీవితానుభవాల పట్ల మీ నమ్మకాలు ఎలా వుంటాయో అలాంటి వాటినే ఆకర్షిస్తారు.

## As he thinketh in his heart, so is he - యద్భావం తద్భవతి – మీ హృదయంలో ఏది కలిగి వుంటున్నారో (ఆలోచిస్తున్నారో) అదే మీ జీవితానుభవంగా మారుతుంటుంది.

జీవితమంతా మంచే జరుగుతుంది; జీవిత కాలమంతా ఆనందం + ఆరోగ్యం + సంపద + సర్వజీవాత్మల పట్ల గౌరవంతో జీవించగలమనే ప్రగాఢమైన నమ్మకం వున్నట్లయితే దానికనుగుణంగానే మీ అంతర్ ప్రపంచం స్పందించి జీవితానుభవాలను ప్రవేశపెడుతుంది.

ఈ ప్రపంచంలోని అస్తవ్యస్త విధానం, అయోమయం, ఆందోళన, అరాచకం, ఇతర నెగెటివ్ విషయాలపైన మీకు నమ్మకం వున్నట్లయితే వాటికి సంబంధించిన భౌతిక సంఘటనలను మీ జీవితంలోనికి ఆకర్షిస్తారు.

ఈ సృష్టి యొక్క పవిత్రత పట్ల కృతజ్ఞతాభావంతో నమ్మకాలను ఏర్పరుచుకోండి.

సర్వజీవరాశుల పట్ల బాధ్యతాయుతంగా కరుణతో సహనంతో మెలగుతాననే నమ్మకాన్ని ఏర్పరుచుకోండి.

జీవితం పట్ల బాధ్యతాయుతంగా వుంటూ ఎంతో ఎరుకతో, నిత్యోత్సాహంతో, కుతూహలంతో, నిత్యోత్సవంగా జీవించగలమనే నమ్మకాలను ఏర్పరుచుకోండి.

జీవితంలో ఆనందం, స్వతంత్రత వుంటాయనే నమ్మకంతో జీవించండి.

మీ నమ్మకాలే జీవితంలో భౌతిక సంఘటనలను (విద్యుదయ స్కాంతం వలె) ఆకర్షిస్తాయి. మీ అంతర్ ప్రపంచమే అన్నింటినీ సమకూరుస్తుంటుంది.

ముఖ్యంగా ఈ క్రింద పేర్కొన్న మూడు రకాల నమ్మకాల పట్ల గల దురభిప్రాయాలను తప్పనిసరిగా వదిలించుకోవాల్సివుంది.

1. అన్ని పాపాలకు మూలం ధనమే. అత్యాశ, లోభం గల వారే ధనం కోసం అర్రులు చాస్తుంటారు. ధనం అనేది ఆధ్యాత్మికతకు పూర్తిగా విరుద్ధం, అది ఆనందాన్ని హరించేస్తుంది.
2. ఆరోగ్యం అనేది మనిషి చేతుల్లో లేదు. దేహానికి వ్యాధులను నయం చేయగల మహిమాన్విత శక్తి లేదు.
3. దైవ సహాయం లేనిదే నాలో సృజనాత్మకత ఇనుమడించదు. కలలుగనే శక్తి నాకు లేదు.

మెజారిటి శాతం మానవజాతి ఈ మూడు రకాల తప్పుడు నమ్మకాలను కలిగివుంటున్నారు. శ్వాస తీసుకుంటున్న ప్రతి మానవుడూ దైవమే. ఈ సృష్టిలో దైవత్వం కానిదంటూ ఏదీ వుండదు.

అపరిమిత శక్తివంతమైన, అనంత తత్వం గల అంతర్ ప్రపంచాన్ని (మీ ఆత్మశక్తిని) సంపూర్ణ శరణాగతితో విశ్వసించండి. ఈ సమస్త విశ్వంలో మీ అంతర్ ప్రపంచానికి మించిన రక్షాకవచం మరొకటి లేనే లేదు.

**మీ అంతర్ ప్రపంచం గురించి మీకు తెలిసింది గోరంత ఇంకా తెలియాల్సింది మహా పర్వతమంత!**

ఈ వర్తమానంలో ఎలాంటి భౌతిక సంఘటనలు చోటుచేసుకుంటున్నాయో, మీ జీవిత పరిస్థితులు ఎలాంటివో – అవన్నీ మీ నమ్మకాలకు ఆకాంక్షలకు అనుగుణంగా మీకు ఎదురవుతుంటాయి.

ఈ పరిస్థితుల ముందర దైన్యస్థితిలో అశక్తులుగా వుండాల్సిన అవసరం లేదు. ఈ వర్తమానంలో మీ ఆలోచనలను ఆశాకర దృక్పథం వైపు మళ్ళించడం ద్వారా జీవితంలోని పరిస్థితులను సమూలంగా మార్చుకోవచ్చు.

ఆధ్యాత్మికంగా గాని లేదా ప్రాపంచికంగా గాని అత్యున్నత జీవితం కోసం వాంఛించి అందుకోసం కలలు గనండి. దాని ఫలితంగా మీలో నిత్యోత్సాహం కలిగి జీవితం యొక్క దృక్పథం ఆశాకరంగా వుంటుంది.

మీకు ఏవేవి కావాలని ఆకాంక్షిస్తున్నారో అవి తప్పని సరిగా మీకు అందుతాయని ప్రగాఢంగా విశ్వసించండి.

ఆరోగ్యం, ధనం, వస్తుసంపాదన, జ్ఞాన సంపద అవి ఏవైనా కావచ్చు అవి తప్పని సరిగా మీ జీవితానుభవంలోనికి ప్రవేశిస్తాయనే ప్రగాఢమైన నమ్మకాన్ని కలిగి వుండండి.

ఈ వర్తమానం నుండే జీవితం మున్ముందుకు పురోగమిస్తుంటుంది. మీ జీవితంలో ఏవేవి పొందాలనుకుంటున్నారో వాటి కోసం మాత్రమే కలలుగనండి.

మీ ఆకాంక్షలే ఆలోచనా తరంగాలను వెలువడించి ఆయా భౌతిక పరిస్థితులను మీ వైపు ఆకర్షిస్తాయి.

జీవితాన్ని ఈ క్షణం నుండే ప్రారంభించండి. ఈ క్షణంలోనే మీలోని దైవశక్తి (బ్రహ్మ పదార్థం) మరింత ఉత్తేజాన్ని పొందుతూంది.

మీ జీవితంలో ఎలాంటి భౌతిక సంఘటనలు కావాలో, ఎంత ధన సంపాదన వుండాలో, ఎలాంటి ఆరోగ్యం కావాలో, ఎలాంటి మనుషులు తారసపడాలో వాటిని నిర్ధిష్టంగా ఎంచుకొని వాటి కోసం కలలు గనండి.

**దేవుని రాజ్యం మరి దేవుని సంపద మీలోనే వుంది. ముందు దానికోసం వెదకండి తక్కినవన్నీ వాటంతట అవే సమకూరుతాయి**

**– జీసస్**

దేవుని రాజ్యం (బ్రహ్మపదార్థం) మీలోనే వుంటున్నందుకు కృతజ్ఞతలు సమర్పించుకోండి. ఆత్మనిధి మీ అంతరంగంలోనే ఇమిడివుంది. సర్వస్వమూ మీలోనే ఇమిడి వున్నందుకు కృతజ్ఞతలు చెల్లించండి. మీరింకా జీవించి వున్నందుకు కృతజ్ఞతలు చెల్లించండి.

మీరు చైతన్య పరిణామం చెందుతూ జ్ఞానవిస్తరణ కావించుకోవడానికి ఈ విశ్వంలో అపరిమితమైన అవకాశాలు, అపారమైన శక్తి మీకోసం సిద్ధంగా వుంటున్నందుకు ఈ విశ్వానికి కృతజ్ఞతలు చెల్లించండి.

జీవితం అనే మహా ప్రయాణాన్ని కొనసాగించడానికి ఈ భూలోకాన్ని ఎంచుకున్నందుకు ఈ భూమికి కృతజ్ఞతలు చెల్లించండి.

ఈ భూమి మీది జీవజాతులన్ని ఆధ్యాత్మికంగా, చైతన్యశక్తి పరంగా, సృజనాత్మకంగా, బౌద్ధికంగా, మానసికంగా తమ వంతు సహాయసహకారాలను సఖ్యతను మీకు అందిస్తున్నందుకు జీవజాతులన్నింటికి కృతజ్ఞతలు చెల్లించండి.

ఈ సమస్త చరాచర సృష్టికి, మహామూల చైతన్యానికి కృతజ్ఞతలు చెల్లించండి.

మీరు + మీ జీవితం కేంద్ర బిందువుగా (centre point) వుంటూ ఈ విశ్వశక్తి నిత్యోత్సాహంతో మరింత ఉన్నత పరచుకుంటుంది. మీ జీవితానికి కేంద్ర బిందువు మీరే!

జీవితంలో ఆనందం + ప్రేమ + సృజనాత్మకత+ జీవాత్మల పట్ల అనురక్తి + సత్యం పట్ల అపారమైన విశ్వాసం నిండినపుడు మాత్రమే నిజమైన 'విజయం' సంప్రాప్తిస్తుంది.

చైతన్యశక్తిని ఎరుకతో కాకుండా అచేతనంగా (unconsciously) ఉపయోగించడం వల్ల మీరు ఎంచుకునే కర్మలు దుర్భర జీవితానుభవాలుగా పరిణమిస్తాయి. మీరు చేసే పనులు లేదా కర్మలను 'ఎరుకతో' చేస్తున్నారా? లేదా? అనేది ముఖ్యం.

ఈ విశ్వం ఎల్లప్పుడు తెరచివుంచిన పుస్తకంవలె అన్నింటినీ విశదపరుస్తుంటుంది. విశ్వంలో రహస్యాలంటూ ఏవీ వుండవు. మీ యొక్క జ్ఞానపరిధి విస్తరించే కొలదీ అన్ని విషయాలు మీకు అవగాహన అవుతుంటాయి.

**When you know the truth, it shall set you free – మీకు సత్యం తెలిస్తే ఇక మీకు స్వేచ్ఛ లభించినట్లే!** కేవలం జ్ఞానవిస్తరణతో మాత్రమే స్వేచ్ఛ లభిస్తుంది.

ఆనందం, సృజనాత్మకత, జ్ఞానం, సత్యం మరి జీవితం ఎల్లప్పుడూ విస్తరిస్తూ వ్యాప్తి చెందుతూనే వుంటాయి. వాటిని విస్తరింపజేసుకోవాలనే సంకల్పం వుంటే చాలు, మీ అంతర్ ప్రపంచం అందుకు స్పందించి చాల ఆటోమాటిక్‌గా గైడెన్స్ (guidance) ఇస్తుంది.

వాటిని విస్తరింపజేసుకోవడం మనిషికి ఇవ్వబడిన జన్మహక్కు. వాటి విస్తరణను ఆపగల శక్తి ఈ విశ్వంలో ఎక్కడా లేదు.

ఈ విశ్వంలో సమస్త సృష్టీ అతి పవిత్రమైనదే. దుష్టశక్తులు లేదా నీచశక్తులు అంటూ ఈ విశ్వంలో వుండవు. సృష్టిలో దుష్టశక్తులు అనేవి వుంటే ఈ విశ్వం వుండేదే కాదు. జ్ఞాన విస్తరణ లేకపోవడం వల్ల 'దుష్ట శక్తులు' అనే భావనను ఏర్పరచుకోవడం జరుగుతుంది.

ఈ సృష్టి సర్వస్వమూ శుభప్రదమైనదే. అశుభమైనదంటూ ఏదీ లేదు. ఈ సృష్టిలో ఏ జీవాత్మ కూడా నీచమైనదిగా ఎంచబడదు. శుభమూ, అశుభమూ అనే విశ్లేషణలను పరిమిత మానవ ఇంటెలిజెన్స్ (limited human intelligence) వల్ల మాత్రమే జరుగుతుంది.

మహామూల చైతన్యం (All That Is = God) నుండి వెలువడిన కోటాను కోట్ల శకలాలలో ఒకానొక శకలం అయిన మీరు భూమి మీద ఒక జీవాత్మగా (మనిషిగా) జన్మ తీసుకుని చైతన్య పరిణామం చెందుతుండటం ఎంత అద్భుతమైన విషయం!

ఈ భూమికి, భూమిపైగల సర్వజీవాత్మలకు, ఈ సౌరవ్యవస్థకు కృతజ్ఞతలు చెల్లించండి.

ఈ క్షణంలో చైతన్యపరిణామం చెందడానికి అపరిమితమైన అవకాశాలను ఈ విశ్వం మీకోసం సిద్ధపరిచినందుకు విశ్వానికి కృతజ్ఞతలు చెల్లించండి.

ఈ గడ్డిపోచలు, ఈ రాళ్ళు, ఈ కొండలు, ఈ సేలయేళ్ళు, ఈ పర్వతాలు, ఈ నదులు, ఈ వృక్షాలు, ఈ క్రిమి కీటకాలు, ఈ సముద్రాలు, ఈ భూమి, ఈ సౌరవ్యవస్థ, ఈ గెలాక్సీ... ఈ విశ్వం అన్నింటికీ కృతజ్ఞతలు తెలపండి.

ఇవన్నీ తమ ఉనికి ద్వారా మీరు చైతన్యపరిణామం చెందేందుకు సహాయ సహకారాలను అందిస్తున్నాయి.

ఈ సమస్త చరాచర సృష్టి అంతా దైవమయమే. ఈ సృష్టి ధర్మాలన్నింటినీ మీ అంతర్ ప్రపంచంలో ఇముడ్చుకుని వున్నారు.

నిత్యోత్సాహంతో, కుతుహలంతో ఈ క్షణాన్ని ఆస్వాదించండి.

**Success does not necessarily involve great intellect, or great position, or great wealth, but it has to do with inner integrity.**

**జీవితంలో విజయం అనేది**

- మీ ఇంటెలిజెన్స్ పైన ఆధారపడదు.
- మీరు ప్రస్తుతం ఏ పరిస్థితులలో వున్నారు అనే విషయం పైన ఆధారపడదు.
- మీరు ఎంత గొప్ప సంపదను కలిగి వుంటున్నారు అనే విషయంపైన

ఆధారపడదు. మీరు ఊహాశక్తి (imagination) + ఫీలింగ్స్ + ఎమోషన్స్‌ను ఏవిధంగా సద్వినియోగం చేసుకుంటున్నారనే విషయం మీద ఆధారపడి వుంటుంది. మీరు ఆకాంక్షిస్తున్న వాటిని పొందగలమనే విశ్వాసం (faith) ప్రబలంగా వుంటున్నపుడు మీ అంతర్ ప్రపంచం వాటిని త్వరితంగా వాస్తవరూపం చెందిస్తుంది.

మనిషి ఎటువంటి లక్ష్యాలు / సంకల్పాలను కలిగివుండవచ్చుననే సందేహం మీకు కలగవచ్చు. మీ ఇంటెలిజెన్స్ పరిధిలో, మీ చైతన్యశక్తి స్థాయిలో ఫలానా కార్యాలు అత్యద్భుతమైనవి అని భావన కలిగిన వాటన్నింటినీ లక్ష్యాలు / సంకల్పాలుగా ఎంచుకోవచ్చు.

మీకు చైతన్యశక్తి + జ్ఞానం + భావసంపద ఎంతెంతగా విస్తరిస్తుంటుందో, అంతంత స్థాయిలో అత్యున్నతమైన లక్ష్యాలను ఎంచు కోవడం జరుగుతుంది.

**ఈ జీవితం ఉన్నదే ముందుకు పురోగమించడానికి.**

**ఆత్మశక్తికి (బ్రహ్మపదార్థం) అసాధ్యమంటూ ఏదీ లేనేలేదు.**

తన ఊహాశక్తి ద్వారా కలలుగంటూ – మీరు ఆకాంక్షిస్తున్న వాటన్నింటినీ – వాస్తవరూపం చెందించడం అనే ప్రక్రియ చాల సరళమైనది.

ఊపిరితిత్తులు శ్వాసించడం, గుండె కొట్టుకోవడం, ఆహారం రక్తంగా మార్పు చెందడం... ఏ విధంగా సహజంగా సంభవిస్తున్నాయో అంతే సహజంగా మీ కలలు వాస్తవరూపం చెందుతుంటాయి.

ఈ క్షణం వరకూ మీ జీవితంలో పొందిన అనుభవాలన్నీ మీ ఆకాంక్షలు / సంకల్పాలకనుగుణంగా మీ ఊహాశక్తి ద్వారా కలలు గనడం వల్లనే రూపాంతరం చెందినాయి.

ఈ భౌతిక ప్రపంచంలో మనిషి ఏ పరిస్థితులలో వుంటున్నాడనేది ముఖ్యంగాదు. అతని లక్ష్యాలు, సంకల్పాలు ఎలాంటివి? వాటిని

జీవితానుభవాలుగా స్వీకరించేందుకోసం ఊహాశక్తి ద్వారా కలలు గంటున్నాడా? లేదా? అనేది అత్యంతావశ్యకం!

మీకు ఆధ్యాత్మికశక్తి విస్తరణ పెరిగే కొలదీ జీవితం పట్ల సరియైన దృక్పథాలు ఏర్పడుతుంటాయి.

విస్తారమైన సంపదగల జీవితంకోసం, అపరిమితమైన జ్ఞానం కోసం, అపరిమితమైన జీవితానుభవాలకోసం కలలుగనండి. పరిమితులతో కూడిన ఆలోచనలను దరికి చేరనీయకండి.

జీవితంలో విస్తారమైన సంపదను పొందుతామనే ఫీలింగ్స్‌తో + ఎమోషన్స్‌తో ఆకాంక్షించండి. వాటిని ఇప్పటికే మీ జీవితంలో పొందివున్నట్లు కలలు గనండి.

విస్తారమైన సంపద + విస్తారమైన అవకాశాలను సృష్టించుకోవాల్సింది మీరు. **Ask and it shall be given – మీరు అడగండి తక్షణమే మీకు ఇవ్వబడును.**

మీ జీవితం మీ యొక్క దార్శనికతపైన (vision) ఆధారపడి వుంటుంది.

మీ దార్శనికత (vision) యొక్క వ్యాప్తి ఎంతమేరకు విస్తరించి వుంటుందో, అంతమేరకు మీ జీవితానుభవాలు విస్తరింపజేయబడుతాయి.

మీ దార్శనికతకు అనుగుణంగానే మీ అంతర్ ప్రపంచం స్పందిస్తుంది.

మానసిక సోమరితనం (mental laziness), పరిమిత జ్ఞానం (limited knowledge), భయం (fear) మీ యొక్క దార్శనికత యొక్క వ్యాప్తికి అడ్డు తగులుతుంటాయి. వాటిని ఛేధించడానికి సంకల్ప శక్తిని ఆశ్రయించండి.

చైతన్యశక్తి (consciousness) వ్యాప్తి ఎంతెంత జరుగుతుంటుందో, అంతంత మేర మానసిక సోమరితనం, పరిమితజ్ఞానం, భయం తెరమరుగ వుతుంటాయి.

ఈ దార్శనికతనే ఊహాశక్తి (imagination) అని కూడ పిలువవచ్చు.

సంకల్పాలు / లక్ష్యాలు ఏర్పరుచుకోవడం అనే ప్రక్రియ కాన్షియస్ మైండ్ పరిధిలో జరుగుతుంది. ఇప్పటి వరకూ మీరు సముపార్జించుకున్న జ్ఞానం + చైతన్యశక్తికి అనులోమాను పాతంలో మాత్రమే మీ కాన్షియస్ మైండ్ అభివృద్ధి చెందుతుంటుంది.

- The conscious mind gives its orders, and the innerself carries them out.

లక్ష్యాలు / సంకల్పాల ద్వారా కాన్షియస్ మైండ్ అంతర్ ప్రపంచానికి సందేశాలను చేరవేసినపుడు, అంతర్ ప్రపంచం అందుకు స్పందించి వాటిని వాస్తవరూపం చెందిస్తుంది.

When you ask, it shall be given.

ఊహాశక్తి (imagination = visualization) ద్వారా ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో మీరు దేనినైతే కలలు గంటున్నారో దానిని వాస్తవరూపం చెందించడం కోసం అంతర్ ప్రపంచం పూనుకొంటుంది. ఈ ప్రపంచంలో సృష్టింపబడుతున్నవన్నీ మనోశక్తి నుండి (from mind power) వెలువడుతున్నవే. మనోశక్తి అనేది మీ ఆత్మశక్తిలోని అంతర్భాగం.

ఈ భూమి మీద జన్మ తీసుకుంటున్న ప్రతి మనిషి కూడ సాటిలేనివాడే. అందరి అంతర్ ప్రపంచాలలో వుంటున్న మూలచైతన్యం (= బ్రహ్మపదార్థం) ఒకటే. అందరిలోనూ అపరిమితమైన ప్రజ్ఞా సామర్థ్యాలు ఇమిడివున్నాయి.

ఎలాంటి జీవితానుభవాలు కావాలని వాంఛిస్తున్నారు? అందుకోసం మీరు కలలు (dreams) కంటున్నారా? లేదా? అనేది ముఖ్యం. ఆ కలలు ఎలా నెరవేరుతాయి? అంతర్ ప్రపంచం నుండి ఏ విధంగా, ఎప్పుడు, ఏరూపంలో వాస్తవరూపం (manifestation) చెందుతాయి? అనేవి మీకు అప్రస్తుతం! ఈ విశ్వంలో మీ ఇంటెలెక్టుకు అందని విషయాలు అపరిమితంగా వున్నాయి.

ఫీలింగ్స్ + ఎమోషన్స్‌తో కూడిన కలలతో ఈ వర్తమానంలోనే మీ జీవితంలో ఎంత సంపద కావాలో? ఎలాంటి స్నేహితులు కావాలో, ఎలాంటి జీవిత సంఘటనలు కావాలో, ఎలాంటి వస్తు సంపాదన వుండాలో, ఎలాంటి ఆరోగ్యం కావాలో – ఈ క్షణంలోనే మీ మనోఫలకంలో కలిగివుంటున్నారు. ఈ మనోఫలకం నుండే మీరు వాంఛిస్తున్నవన్నీ వాస్తవరూపం చెందుతున్నాయి.

Your physical reality is but one materialization of that inner organization – అంతర్ వ్యవస్థ నుండి భౌతిక ప్రపంచం (మరి ఇతర తలాలు గల లోకాలలోనికి) భౌతిక వాస్తవం (భౌతిక సంఘటనలు) వాస్తవరూపం చెందుతుంటాయి.

ఈ సమస్తసృష్టి కూడా చైతన్యశక్తి (consciousness) ద్వారానే సృష్టింపబడుతూంది. గెలాక్సీలు, సౌరవ్యవస్థలూ, గ్రహాలూ, ఉపగ్రహాలూ, రాయి, నీరు... అన్నీ చైతన్యశక్తి యొక్క రూపాంతరాలే (various forms). మీ దేహాన్ని నిర్మించింది కూడ ఈ చైతన్యశక్తే! దేహంలోని అణువులు పరమాణువులు కూడ ఈ చైతన్యశక్తి ద్వారానే సృష్టింపబడినాయి.

మీ లక్ష్యాలు, సంకల్పాలు, వాంఛలు, ఆకాంక్షలు, భయాలు, సందేహాల ద్వారా మీ మనోశక్తి నుండి వెలువడిన చైతన్యశక్తి ఆలోచనా తరంగాలుగా మార్పుచెంది ఆ తర్వాత ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ (a certain frequency) స్థాయిలో భౌతిక సంఘటనలు, భౌతిక వస్తువులుగా సృష్టింపబడుతుంది.

**మీరు ఎంతెంతగా మీ అంతర్ ప్రపంచం నుండి మీ కలల ద్వారా వాంఛిస్తున్నారో, అంతంత మాత్రమే భౌతిక జీవితాను భవాలుగా వాస్తవరూపం చెందడం సంభవిస్తుంటుంది.**

చైతన్యశక్తినుండి భౌతిక పదార్థం (physical matter) సృష్టింపబడుతుంది. అంతేగాని భౌతిక పదార్థం నుండి చైతన్యపదార్థం సృష్టింపబడదు.

ఈ విశ్వంలో అన్ని వాస్తవాలు (all realities) ఒకదానికొకటి పెనవేసుకుని వున్నాయి. అన్ని వాస్తవాలు పరస్పరం ఒకదానిని ఇంకొకటి, లేదా, ఒక వాస్తవాన్ని ఇతర అన్ని వాస్తవాలు అభివృద్ధి చేస్తుంటాయి.

జీవితంలో చోటుచేసుకునే దుర్భర పరిస్థితులు, అనారోగ్యం, కష్టాలు, ఇతరత్రా దైన్య పరిస్థితులు ఏవిధంగా అప్రయత్నంగా (మీ ఆలోచనల మూలంగా) సృష్టింపబడుతున్నాయో, అదే మాదిరిగా (మీరు భావించే) పాజిటివ్ భౌతిక సంఘటనలు (positive physical events) కూడ అప్రయత్నంగా ఆలోచనా తరంగాలనుండి సృష్టింపబడతాయి.

పాజిటివ్ లేదా నెగెటివ్ భౌతిక సంఘటనల సృష్టి అనేది చాల అప్రయత్నంగా (మీ వాంఛలు, ఆకాంక్షలకు అనుగుణంగా) సృష్టింపబడుతాయి. భౌతిక సంఘటనల సృష్టికోసం విపరీతంగా శ్రమించాల్సిన అగత్యంలేదు.

Living is easy. It is safe and reliable because it is easy – జీవించడం అనేది చాల సరళమైనది, చాల అప్రయత్నమైనది, అతి సునాయాసమైనది. జీవాత్మల జీవిత ప్రవాహం ఈ విశ్వ సంరక్షణలో ఎంతో నమ్మకంతో ఎంతో పదిలంగా నడుస్తుంటుంది.

జీవాత్మల జీవితగతి ప్రవాహాలు కష్టతరంగా ప్రయాసతో కూడినవిగా వున్నట్లయితే మూల చైతన్యపు ఆత్మశకలాలు ఇక్కడ జన్మలు తీసుకోవాల్సిన అవసరం లేదు.

అంశాత్మగా ఆధ్యాత్మిక చైతన్యపరిణామం చెందుతూన్న మీరు – అంతర్ ప్రపంచం + చైతన్యశక్తి శకలాలు (units of consciousness) + జాగృదావస్థలో వున్న శక్తి + దేహం యొక్క ఉనికి + జీవరసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తి యొక్క సమ్మేళనంగా భావసంపదను మరి జ్ఞాన విస్తరణను వ్యాప్తి చెందిస్తూ పురోగమిస్తున్నారు.

జాగృదావస్థలో వుంటున్న శక్తి మిమ్ములను ప్రతిక్షణమూ ఉత్తేజపరుస్తూ ఆధ్యాత్మికంగా ముందడుగు వేయిస్తుంటుంది.

ఈ 'మహా ప్రకృతి'లో ఏ జీవాత్మ కూడా నిస్సహాయస్థితిలో లేదా దైన్య పరిస్థితులలో లేదా అశక్తి స్థితిలో వుండనే వుండదు. ప్రతి జీవాత్మా మల్టిడైమన్షనల్ ఆత్మలో (multi dimensional soul) ఒక భాగమే. అటువంటపుడు నిస్సహాయ స్థితి లేదా దైన్యస్థితి అనేవి వుండవు.

**ఆనందం, స్వేచ్ఛ, ప్రేమ, జ్ఞానం, సత్యం అనేవి మీ అంతర్ ప్రపంచంలోనే ఇమిడివున్నాయి. వాటిని ప్రకటితం చేసుకోవడానికే ఈ సాధన.**

**జీవితంలో ఆనందం, స్వేచ్ఛ, ప్రేమను ప్రకటితం చేయడానికి మీరు సాధించే ప్రాపంచిక విజయాలు మాత్రమే ప్రామాణికతలు కావు. ఆధ్యాత్మికత కూడా మేళవించాలి. అపుడే ఆ విజయాలకు పరిపూర్ణత ఏర్పడుతుంది.**

అట్లాంటిస్ నాగరికత మరి ఇతర నాగరికతలు అంతరించిపోవడానికి కారణం ఆధ్యాత్మికత మరి ప్రాపంచికత రెండూ సమాంతరంగా ప్రయాణించక పోవడం వల్లనే. ఈ భూమి మీద ఎన్నో నాగరికతలు ఉద్భవించాయి మరి కాల గమనంలో అంతరించిపోయాయి. అవి అంతరించిపోవడానికి ప్రధాన కారణం ఆధ్యాత్మికత అనేది ప్రాపంచికతతో సమాంతరంగా వ్యాప్తి చెందక పోవడం.

ఏ నాగరికతలోనైనా సరే, మానవాళి ఆనందం + ప్రేమ + స్వేచ్ఛతో జీవించాలంటే ప్రాపంచికతతో బాటు ఆధ్యాత్మికతను కూడ సమానంగా వ్యాప్తి చెందించుకోవాల్సి వుంటుంది.

❁ ❁ ❁

ఈ వర్తమానంలో ఈ క్షణంలో ఆనందాన్ని, స్వేచ్ఛను, ప్రేమను ఆస్వాదించండి. ఈ క్షణంలోనే జీవితాన్ని ఒక బాధ్యతగా స్వీకరించండి. జీవితం అనేది ఒక తెల్లకాగితం (white paper). ఈ క్షణంలో మీరు కోరుకున్నవిధంగా ఆ కాగితంపైన వ్రాయండి. మీ జీవిత కథను మీరే వ్రాయండి.

మీ జ్ఞానాన్ని, ఆనందాన్ని, స్వేచ్ఛను, ప్రేమను, నిత్యోత్సాహాన్ని, ఉత్తేజాన్ని అందరికీ పంచండి. సర్వులూ ఒకటేనన్న భావనను కలిగి వుండండి.

జీవితాన్ని వ్యాప్తి చెందించండి. ఇప్పటివరకూ మీరు ఏర్పరుచుకున్న పరిమితులను చెరిపేయండి. పరిమితులు అనేవి మీ ఇంటెలిజెన్స్ + అహం పరిధిలో సృష్టింపబడినాయే గాని ఈ విశ్వం వాటిని మీపై రుద్దడం సంభవించదు.

'వినయం గలవారు ధన్యులు. దేవుని వారసత్వంను వారు పొందుదురు! అని ఇదివరకే చెప్పబడింది. ఇది ఒక మహావాక్యం! దేవుని రాజ్యానికి, దేవుని సంపదకు వారసులు మీరే. మీకు మించిన దైవం లేదా బ్రహ్మం మరేదీ ఈ విశ్వంలో లేనేలేదు.

ఈ వర్తమానంలో ఉనికి కలిగివుంటున్న మీ జీవితం అమేయమైనది; అసామాన్యమైనది; సాటిలేనిది. ఆ నదులు ప్రవహించేదీ, ఆ సముద్రాలు వున్నదీ, ఆ సూర్యుడు ప్రకాశించేదీ, ఆ గెలాక్సీ విస్తరించేదీ, ఈ భూమి ఆత్మభ్రమణం + పరిభ్రమణం చెందేదీ, ఆ సీతాకోక చిలుకలు ఎగిరేదీ, ఆ పక్షులు కిలకిలారావాలు చేసేదీ, ఆ చెట్టు పూలు వికసించేదీ... అన్నీ మీ చైతన్య పరిణామానికి తోడ్పాటునందించేందుకే.

ఆనందం, స్వేచ్ఛ, ప్రేమ, జ్ఞాన విస్తరణలను ఆకాంక్షించండి. మీ అంతర్ ప్రపంచం వాటన్నింటిని మీ జీవితానుభవంలోనికి వాస్తవరూపం చెందిస్తుంది.

- **Ask and it shall be given**
- **Seek within**
- **The self has no limitations.**

తానే దైవం అయినపుడు – జ్ఞానమూ మీరే; ఆనందము మీరే; దేహామూ మీరే; దేహీ మీరే; కర్త + కర్మ మీరే.

ఈ క్షణంలోనే మీరు బ్రహ్మ పదార్థంగా విరాజిల్లుతున్నారు. జీవచైతన్యశక్తిగా వ్యాకోచం చెందుతున్నారు. సమస్త జగత్తూ మీతో బాటు పరిణామం (evolution) చెందుతూ వుంది.

సృష్టి పరిణామ క్రమాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకునే స్థాయికి మానవుని చైతన్యశక్తి ఇంకా ఎదగలేదు. బుద్ధుడు, జీసస్‌లాంటి కొద్దిమంది యోగియోద్ధులు మాత్రమే ఆ స్థాయిని అందుకోగలుగుతున్నారు.

**మీ చైతన్యశక్తి ఎంతెంతగా విస్తరిస్తుంటుందో, అంతంతగా మీ ఇంటెలిజెన్స్ కూడా విస్తరింటుంది.**

ప్రతి జీవాత్మలోనూ అపారమైన ఇంటెలిజెన్స్ తన అంతర్ ప్రపంచంలో కలిగి వుంటుంది. దానిని ఎరుకలోనికి తీసుకురావడం అనేది చైతన్యశక్తి వ్యాప్తి + విస్తరణ ద్వారా జరుగుతుంది.

'నాలో అనంతమైన శక్తియుక్తులు వున్నాయి' అని కూర్చుంటే సరిపోదు. వాటిని మీ ఎరుకలోనికి తీసుకురావాలి. సబ్‌కాన్షియస్ మైండ్‌లోని అనంతమైన ఇంటెలిజెన్స్‌ను కాన్షియస్ మైండ్ పరిధిలోనికి ఎరుకలోనికి తీసుకురావడానికి సాధన చేయాల్సివుంది.

అంతర్ ప్రపంచంలోని అనంతమైన ఇంటెలిజెన్స్‌ను మీ ఎరుకలోనికి తీసుకురావడం ద్వారా స్వేచ్ఛ + ఆనందం క్రమక్రమంగా విస్తరిస్తూంటాయి.

‘నీవు జ్ఞాన నిధివి’ – అతి సనాతనకాలం నుండే నువ్వు జ్ఞాన నిధివే. కాని ఇప్పుడు ఆ నిధిని నీ కాన్షియస్ మైండ్ పరిధిలోనికి ఎరుకలోనికి తీసుకురావాలి.

‘నిన్ను నీవు తెలుసుకో’ – అంటే నీలోని అనంతమైన జ్ఞాననిధిని, అనంతమైన ఇంటెలిజెన్స్‌ను నీ ఎరుకలోనికి తెచ్చుకో అని అర్థం.

‘నీలో అపరిమితమైన ఆనందం ఇమిడివుంది. దానిని నీ ఎరుకలోనికి తెచ్చుకో’ అని అర్థం.

‘నీలో అనంతమైన ప్రేమ దాగుంది. దానిని నీ ఎరుకలోనికి తెచ్చుకో; అని అర్థం.

స్థూలంగా చెప్పాలంటే – అంతర్ ప్రపంచంలోని అపరిమిత శక్తి సామర్థ్యాలను మీ ఎరుకలోనికి అంటే కాన్షియస్‌మైండ్ పరిధిలోనికి తీసుకురావడం ద్వారా స్వేచ్ఛ + ఆనందం + ప్రేమ + జ్ఞానం విస్తరిస్తాయి. పర్యవసానంగా ఆధ్యాత్మిక చైతన్య పరిణామం వేగవంతమవుతుంది.

## Know Thy Self – నిన్ను నీవు తెలుసుకో!

నది ఎంత సహజంగా ప్రవహిస్తుందో ప్రకృతి ఎంత సహజంగా పరిణామం చెందుతూందో అంతే సహజంగా జీవితమూ ప్రవహించాలి.

జీవితంలో మీకు ఏయే భౌతిక సంఘటనలు కావాలో, ఎలాంటి జీవిత సంఘటనలు కావాలో వాటిపైన మాత్రమే మీ ఆలోచనలను కేంద్రీకరించండి.

సంపద ద్వారా జీవితానుభవాలు, పర్యవసానంగా మీ ఫీలింగ్స్ + ఎమోషన్స్ ఎలా వుంటాయో ఊహాశక్తితో కలలు గనండి.

పేదరికాన్ని ద్వేషిస్తున్నంత కాలమూ మీరు పేదరికంలోనే మగ్గుతుంటారు. ఎంచేతంటే మీ ఆలోచనలన్నీ పేదరికం గురించి, పేదరికం పట్ల ద్వేషం గురించి మాత్రమే కేంద్రీకృతమవుతున్నాయి.

సంపద + సంపద ఇచ్చే జీవితానుభవాలను ప్రేమించండి. వాటికోసం కలలు గనండి. ఈ ప్రక్రియలో మీ ఆలోచనలు అటువైపు కేంద్రీకృతమవుతాయి.

ఆనారోగ్యాన్ని, వ్యాధులను ద్వేషిస్తున్నంత కాలమూ మీరు ఆనారోగ్యంతో బాధపడుతుంటారు. ద్వేషంతో జీవిత పరిస్థితులు మారవు. మీరు ఆరోగ్యాన్ని కాంక్షిస్తున్నట్లయితే ఆరోగ్యాన్ని ప్రేమించండి; ఆరోగ్యంగా వుంటున్నట్లు కలలుగనండి.

స్నేహితులు లేరని, మానవులతో సన్నిహిత సంబంధాలు లేవని మిమ్ములను మీరు ద్వేషిస్తున్నంత కాలమూ మీ ఆలోచనలను వాటిపైన కేంద్రీకరించడం జరుగుతుంటుంది. మీరు దేనిని వాంఛిస్తున్నారో దానిపైన మీ ఆలోచనలను కేంద్రీకరింపజేయండి మీరు వాంఛిస్తున్న వాటిని ప్రేమించండి.

మీ ఆకాంక్షలు, వాంఛలు, సంకల్పాలు, మీ మనోశక్తి నుండి ఉద్భవిస్తున్నాయి. కాన్షియస్‌మైండ్ పరిధిలో వాటిని ఎంచుకోవడం జరుగుతూవుంది. అవి మీ జీవితాన్ని మరింత ఉన్నత పరిచేందుకేననే భావన కలిగి వాటిని ప్రేమించండి.

మీరు యుద్ధాన్ని ద్వేషించినంత మాత్రాన శాంతి పుట్టుకురాదు. ఎంచేతంటే మీ ఆలోచనలన్నీ యుద్ధంపైన కేంద్రీకరింపబడివున్నాయి. శాంతిని ప్రేమించండి. అపుడు శాంతి సంప్రాప్తిస్తుంది.

సంగ్రహంగా మరోసారి చెప్పాలంటే

1. పేదరికం నుండి బయటపడాలనుకుంటున్నారా? అయితే సంపదతో కూడిన జీవితానుభవాలను ప్రేమించండి.
2. అనారోగ్యం నుండి విముక్తి కావాలనుకుంటున్నారా? అయితే ఆరోగ్యంతో కూడిన జీవితానుభవాలను ప్రేమించండి.

3. మానవ సంఘంతో మమేకం కావాలనుకుంటున్నారా? అయితే ఉన్నతమైన సదవగాహన గల మానవ సంబంధాలను ఆకాంక్షించి ప్రేమించండి.

4. జీవితంలో స్వేచ్ఛ కావాలనుకుంటున్నారా? అయితే స్వేచ్ఛను ప్రేమించండి.

5. జీవితంలో ఆనందం కావాలనుకుంటున్నారా? అయితే ఆనందాన్ని ప్రేమించండి.

6. జీవితంలో ఎదురయ్యే సమస్యలనుండి పరిష్కారం కావాలని కోరుకుంటున్నారా? అయితే వాటి పరిష్కారాన్ని మాత్రమే ప్రేమించండి. పరిష్కారమయినట్లు కలలు కనండి.

మీరు దేనిని ఆకాంక్షిస్తున్నారో దానిని ప్రేమించండి. మీరు ద్వేషించినంత మాత్రాన అవి మరుగైపోవు. ఎంచేతంటే మీ ఆలోచనలన్నీ ద్వేషభావంతో అటు కేంద్రీకరించడం జరుగుతుంది.

**మీరు దేనిని ప్రేమిస్తున్నారో దానిని మాత్రమే ఆకర్షిస్తున్నారు.**

మీరు దేనిని ద్వేషిస్తున్నారో దానిని మాత్రమే ఆకర్షిస్తున్నారు.

ప్రేమ మరి ద్వేషం రెండూ ఒకటే. ఈ రెండూ మనోశక్తి నుండి వెలువడిన ఆలోచనా తరంగాల సముదాయమే. అన్ని ఆలోచనలూ వాస్తవరూపం (manifestation) చెందుతాయి.

ప్రేమ లేదా ద్వేషం ద్వారా మీరు దేనిపట్ల మీ ఆలోచనలను కేంద్రీకరింపజేస్తున్నా అది మాత్రమే మీ జీవితానుభవంగా వాస్తవరూపం చెందుతూంది.

## మీ ఆలోచనలే మీ జీవిత వాస్తవాలు!

ఉన్నవన్నీ భౌతిక సంఘటనలే. మంచి - చెడులు, కష్ట-సుఖాలు,

మానావమానాలు, దుఃఖాలు – సంతోషాలు ఇవన్నీ అహంకారం పరిధిలో (in the range of ego) అంటే కాన్షియస్ మైండ్ పరిధిలో నిర్ణయంపబడు తుంటాయి. అంతర్‌శక్తి పరిధిలో (అంతర్ ప్రపంచంలో) ఇవేవీ వుండనే వుండవు.

అంతర్ ప్రపంచానికి శుభము – అశుభమూ, ధర్మమూ – అధర్మమూ వుండవు. అంతర్ ప్రపంచం సర్వకాల సర్వ అవస్థలలోనూ సర్వ స్వతంత్రంగా వుంటుంది.

జీవితానుభవాలలోనూ మంచి – చెడు అనే రెండు రకాల స్వభావాలు గలవి వుండవు. మీరు ఏవి వాంఛిస్తున్నారో (కోరికలు, సంకల్పాలు, భయాలు, సందేహాలు, ఆకాంక్షలు, నమ్మకాల ద్వారా) వాటిని మాత్రమే మీ అంతర్ ప్రపంచం అందజేస్తుంటుంది.

**మీ కాన్షియస్ మైండ్ ఆజ్ఞను జారీ చేస్తే అంతర్‌ప్రపంచం శిరసావహిస్తుంటుంది.**

మీరు అడిగిన వాటన్నింటినీ ఈ విశ్వం సమకూరుస్తుంటుంది.

**ఆత్మ అయిన నీవు సర్వదా స్వతంత్రుడువే; సర్వాన్నీ చూసే ఏకైక సాక్షివీ నీవే.**

**సాక్షిగా ద్రష్టగా భావించకుండా ఇతరత్రా భావించడం వల్లే ఆతృత, ఆందోళన దుఃఖానికి బద్ధులవడం జరుగుతుంది.**

మీ ఆలోచనలు భౌతిక జీవితానుభవాలుగా వాస్తవరూపం చెందుతున్నాయి. మనోశక్తి అలా రూపాంతరం చెందుతూంది. దీనికి సాక్షిభూతంగానే వుండండి.

ఆనంద స్వరూపమైన ఆత్మనుండి మాత్రమే మీ జీవితానుభవాలు సృష్టింపబడుతుంటాయి. చైతన్యశక్తి యొక్క మూల స్వరూపము (core of

the energy or consciousness) ఆత్మశకలం లేదా ఆత్మగా పరిగణించ బడుతుంది.

**ఈ సమస్త వస్తుమయ సృష్టి అంతా ఆత్మశక్తి నుండి మీ సంకల్పాలు (లేదా ఆలోచనా తరంగాల) ద్వారా సృష్టింప బడుతుంది.**

– You must try to stretch your imagination and feel these realities, because the intellect alone can not comprehend all realities– మీ ఆత్మశక్తిలో ఇమిడివున్న అపరిమితమైన వాస్తవాలను ఆకళింపు జేసుకోవడానికి మానవ ఇంటెలిజెన్స్‌కు సాధ్యపడదు. త్రీ డైమన్షనల్ ఇంటెలిజెన్స్ (three dimensional intelligence) నుండి మల్టిడైమన్షనల్ ఇంటెలిజెన్స్ (multi dimensional intelligence) లోనికి ప్రవేశించినపుడు మాత్రమే ఆత్మయొక్క అపరిమితమైన శక్తి గురించి తెలుసుకోగలుగుతారు. అందుకోసం మీరు అంతరేంద్రియాలను వినియోగించాల్సి వుంది. అంతరేంద్రియాలను గరిష్టంగా వినియోగించుకునేందుకు ఊహాశక్తిని విస్తారంగా వుపయోగించండి.

ఊహాశక్తి అనేది ఆత్మశక్తి యొక్క భాష అని ఇదివరకే ఎన్నోసార్లు చెప్పినాను. ఊహాశక్తి ద్వారా మీ సంకల్పాలు, లక్ష్యాలు, కోరికలు, ఆకాంక్షలను కలల రూపంలో అంతర్‌శక్తికి చేరవేయవచ్చు. అంతర్‌శక్తి అందుకు స్పందించి వాటిని బాహ్యప్రపంచంలో (outer world) వాస్తవరూపం చెందిస్తుంది.

ఊహాశక్తి గురించి **సేత్‌విజ్ఞానం**లో అనేకసార్లు ప్రస్తావించడం జరుగుతుంది. ఎంచేతంటే ఊహాశక్తి అనేది జీవాత్మలకు ఇవ్వబడిన మహాకానుక.

ఆత్మశక్తి అనే మహాసముద్రంలో ఒక నీటిబిందువు పరిమాణం గల

శక్తిని మాత్రమే మీరు ఉపయోగించుకోగలుగుతున్నారు.

జీవితంలో మీరు దేనిని ఆకాంక్షిస్తున్నారో, వాంఛిస్తున్నారో వాటిని వాస్తవరూపం చెందించడానికి మీ అంతర్ ప్రపంచం నుండి ఆలోచనా తరంగాలు వెలువడుతాయి. ఈ ఆలోచనాతరంగాలు వాటి ఫ్రీక్వెన్సీకి అనుగుణంగా వుండే భౌతిక సంఘటనలుగా రూపాంతరం చెందుతాయి.

మీ ఆలోచనాతరంగాలు విద్యుదయస్కాంత శక్తిని కలిగివుంటాయి. అవి చైతన్యశక్తిని తాకిడి చేయడంతో జీవ రసాయనిక శక్తి (bio-chemical energy)గా రూపాంతరం చెంది మరి భౌతిక ధాతువులతో సంయోగం చెంది భౌతిక సంఘటనలు మరి భౌతిక వస్తువులుగా రూపాంతరం చెందుతాయి.

**Thoughts are things – ఆలోచనలే భౌతిక వస్తు సముదాయంగా, భౌతిక సంఘటనలుగా వాస్తవరూపం చెందుతాయి.**

మీ ఆలోచనల విద్యుదయస్కాంత శక్తి వల్ల మీరు వాంఛించినది సృష్టింపబడుతుంది. మీ పరిభాషలో చెప్పాలంటే – మీ ఆలోచనలతో మీ జీవితంలో భౌతిక సంఘటనలను ఆకర్షించుకుంటుంటారు.

భౌతిక సంఘటనలను ఆకర్షిస్తారు అనే విషయం కంటే, వాటిని సృష్టిస్తున్నది మీరే అనడం యదార్థమైన వాస్తవం.

**చైతన్యశక్తి (consciousness) భౌతిక పదార్థాన్ని సృష్టిస్తుంది. కాని భౌతిక పదార్థం చైతన్యశక్తిని సృష్టించదు.**

మహామూల చైతన్యశక్తి వైవిధ్యభరితమైన సృష్టిగా ఆవిర్భవిస్తుంది. మహామూల చైతన్యశక్తి నుండి ఉద్భవించిన కోటానుకోట్ల లోకాలలోని పదార్థం (matter) అక్కడ వుంటున్న శక్తిస్థాయి + ఫ్రీక్వెన్సీ స్థాయికి అనుగుణంగా వుంటుంది.

భూ భౌతిక పదార్థానికి మరి ఇతరలోకాలలోని పదార్థానికి ఎంతో విభిన్నత్వం వుంటుంది. భూభౌతిక పదార్థానికి సంబంధించిన దేహాలనే జీవాత్మలు తీసుకుంటాయి. మనిషితో సహా సకల జీవరాశులు భూమికి సంబంధించిన భౌతికధాతువులను తమ దేహాలలో కలిగివున్నాయి.

అంతేకాకుండా మనిషి మరి ఇతర జీవజాతుల దేహాలు మొత్తమూ సౌరవ్యవస్థలో (total solar system) చైతన్యశక్తి + జీవరసాయనిక శక్తి పరంగా అనుసంధానాన్ని కలిగివున్నాయి. స్థూలంగానూ మరి సూక్ష్మంగాను సౌరవ్యవస్థ ధర్మాలన్నింటినీ మీ దేహం కలిగివుంటుంది. మరి సౌరవ్యవస్థ ఈ విశ్వంయొక్క ధర్మాలనూ అంటే మహామూలచైతన్యం యొక్క సమస్త ధర్మాలను కలిగివుంటుంది.

అందులకే మహామూల చైతన్యం యొక్క సమస్త ధర్మాలను కలిగివున్న ఈ దేహాన్ని ఒక దేవాలయంగా (temple) నిర్వచించవచ్చు. ఈ దేవాలయంలో వసిస్తూన్న ఈ జీవుడే దేవుడు. ఈ ఆత్మశక్తియే దైవపదార్థం. ఆత్మశక్తి యొక్క మూలబిందువే (core) ఆత్మ.

**ఆత్మ మరి పరమాత్మ ఒకరిలో ఒకరు ఇమిడివున్నారు. పరమాత్మ అనేది మహామూల చైతన్యం (All That Is = God) అయితే ఆత్మ అనేది ఆ మహామూల చైతన్యం నుండి వెలువడిన ఒకానొక శకలం.**

ఆత్మ నుండి పదార్థం సృష్టింపబడుతుంది, అంతేతప్ప పదార్థం ఆత్మను సృష్టించదు.

You are sent out by a super self who strongly desire existence in physical form . You are no puppet of the super self. You will follow your lines of development, and through means far difficult to explain here, you add to the experience of the superself and

also then extend the nature of its reality. You also insure your development, and you are able to draw upon the abilities of the super self - భౌతిక ప్రపంచంలో జీవితానుభవాలు గడించి జ్ఞానవిస్తరణ కావించుకోవడం కోసం పూర్ణాత్మ లేదా పరమాత్మ సంకల్పించి తన ఆలోచనలను వెలువడించడం వల్ల మరి వెలువడిన మరుక్షణం నుండే మీరు సర్వస్వతంత్రంగా, స్వేచ్ఛగా చైతన్య పరిణామం చెందడం ప్రారంభ మవుతుంది. పరమాత్మ యొక్క చెప్పుచేతల్లో పెంపుడు జంతువులాగ పరాధీనతను (మీరు) కలిగి వుండడం జరగదు.

ఆత్మ (అయిన మీరు) సర్వస్వతంత్రంగా చైతన్య పరిణామ పురోభివృద్ధిని కొనసాగించడం జరుగుతుంది. తద్వారా పరమాత్మ యొక్క అనుభవాలను మరింత విస్తరింపజేయడం జరుగుతుంది; తద్వారా విశ్వచైతన్య పరిణామం విస్తరిస్తుంటుంది. మీ వాస్తవాన్ని విస్తరింపజేసుకోవడం ద్వారా పరమాత్మ (లేదా పూర్ణాత్మ) వాస్తవాన్ని కూడా విస్తరింపజేస్తున్నారు. మీ యొక్క చైతన్య పరిణామ పురోభివృద్ధి ద్వారా పరమాత్మ యొక్క చైతన్య పరిణామ పురోభివృద్ధి కూడ వ్యాప్తి చెందుతుంటుంది.

పరమాత్మ యొక్క సర్వశక్తి సామర్థ్యాలను, జ్ఞానాన్ని మీరు పొందవచ్చు. అంతరేంద్రియాల ద్వారా పరమాత్మనుండి వాటిని పొందవచ్చు. మీయొక్క చైతన్య పరిణామ పురోభివృద్ధి విశ్వం యొక్క చైతన్య పరిణామ పురోభివృద్ధిని మరింత పెంచుతుంది.

మీ అభివృద్ధే పూర్ణాత్మ యొక్క అభివృద్ధి! మీ అభివృద్ధే విశ్వం యొక్క అభివృద్ధి. విశ్వం ఎల్లప్పుడూ చైతన్యపరిణామం చెందుతూ వ్యాకోచిస్తూనే వుంటుంది. ఈ విశ్వంలో ఏదికూడ (స్థిరంగా పరిణామం లేకుండా) ఆగదు. నిరంతర చైతన్య పరిణామం అనేది విశ్వం యొక్క ధర్మం.

అట్లే ఆత్మకూడా నిరంతర చైతన్య పరిణామం చెందుతుంటుంది.

జీవితంలో నిరంతరమూ మార్పులు రావాలి. చైతన్యశక్తి వ్యాప్తి నిరంతరమూ వ్యాప్తి చెందుతూండాలి. సత్యం ధర్మం అనేవి నిరంతరమూ వ్యాప్తి చెందుతుండాలి. ఆత్మలు తమ జ్ఞాన విస్తరణను + ఆధ్యాత్మిక చైతన్యాన్ని నిరంతరమూ వ్యాప్తి చెందిస్తూండాలి.

**అకర్మణత్వం అనేది ఏ జీవాత్మకూ ఎప్పటికీ వుండనే వుండదు.**

ఆత్మయొక్క అనంతతత్వం గురించి ఇతరపుస్తకాలలో (సేత్ విజ్ఞానం) మీకు తెలియజేయడం జరుగుతుంది.

❋ ❋ ❋

అంతర్ ప్రపంచంలో కారణ–కార్య సంబంధం వుండదు. కాలం – దూరం (time-space) అనే కాన్సెప్టుకు అతీతమైన స్థితిలోనూ కారణ–కార్య సంబంధం వుండదు. ఆ స్థితులలో వున్నదంతా ఒకటే, అదే అద్వైత స్థితి (oneness). ఆ స్థితిలో సమస్తమూ సాధ్యమే. (When we step out of time -space concept, there are no causes at all).

నిత్యోత్సాహం మరి నిత్యోత్సవం వల్ల ఆత్మ తన చైతన్యశక్తి నుండి సృష్టిని కలిగిస్తుంది. ఇది ఆత్మయొక్క సహజప్రవృత్తి. ఆత్మయొక్క ఉత్సాహం వల్ల సృష్టి జరుగుతుంది. మహామూల చైతన్యం (All That Is) యొక్క నిత్యోత్సాహం వల్లనే కోటానుకోట్ల లోకాలు + వాటిపై జీవాత్మల సృష్టి జరుగుతుంది. ఇదంతా నిరంతర చైతన్య పరిణామ వ్యాప్తికోసం జరుగుతుంది.

Creation is continuous. There is no separation between creation and created. The source of all life and all form is consciousness. సృష్టి అనేది నిరంతరమూ అనంతకాలం నుండి అనంతకాలం వరకూ కొనసాగుతుంటుంది. నిరంతర చైతన్య పరిణామం కొరకు, నిరంతర సత్యవ్యాప్తి కొరకు, నిరంతర ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ

కొరకు సృష్టి కొనసాగుతూనే వుంటుంది. సృష్టి మరి సృష్టింపబడేది రెండూ ఒకటే. సృష్టి మరి సృష్టికర్త రెండూ ఒకటే. ఈ జగత్తులోని సమస్త సృష్టికి ప్రాణాధారం చైతన్యశక్తియే. ఈ చైతన్యశక్తి నుండే సమస్త సృష్టి ఉద్భవిస్తున్నది.

అనంతమూల చైతన్యం (All That Is) నుండి వెలువడే చైతన్యశక్తి వల్లనే జీవాత్మలతో బాటు ఇతర సృష్టి జరుగుతుంది.

మీరు ఎరుకలో (awareness) వున్నప్పటికీ లేనప్పటికీ జీవితానుభవాలను సృష్టిస్తున్నారు. సంపూర్తి ఎరుకతో ఆలోచనా తరంగాలను వెలువడించడం ద్వారా నిర్మాణాత్మకమైన జీవితానుభవాలను సృష్టించుకోగలుగుతారు.

ఎరుకతో జీవించడం కోసం మీకు ఉత్సాహం మరి కుతుహలం వుండాలి; అందుకోసం మీరు ఇచ్ఛాశక్తిని వుపయోగించాల్సివుంది. మీరు వాంఛించకుండా ఏదికూడ మీ జీవితంలో ప్రవేశించదు.

ఎరుకత లేదా జాగృదావస్థ (awareness) ద్వారా చైతన్యశక్తిని భౌతిక జీవితానుభవాలుగా వాస్తవరూపం (manifestation) చెందించడం వల్లనే జీవిత ప్రవాహం సరళంగా మృదువుగా వుంటుంది.

❁ ❁ ❁

**జీవితంలో జయాపజయాలు, మానావమానాలు, కష్టసుఖాలు, మంచిచెడులు, గెలుపుఓటములు, అనేవి అహం మరి మనస్సుకు సంబంధించినవి. ఇవేవీ ఆత్మశక్తిలో వుండనేవుండవు.**

కాలం–దూరం అనే కాన్సెప్ట్ కూడా మనస్సు + అహం పరిధికి సంబంధించినదే. త్రీ డైమన్షనల్ తలంలో ఇమిడివుంటున్న మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) భౌతిక ప్రపంచంలో సాధించే

అనుభవాలను లెక్కగడుతుంది. మనస్సు + అహం పరిధిలో అన్నీ లెక్కింపబడుతుంటాయి.

'నేను ఫలానా వారికంటే గొప్ప' అని మనస్సు+అహం పరిధిలో మీరు భావిస్తుంటారు. కాని మీ అంతర్ ప్రపంచంలో అంటే మీ దైవశక్తిలో అనంతమైన శక్తి వుందని మీ ఎరుకలోనికి వచ్చినపుడు ఈ భావనలు రావు. జీవాత్మలన్నింటిలోనూ దైవపదార్థం ఇమిడివుంది. అన్ని జీవాత్మలూ దైవ స్వరూపాలే!

ఈ విశ్వంలోని అన్ని లోకాలలోనూ సృష్టివుంది. ఈ విశ్వంలోని అన్నిలోకాల సృష్టిని 'మహాసృష్టి' అని పిలవవచ్చు. ఈ మహాసృష్టిలో ఆయా లోకాలలోని భౌతికధాతువులకు అనుసారంగా వున్న దేహాలతో జీవాత్మలు జన్మలు తీసుకుంటుంటాయి.

భూమికి సంబంధించిన అన్ని జీవాత్మలలోనూ భూభౌతిక ధాతువులతో కూడిన పదార్థంతో నింపబడిన దేహనిర్మాణం వుంటుంది. భూమికి సంబంధించిన చైతన్యశక్తికి సంబంధించిన రేంజిలో (the range of earth's consciousness) అన్ని జీవాత్మలూ మనుగడ సాగిస్తూ చైతన్య పరిణామం చెందుతుంటాయి. ఉదాహరణకు: పిల్లి (cat) జాతి యొక్క చైతన్యశక్తి ఒకపరిధిలో వుంటే, మానవజాతి యొక్క చైతన్యశక్తి మరో పరిధిలో వుంటూ పురోభివృద్ధి చెందుతుంటాయి. అన్ని జీవజాతుల చైతన్యశక్తి స్థాయిలు (levels of consciousness) భూ చైతన్యశక్తి రేంజిలో కనీసస్థాయి నుండి గరిష్టస్థాయి మధ్యలో వుంటాయి.

చైతన్యశక్తి పరిణామం (evolution of consciousness) మరి సృష్టి (creation) రెండూ ఒకటే. సృష్టి కావింపబడేదే చైతన్య పరిణామం కోసం. ఈ భౌతిక ప్రపంచంలో సృష్టింపబడేవన్నీ కార్యాలయితే (effects), అంతర్ ప్రపంచంలో మీ ఆకాంక్షలు, సంకల్పాలు, లక్ష్యాల కనుగుణంగా మీ మనోశక్తి

(mind) కలిగించే స్పందన అనేది కారణం (cause) అవుతుంది.

- **అంతర్ ప్రపంచంలో కారణం (cause) వుంటుంది.**
- **బాహ్యప్రపంచంలో (భౌతిక ప్రపంచంలో) కార్యం (effect) వుంటుంది.**
- **అంతర్ ప్రపంచంలో చర్య (action) వుంటే, భౌతిక ప్రపంచంలో ప్రతి చర్య (reaction) వుంటుంది.**

లక్ష్యాలు, సంకల్పాలు, ఆకాంక్షలు, భయాలు, సందేహాలకు సంబంధించిన ఆలోచనలు (thoughts) బాహ్య భౌతిక ప్రపంచంలో జీవితానుభవాలుగా సృష్టింబడతాయి.

అంతర్ప్రపంచంలో (అంటే మీ ఆత్మశక్తిలో) చైతన్యశక్తి వల్లనే ఈ సృష్టి మరి పరిణామం (creation and evolution) సంభవిస్తున్నాయి.

నిరంతర నది ప్రవాహం, నిరంతర భూభ్రమణం (మరి ఆత్మభ్రమణం), నిరంతర సూర్యప్రకాశం వలె మీ జీవితం కూడ నిరంతరమూ ముందుకు పురోగమిస్తూ చైతన్యపరిణామం చెందుతుంటుంది. ఆ పరిణామాన్ని వేగవంతం చేయడమా? లేదా మందగమనంలో కొనసాగించడమా? అనేది మీ యొక్క సంకల్పశక్తి మరి నిత్యోత్సాహం మీద ఆధారపడి వుంటుంది.

**ప్రతి ఆత్మకూడ తనను తానే పరిణామం చెందించు కొనవలెను; తనను తానే ఉద్ధరించుకొనవలెను.**

One's life is a continuous gift, and its continuity from moment to moment is sustained by God within, not by the ego or mind - జీవితం అనేది అనునిత్యమూ మీకు ఇవ్వబడుతున్న గొప్ప కానుక. మీలోని ఆ దైవపదార్థం (బ్రహ్మపదార్థం) ఈ జీవితాన్ని నిత్యనూతనంగా

అనుక్షణమూ సంరక్షిస్తూంటుంది. అహం మరి మనస్సు అనేవి జీవితాన్ని నిత్యోత్సాహంలో వుంచలేవు. జీవితాన్ని ప్రవహింపజేసేది అహం + మనస్సు కావు.

అహం (ego) మరి మనస్సు (outermind) రెండూ ఒకటే. మనోశక్తి (mind power) యొక్క పై పొరలలో ఇమిడివుంటాయి ఈ అహం మరి మనస్సు.

జీవితంలో మీరు పొందే జయాలు–అపజయాలు, గెలుపు–ఓటములు, కష్టాలు–సుఖాలు, మానం–అవమానం అన్నీ కూడ మీ అహం+ మనస్సును ప్రభావితం చేయడం వల్ల కొన్నిసార్లు సంతోషం కొన్నిసార్లు దుఃఖం సంభవిస్తున్నాయని మీరు భావించడం జరుగుతుంది.

మీకు అవమానం జరిగినపుడు అహం+మనస్సు పరిధిలో లెక్కలు వేసి దుఃఖించడం జరుగుతుంది. కాని ఆత్మశక్తిని అవమానపరచడం జరగదు. రాగద్వేషాలన్నీ అహం + మనస్సును ప్రభావితం చేయడం వరకే పరిమితం!

'అహం' అనేది గెలుపు – ఓటములను, జయం –అపజయాలను త్రీ డైమన్షనల్ ఇంటెలిజెన్స్ యొక్క తర్కం (logic) మరి విశ్లేషణ (analysis)లో బేరీజు వేస్తుంటుంది.

**'అహం' వల్ల (తాత్కాలిక) సంతోషం కలుగుతుంది కాని ఆనందం కలుగదు**. ఆనందం అనేది అంతర్ప్రపంచం నుండి పెల్లుబుకుతుంది.

జీవితంలో విజయం అనేది మానవ ఇంటెలిజెన్స్ పరిధిలో పరిగణింపబడుతుంది. ఈ విజయం అహం + మనస్సును సంతోషపరచగలుగుతుంది.

జ్ఞాన విస్తరణ (knowledge expansion), ఆధ్యాత్మిక పురోగతి, చైతన్య పరిణామం (evolution of consciousness) అనేవి శాశ్వతమైన విజయాలుగా పరిగణింపబడుతాయి. ఆనందం వాటిద్వారా మాత్రమే సంప్రాప్తిస్తుంది.

భౌతిక జీవితంలోని విజయాలను కూడ విస్మరించడానికి వీలులేదు. అవి అహం + మనస్సును సంతృప్తి పరచగలిగినప్పటికీ అనేకానేక జీవితానుభవాలను పొందడం ద్వారా ఆధ్యాత్మిక జ్ఞానం విస్తరిస్తుంటుంది.

ప్రతి జీవితానుభవమూ ఆధ్యాత్మిక పాఠాలను మరి జ్ఞానాన్ని మోసుకొస్తుంటుంది.

మనిషికి ప్రాపంచిక జీవితం మరి ఆధ్యాత్మిక జీవితం రెండూ సమపాళ్ళలో వుండాలి. జ్ఞానాన్ని ఆచరణలో (practice) పెట్టడం ద్వారా ఆధ్యాత్మికత మరింత పురోభివృద్ధి చెందుతుంటుంది.

Life is a permanent 'Today' - జీవితం అనేది నిత్యనూతనంగా శాశ్వతమైన ఆనందంతో ఈ క్షణంలోనే ఈరోజే ప్రకాశిస్తుంటుంది. ఈ క్షణంలో మీరు పొందుతున్న ఆనందమే శాశ్వతమైనది. ఈక్షణంలోని మీ జీవితం శాశ్వతతత్వాన్ని కలిగివుంటుంది.

జీవితానికి భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు అనేవి వుండవు. ఈక్షణంలోని ఈ జీవితం దైవత్వాన్ని కలిగి వుంటుంది.

జయాపజయాలు, గెలుపోటములు, మానావమానాలు, సుఖ దుఃఖాలు అన్నీ జీవితానుభవాలే. చావు-పుట్టుక కూడ జీవితానుభవాలే. ఆత్మ యొక్క మహాప్రయాణంలో కోటానుకోట్ల జన్మలలో ప్రతి జన్మకూ పుట్టుక మరి చావు వుంటుంది. మరణం తర్వాత మళ్ళీ జీవితం కొనసాగుతుంటుంది.

జయం సంతోషాన్ని, అపజయం దుఃఖాన్ని కలిగిస్తున్నట్లుగా మీ అహం+ మనస్సు పరిధిలో భావించడం జరుగుతుంది. కాని అంతర్ ప్రపంచంలో సంతోషంగాని, దుఃఖంగాని వుండవు. అక్కడ (ఆ అంతర్ ప్రపంచంలో)

కేవలం ఆనందం మాత్రమే వుంటుంది. అది శాశ్వతమైన ఆనందం.

సంతోషం, దుఃఖం, అవమానం, గౌరవం అనేవి మనస్సు + అహం వల్ల ఏర్పడే భ్రాంతి (illusion) వల్ల భావించడం జరుగుతుంది.

❋ ❋ ❋

అంతర్ బోధన (intuition=సహజావ బోధన) నుండి గైడైన్స్ (guidance) పొందుటకు ఒక అభ్యాసాన్ని సాధన చేయండి.

<u>**అభ్యాసం :**</u>

1. సుఖాసనంలో హాయిగా కూర్చుని, రెండు చేతులూ కలిపి కళ్ళు మూసుకోండి.
2. నాలుగయిదు సార్లు దీర్ఘంగా శ్వాసను తీసుకుంటూ నెమ్మదిగా వదలండి. ఆ తర్వాత సాధారణ ఉచ్ఛ్వాస నిశ్వాసలను గమనించండి.
3. మీ అంతర్ శక్తి నుండి (ఆత్మశక్తి నుండి) గైడెన్స్ వస్తుందనే ప్రగాఢమైన విశ్వాసంతో వుండండి.
4. మీరు ఎంచుకున్న లక్ష్యం/సంకల్పం గురించి సరియైన గైడెన్స్ కొరకు మీలోని దైవాన్ని (బ్రహ్మ పదార్థాన్ని) ప్రార్థించండి. ఈ విశ్వం అన్ని వేళల్లోనూ మీకు సహాయసహకారాలు అందించడానికి సిద్ధంగా వుంది.
5. ఇపుడు ఊహాశక్తితో మీరు ఎంచుకున్న లక్ష్యం/సంకల్పం నెర వేరుతున్నట్లు, దాని గురించిన ఫీలింగ్స్ + ఎమోషన్స్‌తో (feelings + emotions) భావన చెందుతూ కలలు గనండి. అలా కొంత సమయం ( 10 నుండి 15 నిమిషాలు) తర్వాత అలా ఎదురుచూస్తూ వుండండి.
6. అలా ఎదురు చూస్తూన్నపుడు మీ అంతరంగంలో ఏర్పడే ఐడియాలను (ideas) మరి చిత్రాలను (pictures) గమనిస్తుండండి. వాటి ద్వారా

మీ లక్ష్యం/సంకల్పంనకు సంబంధించిన సందేశాలు లభిస్తాయి.

7. మొదటి ప్రయత్నంలోనే గైడెన్స్ పొందాలని తీవ్రంగా ఎదురు చూడకండి. కొన్నాళ్ళ పాటు సాధన (practice) చేసిన తర్వాత ఈ అభ్యాసం చాల సులభమవుతుంది.

మీ అంతర్ శక్తి నుండి వచ్చే గైడెన్స్ మిమ్ములను సరియైన మార్గంలో నడిపిస్తుంది. మీ ఇంటెలిజెన్స్ మరి అహం (intelligence and ego) వల్ల పొందే తర్కం (logic) మరి విశ్లేషణ (logic and analysis) మిమ్ములను తప్పుదోవ పట్టించ వచ్చు కాని అంతర్ బోధన మిమ్ములను సరియైన మార్గంలో నడిపిస్తుంటుంది.

Note:- (ఈ excercise ను ఇతర గ్రంథం నుండి తీసుకోవడం జరిగింది.

ఈ వర్తమానంలోనే గైడెన్స్ వస్తుందనే నమ్మకంతో వుండండి. ఈ ప్రకృతి (nature) మీకు సహాయ సహకారాలు అందించడానికి సిద్ధంగా వుంది.

జీవిత మార్గంలో ఎన్నెన్నో సందిగ్ధ అవస్థలు (critical stages) ఎదురవుతుంటాయి. అవి మిమ్ములను మరింతగా చైతన్య పరిణామం చెందించేందు కోసం ఎదురవుతుంటాయి. వాటిని సృష్టించుకుంటున్నది కూడ మీరేననే విషయం గుర్తుంచుకోవాలి.

సందిగ్ధావస్థలు మరి సమస్యలు పరిష్కరింపబడతాయనే నమ్మకంతోనే వాటిని మీ అలోచనల ద్వారా సృష్టించుకోవడం జరుగుతుంది. వాటిని ఉత్పత్తి చేసే శక్తి మీలో వుంటున్నపుడు, (వాటిని) పరిష్కరించే శక్తి కూడ మీలోనే ఇమిడి వుంటుంది.

## ప్రతిక్షణమూ మీ జీవితాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.

దేహానికి సంక్రమించిన వ్యాధి యొక్క సృష్టికర్త మీరే అయినపుడు దాన్ని సంపూర్తిగా నయం చేసే శక్తి కూడ మీలోనే ఇమిడి వుంటుంది.

మీ ఆత్మశక్తి ద్వారా దేహాన్ని సృష్టించుకోవడం జరిగింది. దేహాన్ని అమితంగా ప్రేమించినపుడు దేహంలోని జీవకణాలు ఎంతో ఉత్తేజాన్ని పొందుతాయి. తద్వారా అవి మరింత శక్తిని పుంజుకుని దేహాన్ని ఎంతో ఆరోగ్యవంతంగా వుంచుతాయి.

విద్యుదయస్కాంత శక్తి + జీవ రసాయన శక్తి + చైతన్యశక్తితో దేహం నిండివుంది. దేహంలోపలా మరి వెలుపలా ఆత్మ ఆవరించి వుంది. మహిమాన్వితమైన దేహం ఆత్మ యొక్క వాహనంగా విరాజిల్లుతూ భూభౌతిక ప్రపంచంలో చైతన్య పరిణామం చెందడానికి ఒక మాధ్యమంగా (medium) వుంటుంది. దేహంలోనే దైవ పదార్థం ( బ్రహ్మ పదార్థం ) ఇమిడి వుంది.

వ్యాధులు లేదా రోగాలు అనేవి దేహానికి సంక్రమించడానికి మూలకారణం – మీరు వినాశకర రీతిలో ఆలోచనా దృక్పథం కలిగి వుండడమే. జంతు హింస, లేదా ఇతర రకాల హింస, పగ, ద్వేషం, ప్రతీకారం, ఆందోళన, అసహనం... ఇంకా ఇతర నెగెటివ్ గుణాలు (negative qualities) దేహంలోని జీవ రసాయనాలను ప్రభావితం చేయడం వల్ల వ్యాధులు (లేదా రోగాలు) సంక్రమిస్తాయి.

వ్యాధి పుట్టుక (birth of a disease) మనోమయ కోశం (mental body) లో జరిగి ఆ తర్వాత అన్నమయ కోశం (physical body) లోనికి ప్రవేశిస్తుంది. వ్యాధి నివారణ అనేది మనోమయకోశంలో జరగాలి. పాజిటివ్ ఆలోచనల (positive thoughts) ద్వారా మరి ఊహా శక్తి (imagination) ద్వారా వ్యాధి నయమవుతున్నట్లు కలలు గనడం ద్వారా మనోమయకోశంలో వ్యాధి నయం కావడం జరుగుతుంది. మనోమయకోశంలో వ్యాధి నయమయినట్లైతే అన్నమయకోశంలోని వ్యాధి మటుమాయం అవుతుంది.

భూమి మీద మానవజాతి ఏడు దేహాలను కలిగివుంది. అవి.

1. అన్నమయకోశం (physical body)
2. ప్రాణమయకోశం (etheric body)
3. మనోమయకోశం (mental body)
4. విజ్ఞానమయకోశం (causal body)
5. ఆనందమయకోశం (supracausal body)
6. విశ్వమయకోశం (cosmic body)
7. నిర్వాణమయకోశం (nirvanic body)

ఈ ఏడు శరీరాలు (ఏడు కోశాలు) విశ్వశక్తితో నిండినపుడు మాత్రమే మనిషి పరిపూర్ణ ఆరోగ్యవంతుడని పిలువబడుతాడు.

వ్యాధి నివారణ లేదా వ్యాధిని నయం చేయడమనేది మనోమయ కోశంలో జరగాలి. మనిషికి చైతన్యశక్తి స్థాయిని (level of consciousness) పెంచడం ద్వారా మనోమయ కోశంలోని వ్యాధిని నయం చేయడం వేగవంతమవుతుంది.

ఊహాశక్తి + నమ్మక వ్యవస్థ + ధ్యానం అనేవి మనోమయ కోశంలోని వ్యాధిని నయం చేయడంలో కీలక పాత్ర వహిస్తాయి. ధ్యానం ద్వారా అపారమైన విశ్వశక్తిని (cosmic energy) చైతన్యశక్తి రూపంలో ఏడు శరీరాలలోనికి సంగ్రహించడం జరుగుతుంది.

ధ్యానం ద్వారా సంగ్రహింపబడిన విశ్వశక్తి మనోమయ కోశం అనే మాధ్యమం (medium) ద్వారా జీవ రసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తిగా రూపాంతరం చెందుతుంది. ఈ ప్రక్రియను ప్రస్తుతమున్న వైద్యశాస్త్రం పసిగట్టగల స్థితిలో లేదు. ఈ మనోమయ కోశం నుండి అన్నమయ

కోశంలోనికి జీవ రసాయనిక శక్తి + విద్యుదయస్కాంత శక్తిగా రూపాంతరం చెందే క్రమంలో అనూహ్యమైన రీతిలో జీవ రసాయనాలు (ఎంజైములు, హార్మోనులు) విడుదలయి దేహానికి సంక్రమించిన వ్యాధిని నయం చేయడం జరుగుతుంది.

ధ్యానం (meditation) మానవజాతికి ఒక గొప్ప వరం! ధ్యానం సర్వ రోగ నివారిణి.

ధ్యానం సకల భోగకారిణి.

ధ్యానం ద్వారా మనిషి యొక్క చైతన్యశక్తి అపారంగా విస్తరిస్తుంటుంది.

ఆధ్యాత్మిక గ్రంథపఠనం అందరికీ సాధ్యం కాకపోవచ్చు (చదువు లేని వారికి) కాని, ధ్యానం అనేది అందరికీ సాధ్యమే! పండిత పామరులందరికీ ధ్యానం అత్యంతావశ్యకం!

**– ధ్యానం చేయలేనంతటి దరిద్రుడెవడూ ఈ భూమి మీద పుట్టడం జరగదు – ఓషో రజనీష్**

**మనిషి చైతన్యశక్తిని అత్యధికంగా సమృద్ధపరుచుకునే అతి సులువైన మార్గం – ధ్యానం.**

ధ్యానం ద్వారా మనోశక్తి (mind power) అపారంగా విస్తరిస్తుంది; మైండ్ ఫ్యాకల్టీస్ (mind faculties) అభివృద్ధి చెందుతాయి; ఉన్నతమైన మానవ గుణాలు (higher human qualities) అలవడుతాయి.

మానవజాతికి చైతన్యశక్తి పురోగతి చెందడానికి అతి సులువైన సరళమైన మార్గం ధ్యానం మరి ఆధ్యాత్మిక గ్రంథపఠనం.

ధ్యానం ద్వారా విశ్వశక్తి మనోశక్తిగా (mind power) రూపాంతరం (transformation) చెందుతుంది. చైతన్యశక్తి ఎంత మేర విస్తారంగా వుంటుందో అంత మేర మనోశక్తి విస్తారంగా వుంటుంది.

**ధ్యానంలో వుండడం, ధ్యానం చేయడం అనేవి మనిషి యొక్క సహజ ప్రవృత్తి! ధ్యానం చేయకపోవడం అనేది అసహజ ప్రవృత్తి. మానవజాతి ధ్యానాన్ని సాధన చేయకపోవడమే పెద్దశాపం!**

ధ్యానం ద్వారా అఖండమైన మనోశక్తి సంప్రాప్తిస్తుంది. మనోశక్తిని విస్తారంగా కలిగి వుంటున్న మానవ సమాజం ఎంతో పరిణితి (maturity) చెందివుంటుంది. ఇవాళ ఈ ప్రపంచంలో పరిణితి చెందిన మానవ సమాజం ఆవిర్భవించాల్సి వుంది.

పరిణితి చెందిన మానవ సమాజం ద్వారా మాత్రమే సమస్త జీవ జాతులకు ఎంతో మేలు జరుగుతుంది. జంతు హింస, మాంసాహార భక్షణ అనేవి అపరిణితి చెందిన మానవ సమాజం వల్ల జరుగుతున్నాయి. జంతు హింస, మాంసాహార భక్షణ మటుమాయం అయ్యేవరకు మానవునికి ఉన్నతమైన గుణాలు అలవడే అవకాశం లేదు. బుద్ధుడు, జీసస్ లాంటి అతి కొద్దిమంది యోగి యోద్ధులు తప్ప మిగతా మానవ సమాజం అపరిణితితోనే వుంటూంది.

జంతు హింస, మాంసాహార భక్షణ వదిలి పెట్టనంత వరకూ మానవ చైతన్య పరిణామం వేగాన్ని పుంజుకోజాలదు; మానవుని మేధ వికసించదు; మానవజాతిలో పరిణితి ఏర్పడదు.

భుజించబడే ఆహారం సూక్ష్మరూపంలోనికి ప్రాణశక్తిగా రూపాంతరం చెందుతుంది. ఈ ప్రాణశక్తి మనోశక్తిని, గుణాలను ప్రభావితం చేస్తుంది.

**హింస వల్ల సంప్రాప్తించిన ఆహారం హింసాత్మక గుణాలనే ఉత్పత్తి చేస్తుంది.**

మానవుడికి జంతు హింస మరి మాంసాహార భక్షణ ఉంటున్నంత కాలం చైతన్య పరిణామం మరి ఉన్నత మానవ గుణాలు వేగవంతంగా వృద్ధి చెందవు. మరి మానవ సమాజంలో మార్పు తీసుకు వచ్చి, మానవ చైతన్య పరిణామాన్ని వేగవంతం చేయడం ఎలా సాధ్యపడుతుంది?

**తక్షణమే జంతు హింసను, మాంసాహార భక్షణను వదిలేయండి.**

సమీప భవిష్యత్తులో జంతు హింస మరి మాంసాహార భక్షణ అనేవి మటుమాయం కానున్నాయి. మానవజాతి చైతన్య పరిణామం వేగవంతం కానున్నది. చాల ఉన్నతమైన మానవ సమాజం ఆవిర్భవించనున్నది. మానవులందరూ శాంతి + ప్రేమ + ఆనందం + ఆరోగ్యం + ఐశ్వర్యంలను పొందుతారు. దివి భువి మీద ఆవిష్కరిస్తుంది.

**ధ్యానాన్ని, ఆధ్యాత్మిక గ్రంథపఠనాన్ని, సజ్జన సాంగత్యాన్ని ఆశ్రయించండి.**

మానవులందరూ శాంతి, ప్రేమ, ఆనందం, జ్ఞానం, ఆరోగ్యం మరి ఐశ్వర్యంలతో జీవిత ప్రవాహాన్ని కొనసాగిస్తూ వేగవంతంగా చైతన్య పరిణామం చెందుదురు గాక!

## గమనిక

1. **మైండ్ పవర్, థాట్ పవర్, జీవితం ఒక వరం, మహాజీవిత శాస్త్రం, మొ।। (సేత్ విజ్ఞానం) + దివ్యసంపద, అపరిమితమైన జీవితం, మహా సంకల్పశక్తి** మొ।। **(రామ్తా విజ్ఞానం)** + (ప్రాచీన + ఆధునిక) ఆధ్యాత్మిక శాస్త్రంలపై **శ్రీ వి.వి.రమణ** గారిచే నిర్వహించబడు రెండు రోజుల వర్క్ షాప్ (2 days workshop / every month at Hyderabad / Vijayawada) నకు హాజరయిన ఎడల మీకుగల సందేహాలన్నీ నివృత్తి అవుతాయి. హాజరు కాదలచిన వారు **ఫోన్ : 9963 258 796**, ఫోన్ చేసి తమ పేరును ముందుగా రిజిష్టరు చేసుకోవలసి వుంటుంది. **ఉచిత ప్రవేశం లేదు.**

2. అలాగే, దైనందిక జీవితంలో మీకు ఎదురయ్యే వ్యక్తిగత + శారీరక + మానసిక + కుటుంబ + సామాజిక సమస్యలకు / రుగ్మతలకు వ్యక్తిగత కౌన్సిలింగ్ (personal counselling) ఇవ్వబడును.

3. అలాగే అన్ని రకాల వ్యాధులకు, మానసిక సమస్యలకు **హోలిస్టిక్ హీలింగ్** (holistic healing) మరి గైడెన్స్ (guidance) ఇవ్వబడును. పై వాటికి (2 & 3) ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకొనవలెను.

   **ఫోన్ : 9963 258 796.**

4. సింగరేణి కాలరీస్ NTPC, SAIL, Vijaya Bank, Andhra Bank, State Bank of India etc., కార్పోరేట్ సంస్థల్లో workshops నిర్వహించడం జరిగింది. Corporations, college లలో workshops నిర్వహించడం కొరకు సంప్రదించగలరు. ఫోన్ : 9963 258 796.

**వి.వి. రమణ**
**email : ramanapyramid@yahoo.com**
**vvramana.pyramid@gmail.com**

# 4. వర్తమానంలో జీవించండి

Present is the point of power - ఈ వర్తమానమే శక్తివంతమైనది. కాలం అనేది మానవ ఇంటెలిజెన్స్‌కు ఒక మహాభ్రమగా కన్పిస్తుంది. కాలం యొక్క మల్టిడైమన్షన్ స్వభావాన్ని (multidimensional nature) మీ ఇంటెలక్టు పసిగట్ట గల స్థితిలో లేదు.

త్రిదిశాతలం (three dimensional plane) నుండి కాలం యొక్క స్వరూపాన్ని అర్థం చేసుకోవడానికి అంతరేంద్రియాలను వినియోగించవలసి వుంది. భూత, భవిష్యత్, వర్తమాన కాలాలు అనేవి ఏకదిశలో (unidirection) ప్రయాణిస్తున్నట్లు మీ ఇంటెలక్టుకు (intellect) తోస్తుంది. భౌతిక తలంలో (physical plane) జీవితానుభవాలకు మీరు ఏర్పరుచుకునే ప్రామాణికతలు కూడ మీ ఇంటెలక్టు పరిధిలోనే వుంటున్నాయి.

Time itself energes from an idea, which is itself timeless - కాలం అనేది (మీ ఇంటెలక్టు నుండి కలిగిన) ఒక భావన వల్ల నిర్వచింపబడుతున్నది. కాలం అనేది నిర్వచనాలకు అందని అనంత తత్వం కలిగి వుంది. కాలం అనేది మీ ఊహాశక్తికి అందదు. 'కాలాతీతం' అయినదే కాలం. ఈ మహా మూల చైతన్యంలో అన్ని కాలాలు ఏకకాలంలో సంభవిస్తున్నాయి.

ఈ మహా విశ్వంలో సమస్త సృష్టి ఏకకాలంలో ఉద్భవిస్తూంది; ఏక కాలంలో చైతన్య పరిణామం చెందుతూంది.

Every act or decision you make in the present that supports life supports all life, including your own. The ripples you make return to you - ఈ వర్తమానంలో మీరు తీసుకునే నిర్ణయం లేదా మీరు ఆచరించే కర్మ మీ జీవితాన్ని బలపరచడమే కాదు అన్ని జీవాత్మల జీవితాలను బలపరుస్తుంది. మీరు తీసుకునే నిర్ణయాలు లేదా నిర్ణయాల ప్రభావం మీ జీవితం మరి అన్ని జీవాత్మల జీవితాలను ప్రభావితం చేస్తాయి. ఈ మహా విశ్వంలో మీరు కలిగించే అలజడి (లేదా అల) అంతటా వ్యాపించి మళ్ళీ దాని తాలూకు పర్యవసానాలు మళ్ళీ మిమ్ములనే తాకుతాయి.

ఈ వర్తమానంలో మీరు ఏది ఆచరిస్తున్నారో అదే మీ జీవితం యొక్క కేంద్ర బిందువుగా మారుతూ వుంది.

విశ్వ మూల చైతన్యం మీలో ఈ వర్తమానంలో ప్రతిక్షణమూ ప్రతిధ్వనిస్తూ వుంటుంది.

మీ జీవిత ప్రవాహానికి ఈ వర్తమానమే కేంద్రబిందువు. ఈ క్షణంలో మీరు తీసుకునే నిర్ణయం వల్ల జీవితం యొక్క దిశ మలుపు తిరుగుతుంది.

ఒక చిత్రకారుడు (artist) ఏ క్షణానికా క్షణం తన చిత్రరచనను ఎలా మలుపు త్రిప్పగలడో అదే మాదిరిగా మీ జీవితాన్ని ఏ క్షణానికా క్షణం మలుపు త్రిప్పవచ్చు.

ఈ వర్తమానంలో ఇతర మానవుల పట్ల ద్వేషాన్ని కనబరిస్తే ఆ ద్వేషమే మిమ్ములను మళ్ళీ చేరుతుంది. మీరు ద్వేషిస్తే మళ్ళీ తిరిగి ద్వేషింపబడతారు.

ఈ ప్రపంచంలో అపారమైన సంపద వుంది అని మీరు విశ్వసించి అందుకనుగుణంగా మీరు ఆచరణకు పూనుకుంటే సంపద మీ వైపు ఆకర్షింపబడుతుంది.

What you give that you shall receive by thousand fold - మీరు ఈ ప్రపంచానికి ఏది ఇస్తారో దానినే వేయిరెట్లు తిరిగి పొందుతారు.

ఇది విశ్వనియమం (Universal law).

మీరు అప్రమత్తతతో ఎంతో ఎరుకతో జీవిస్తున్నారా? లేదా? అనేది చాల ముఖ్యం!

సమస్యలు, దుఃఖం, బాధ అనేవి మనస్సు వల్ల లేదా అహం వల్ల ఉత్పత్తి అవుతాయి. మనస్సు లేదా అహంతో సమస్యలు, దుఃఖం, బాధను తొలగించాలని ఎంత బలంగా ప్రయత్నిస్తారో అంత తీవ్రంగా అవి మరింత బలపడుతాయి.

మనస్సు లేదా అహం (outermind or ego) సమస్యకు, దుఃఖానికి, బాధకు పరిష్కారం చూపదు. వీటన్నింటికీ పరిష్కారం చూపగలిగేది మీ అంతర్‌శక్తి ద్వారా ఈ క్షణంలో కలిగే ప్రేరణ మాత్రమే. ఈ వర్తమానంలో ఈ క్షణంలో మీరు తీసుకునే నిర్ణయం లేదా సంకల్పం యొక్క ప్రేరణతో మాత్రమే సమస్య / దుఃఖం / బాధకు పరిష్కారం లభిస్తుంది.

కాలం (time) అనే మల్టిడైమన్షనల్ భౌతిక రాశికి (multidimensional entity) వర్తమానంలోని ఈ క్షణమే కేంద్రబిందువు.

ఈ క్షణంలోని జీవితాన్ని మాత్రమే ఆస్వాదించండి. తర్వాతి క్షణంలో ఏమవుతుందో, అంతవరకూ వుండే వాళ్ళెవరు? తర్వాతి క్షణంలో ఏమి జరుగుతుందో ఆ లోపల ఎన్నెన్ని సంభావ్యతలు (probabilities) చోటుచేసుకుంటాయో మానవ ఇంటెలిజెన్స్‌కు తెలిసే అవకాశమే లేదు.

జీవితంలో భరించ లేని కష్టాలు / బాధలు / దుఃఖం / కష్టాలు అన్నీ కూడ మనస్సు కలిగించే భ్రాంతి వల్ల ఫీలవుతుంటారు. అంతర్ ప్రయాణం ద్వారా, ధ్యానం ద్వారా మీ అంతరంగంలోనికి వెళ్ళండి. అక్కడ 'మహా శూన్యం' (Great void) మిమ్ములను ఆహ్వానిస్తుంది. అక్కడ మీరు ఫీలవుతున్న సమస్యలు / బాధలు / దుఃఖం / కష్టాలు వుండనే వుండవు.

చైతన్యశక్తిని వినాశకర దృక్పథంతో మళ్ళించడం వల్ల ఏర్పడే జీవితానుభవాలు సమస్యను, దుఃఖాన్ని కలిగిస్తాయి. వర్తమానంలోని ఈ క్షణంలో మీ ఆలోచనలను వినాశకర దృక్పథం (destructive thinking) నుండి ఆశాకర దృక్పథం (positive thinking) వైపు మళ్ళించడం ద్వారా జీవితానుభవాలలో సమూలంగా మార్పులు చోటుచేసుకుంటాయి. మీ జీవితంలో ప్రవేశించే భౌతిక సంఘటనలు నిర్మాణాత్మకంగా వుంటాయి. పర్యవసానంగా పొందే మానసిక (అహంతో) అనుభూతులు సంతోషాన్ని కలిగిస్తాయి.

ఈ వర్తమానంలో ఈ క్షణంలో ఎలాంటి ఆలోచనా దృక్పథాన్ని కలిగి వుంటున్నారు?

**You create your reality in this present moment - ఈ క్షణంలో మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు.**

మీరు తీసుకునే నిర్ణయం అనేది ఈ క్షణంలో మీరు కలిగి వుంటున్న చైతన్యశక్తి (consciousness) పై ఆధారపడివుంటుంది. ఈ నిర్ణయమే ప్రస్తుతమున్న చైతన్యశక్తిని మరింత విస్తరింప జేసేందుకు దోహదపడుతుంది.

The moment you say "Yes", your life starts flowing in a new dimension - the dimension of "Yes" is the dimension of reality. The dimension of 'No' is the dimension of suffering - వర్తమానంలోని ఈ క్షణాన్ని ఆస్వాదించడానికి మీరు సంసిద్ధులయినపుడు మీ జీవితం ఒక క్రొత్త కోణంలోనికి మలుపు తిరుగుతుంది. మీ జీవిత ప్రవాహాన్ని క్రొత్త క్రొత్త కోణాలలోనికి వర్తమానంలో ఏ క్షణానికాక్షణం మలుపు త్రిప్పడం ద్వారా నిత్యనూతనమైన మరి నిత్యోత్సాహంతో, నిత్యోత్సవంతో కూడిన జీవితాన్ని ఆస్వాదించగలుగుతారు. అపుడే ప్రేమ + శాంతి + ఆనందం అంటే ఏమిటో తెలుస్తుంది.

ఎల్లప్పుడూ గానుగెద్దు ప్రవృత్తిలో (routinely) జీవితాన్ని కొనసాగించడం వల్ల బాధ, దుఃఖం సంప్రాప్తిస్తాయి. ఈ వర్తమానంలోని సవాళ్ళను తిరస్కరించడం వల్ల మరి భవిష్యత్తులో ఏవో అద్భుతాలు జరుగుతాయని మీరు దృక్పథాన్ని (thinking pattern) ఏర్పరుచుకోవడం వల్ల దుఃఖం సంభవిస్తుంది. వాస్తవం (reality) కలుగజేసే అన్ని అనుభూతులనూ ఈ క్షణంలోనే ఆస్వాదించాలి. అపుడు మాత్రమే మీరు ఆనందంగా వుండగలుగుతారు.

ఎల్లపుడూ నిత్యనూతనంగా, నిర్భీతితో, తెగింపు స్థితిలో, ఆత్మలో అనంతమైన శక్తి వుందనే ఎరుకతో జీవించడానికి స్వాగతం చెప్పండి.

ఈ క్షణంలోనే మీలోనికి మీరు ప్రయాణం చేసి అంతరంగంలోని మహాశూన్యాన్ని తాకండి.

ఆ మహాశూన్యంలో 'మహా ప్రశాంతత' దాగి వుంది; ఆ 'మహా నిశ్శబ్దం (great silence) ఇమిడి వుంది. ఆ మహా నిశ్శబ్దాన్ని (మీ అంతర్ ప్రయాణం ద్వారా) చేరిన తక్షణమే సర్వస్వమూ మరిచిపోయి 'మహా ఆనందాన్ని' పొందగలుగుతారు.

ఆనందం (joy), పరమానందం (bliss) అనేవి మీ అంతర్ ప్రపంచంలోని ఆ మహా నిశ్శబ్దంలో వున్నాయి.

మీ అంతర్ ప్రపంచంలోని మహా నిశ్శబ్దంతో అనుసంధానం అనేది లేకపోతే మీలోని దైవ పదార్థంతో (బ్రహ్మ పదార్థంతో) అనునాదం (resonance) ఏర్పడదు. ఆ స్థితిలో బాహ్య ప్రపంచంలో ఎదురయ్యే జీవితానుభవాలన్నీ మీకు కష్టాలను, బాధను, దుఃఖాన్ని మోసుకొచ్చేవిగా కన్పిస్తాయి.

మీలోని 'నేను' (I AM) ఆ మహా నిశ్శబ్దంలో అనంత కాలం నుండి ప్రకాశిస్తూనే వుంది. మరి అనంత కాలం వరకూ ప్రకాశిస్తూనే వుంటుంది.

మీలోని 'నేను' (I AM = దేహి=శరీరి) ఆది మధ్యాంతములు లేనిది; అది సచ్చిదానంద స్వరూపం; అది శాశ్వతమైనది; దానిని బాహ్య ప్రపంచంలోని ఏవి కూడ ఆటంకాలను ఏర్పరచజాలవు.

ఆ మహా నిశ్శబ్దంలో ఆ మహా శూన్యంలో దివ్యతేజస్సు తప్ప ఏదీ వుండదు. అక్కడ ఆలోచనలు వుండవు; మనస్సు వుండదు; భూత భవిష్యత్తు వర్తమాన కాలాలు వుండవు; కేవలం అనంత తత్వం మాత్రమే వుంటుంది; అక్కడ సచ్చిదానందస్వరూపం మాత్రమే ప్రకాశిస్తుంటుంది.

నిశ్శబ్దం (silence) నుండే యదార్థమైన ఇంటెలిజెన్స్ (true intelligence) ఉద్భవిస్తుంది. ఈ యదార్థమైన ఇంటెలిజెన్స్‌ను ఆశ్రయించి నపుడు మీ చైతన్యపరిణామం వేగవంతమవుతుంది. ఆ స్థితిలోనే మీరు ఆనందంగా వుండడం జరుగుతుంది.

యదార్థమైన ఇంటెలిజెన్స్ (true intelligence) ద్వారా మాత్రమే ధర్మ సూక్ష్మాలు అవగతమవుతాయి; ఎంతో నిత్యజాగరూకతతో+ఎరుకతో జీవించడం సాధ్యపడుతుంది.

యదార్థమైన ఇంటెలిజెన్స్ ద్వారా మీ జీవితంలోని అన్ని సమస్యలకూ పరిష్కారం లభిస్తుంది. సూక్ష్మ బుద్ధిగ్రాహ్యతను కలుగజేసేది ఈ నిజమైన ఇంటెలిజెన్సే!

యదార్థమైన ఇంటెలిజెన్స్ ఆనందం + శాంతి + ప్రేమను అంతర్ శక్తి నుండి వెలుపలికి ఉద్భవించేటట్లు చేస్తుంది.

True Intelligence operates silently. Stillness is where creativity and solutions to problems are found - యదార్థమైన ఇంటెలిజెన్స్ నిశ్శబ్దం నుండి పని చేస్తుంటుంది. అంతర్‌శక్తి నుండి కలిగే నిశ్చలత్వం నుండి సృజనాత్మకత మరి సర్వ సమస్యలకూ పరిష్కారం లభిస్తుంది.

❁ ❁ ❁

With God (inner self), silence is communication, and with man, language is communication. If you want to communicate with God, be silent. Find God in the Now - మీ అంతర్ ప్రపంచంలోని దేవునితో సంభాషించడానికి నిశ్శబ్దం అనే భాషను వాడుక చేయండి. సమాజంలోని మనుషులతో సంభాషించడానికి 'శబ్దం' అనే భాషను ఉపయోగిస్తారు. మీ అంతరంగంలోని దేవునితో సంభాషించే ఏకైక మార్గం నిశ్శబ్దమే. ఈ వర్తమానంలో ఈ క్షణంలోనే మీలోని దేవునితో సంభాషించండి.

మీ అంతరంగంలోని సర్వ సామర్థ్యాలను వెలికి తీయడానికి మీలోని దేవునితో అనునాదం చెందండి. మీలోని బ్రహ్మ పదార్థం అనంత తత్వం గలిగి వుండి దేదీప్యమానంగా ప్రకాశిస్తూంది.

All action is creative and ever occuring in the present. All energy is evolving in the present moment. When you look at atoms and stars you are looking at simultaneous action. You are looking into the past, into the future at the same time. From the landscape of the brain you are trying to look at the landscape of the mind -

జీవాత్మల యొక్క సమస్త కర్మలు ఈ క్షణంలోనే ఈ వర్తమానంలోనే నడుస్తున్నాయి. ఈ కర్మల తాలూకు సృజనాత్మకత కూడ ఈ క్షణంలోనే పరిణామం చెందుతూంది. మీరు నక్షత్రాలను, పరమాణువులను చూచినపుడు వాటి కర్మల తాలూకు పరిణామం ఏకకాలంలో జరుగుతున్న దానినే మీరు చూస్తున్నారు. త్రిడైమన్షనల్ ఇంటెలిజెన్స్ లేదా మెదడు యొక్క దృష్టి పరిధిలో వీక్షిస్తున్న (చూస్తున్న) దానిని మనోశక్తితో (mind power) చూస్తున్నట్లుగా భావిస్తున్నారు. కాని మీ మెదడులో చూస్తున్నది చాల పరిమితమైనది. అపరిమితమైన దానిని వీక్షించడానికి అంతరేంద్రియాలను వుపయోగించవలసి వుంది.

ఈ విశ్వంలో కోటానుకోట్ల లోకాలున్నాయి. వాటి గురించిన జ్ఞానాన్ని మీ ఇంటెలిజెన్స్ (three dimensional intelligence) ద్వారా సంగ్రహించే వీలు లేదు. కోటానుకోట్ల లోకాలకు సంబంధించిన సమస్త జ్ఞానమూ మీ అంతర్ ప్రపంచంలో ఇమడ్చబడివుంది. అంతర్యానం (inner journey) ద్వారా మాత్రమే దానిని పొందగల అవకాశం వుంది.

"నా తండ్రి రాజ్యంలో (kingdom of God) అనేక లోకాలున్నాయి" అని జీసస్ (Jesus) చెప్పిన మహాసత్యం కోటానుకోట్ల లోకాల గురించే. వర్తమానంలోని ఈ క్షణంలోనే ఈ సమస్తజ్ఞానాన్ని మీ అంతరంగంలో కలిగివున్నారు. 'మీరే దైవం' అని చెప్పడానికి ఇంతకంటే రుజువు ఏమి కావాలి?

మీలోని మహాపరిశూన్యం (Great void) లేదా బ్రహ్మ పదార్థం (God stuff) ఇప్పుడే ఈ క్షణంలోనే దివ్యతేజస్సుతో ప్రకాశిస్తూంది.

ఈ వర్తమానంలో ఈ క్షణంలో మీరు చూస్తున్న – ఆకాశం ఎంత అద్భుతంగా వుందో; ఈ గెలాక్సీ, నక్షత్రాలు, సౌరవ్యవస్థ, గ్రహవ్యవస్థ ఎంత అద్భుతంగా చైతన్యపరిణామం చెందుతున్నాయో; మీ చుట్టూ వున్న ప్రకృతి ఎంత అద్భుతంగా వుందో; మీరు చూస్తున్న ఆ సంధ్యాసమయం ప్రకృతితో మమేకమై జీవచైతన్య పరిణామం ఎలా పొందుతున్నాయో, మీరు చూసే పుష్పం సువాసనలు విరజిమ్ముతూ ఎంత అద్భుతంగా వుందో; పసిపాప బోసినవ్వు ఎంత అందంగా వుందో; మీ జీవితంలోని ఈ క్షణం ఎంత అద్భుతమైనదో... అన్నింటినీ సంపూర్తిగా ఆస్వాదించండి. అనంత తత్వం ఏమిటో అపుడు బోధపడుతుంది. వీటిన్నింటినీ సృష్టించిన మహా చైతన్యమే (All That Is) మీలోనూ వుంది.

**ఆ మహామూల చైతన్యం (All That Is) వల్ల ఏర్పడిన ఈ జీవితం ఒక మహావరం!**

మీ సమీపంలో వుంటున్న – జంతువును, పక్షిని, చెట్టును, పుష్పాన్ని మనస్సు + అహంతో గాకుండా మీ అంతర్‌శక్తితో (inner enrgy) ఆస్వాదించండి. అవి ఈ వర్తమానంలో మహాప్రకృతితో మమేకమై ఎంత ఆనందంగా జీవిస్తున్నాయో మీకు అర్థం కాగలదు.

ఈ మహా ప్రకృతి ఈ క్షణాన్ని (this moment) కేంద్ర బిందువుగా చేసుకుని చైతన్య పరిణామం చెందుతూంది.

మీ దేహంలోని అన్ని జీవకణాలు, అన్ని అవయవాలు ఈ క్షణాన్ని ఈ వర్తమానాన్ని కేంద్రబిందువుగా చేసుకుని మీ దేహం యొక్క చైతన్యశక్తితో మమేకమయి వాటి కర్మలను నిర్వర్తిస్తున్నాయి. అవి ఈ వర్తమానంలోనే దేహం అనే ప్రకృతిలో ఆనందాన్ని ఆస్వాదిస్తున్నాయి.

Each day also holds within it the answers to current problems. If you are aware of a particular problem (challenge), therefore, you can be assured that its solution is as much there and with you as the problem is. The solution is simply the other side of the problem, upon which you may not be focussing – ఈ వర్తమానంలోని ప్రతి దినమూ మీ సమస్యలకు గల పరిష్కారాలను తనలోనే ఇముడ్చుకుని వుంది. ఏ రోజు సమస్యను ఆరోజే పరిష్కరించుకోగల సర్వ సమర్థలు మీలోనే ఇమిడి వుంటున్నాయి. సమస్య (లేదా సవాలు) పట్ల సరియైన ఎరుక మీకు వున్నట్లయితే – సమస్యతో బాటే దాని పరిష్కారం కూడ అందులోనే వుందనే విషయం మీకు అవగాహన అవుతుంది. సమస్యతో బాటు పరిష్కారం కూడ అందులో వుంది అనే ధీమాతో మీరు ఊహాశక్తిని ఉపయోగించండి.

ఊహాశక్తి ద్వారా మీ మనోనేత్రంలో సమస్య పరిష్కరింప బడుతున్నట్లు కలలు గనండి. సమస్యకు అటువైపు పరిష్కారం కూడ ఇమిడివుంది. ఈ

విషయంపై మీకు శ్రద్ధ, ఏకాగ్రత లేకపోవడం వల్ల సమస్యలు మిమ్ములను భయపెడుతుంటాయి.

సమస్యలు ఎదురయినపుడు మీ మనస్సును బాహ్య ప్రపంచ పరిస్థితుల మీద కేంద్రీకరించకుండా అంతర్యానం ద్వారా (సమస్యకు గల) పరిష్కార మార్గాలకు సంబంధించి సందేశాలు పొందడానికి ప్రయత్నం చేయండి.

సమస్యలతో పోరాటానికి (fight) సిద్ధమయినపుడే అవి మరింత జటిలమయి మిమ్ములను గందరగోళపరుస్తాయి. ఇక్కడ చేయాల్సింది సమస్యల పరిష్కారాన్ని అంతర్శక్తి నుండి రాబట్టడం.

సమస్యలపై పోరాటం అంటే మీ పరిమిత ఇంటెలిజెన్స్ + అహం + మనస్సు బాహ్య పరిస్థితులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి తర్కం + విశ్లేషణ ద్వారా పరిష్కార మార్గాలను వెదకడానికి ప్రయత్నం జరుగుతుంది.

మీ దృష్టినంతా వర్తమానంపైనే కేంద్రీకరించండి. అంతర్శక్తిపైనే ఆధారపడండి. సూర్యుడి నుండి కాంతి ప్రసారమవుతున్నట్లు మీ అంతర్శక్తి నుండి చైతన్యశక్తి నిరంతరమూ దివ్యతేజస్సుతో ప్రకాశిస్తుంటుంది.

నిత్యజాగరూకత మరి ఎరుకతో మీరు అంతర్ ప్రపంచంతో సంధానాన్ని (connection) కలిగివుంటున్నంత కాలమూ అపారమైన స్థిర నిశ్చలత్వంతో వుంటారు. ఒక మహావృక్షం వేర్లు భూమిలో చాల లోతులోనికి చొచ్చుకు పోయినపుడు అది ఎంత స్థిర నిశ్చలత్వం కలిగి వుంటుందో అంతకంటే కోట్లరెట్లు స్థిర నిశ్చలత్వంతో మీరు (అంతర్ ప్రపంచంతో సంధానింపబడినారు గనుక) వున్నారు.

మీకు సమస్యలు (problems = challenges) ఎదురయినపుడల్లా, సుఖాసనంలో హాయిగా కళ్ళు మూసుకుని కొన్ని నిముషాల పాటు శ్వాస నిశ్వాసలను గమనిస్తూ అంతర్ప్రపంచం నుండి సమాధానాలను రాబట్టడానికి ప్రయత్నించండి.

సమస్యల పరిష్కారం కోసం బాహ్యాపరిస్థితులతో పోరాటం చేయడం వృధా ప్రయాస. సమస్య + దాని పరిష్కారం యొక్క సృష్టికర్త మీలోనే మీ అంతరంగంలోనే వుంటున్నపుడు బాహ్య పరిస్థితులలో ఎక్కడని వెదుకుతారు?

ఈ క్షణంలోనే మీరు సమాధానం పొందడానికి మీ అంతర్ ప్రపంచంలోని మెకానిజమ్ (mechanism) సిద్ధపడుతుంది. ప్రారంభంలో ఈ పద్ధతి సంతృప్తిని ఇవ్వకపోవచ్చుగాని అతికొద్ది రోజులలోనే మహా ప్రయోజనాలను పొందుతారు. అంతర్వాణి నుండి సందేశాలు పొందుటకు వారాలు (weeks), లేదా నెలల తరబడి సాధన చేస్తూ ప్రయాసపడాల్సిన అవసరం లేదు. కొన్ని రోజుల సాధనతోనే మీరు అంతర్‌శక్తి నుండి సందేశాలను (messages) పొందే ప్రక్రియ (process)పై పట్టు సాధించవచ్చు.

**పరిమితమైన ఇంటెలిజెన్స్, అహం పై ఆధారపడే దానికంటే అపరిమితమైన అంతర్‌శక్తిపై ఆధారపడడం శ్రేయస్కరం.**

As long as you are in conscious contact with your innerself, you are like a tree deeply rooted in the Earth. The physical reality springs from imagination which follows the path of your beliefs. The regeneration of fresh life is physically within you. In your terms this is true not only until your death but even after it. - అంతర్ ప్రపంచంతో అనుసంధానింపబడినంత కాలమూ ఒక మహావృక్షం తన వేర్లతో (roots) భూమి లోపలికి అతి లోతులోనికి చొచ్చుకుపోయి స్థిరంగా వున్నంత ధీమాతో వుండగలుగుతారు. మీ నమ్మక వ్యవస్థకు అనుగుణంగా మీ ఊహాశక్తితో దేనిని వాంఛించి కలలు గంటున్నారో దానినే భౌతిక వాస్తవంగా (భౌతిక జీవితానుభవాలు) పొందుతున్నారు.

ఈ వర్తమానంలో మీ జీవితాన్ని ఎప్పటికప్పుడు నిత్యనూతనంగా పునర్నిమించుకుంటూ నిత్యోత్సాహంతో నిత్యోత్సవంతో ఆధ్యాత్మిక పురోగతి చెందగల సర్వసమర్థలు మీలో ఇమిడివున్నాయి.

మీ పరిభాషలో చెప్పాలంటే – మరణం ముందూ, మరి మరణం తర్వాత కూడ – ఈ జీవిత ప్రవాహం కొనసాగుతున్నంత కాలమూ– వర్తమానం అనే కేంద్ర బిందువుగా చైతన్య పరిణామం కొనసాగుతూనే వుంటుందనేది అక్షరాల సత్యం! మరణం తర్వాత కూడ మీ కాళ్ళ + చేతులలోని గోళ్ళు (nails) మరి వెంట్రుకలు పెరుగుతుంటాయి. దేహం నుండి ఆత్మశక్తి తాలుకు చైతన్యశక్తి నిష్క్రమించినప్పటికీ గోళ్ళు (nails) మరి వెంట్రుకలు (hair) తమ స్వంత చైతన్యశక్తితో పెరుగుతూ వుంటాయి.

ఈ విశ్వంలో అతి సూక్ష్మకణం నుండి బ్రహ్మాండం వరకూ అన్నీ సర్వస్వతంత్రంగా వర్తమానాన్ని కేంద్ర బిందువుగా (centre point) చేసుకుని చైతన్య పరిణామం చెందుతుంటాయి.

**జీవాత్మ యొక్క చైతన్య పరిణామానికి ఈ వర్తమానమే కేంద్రబిందువు.**

Your imagination and inner senses transcend time, and imagination is your greatest touch stone to your own identity – మీ ఊహాశక్తి మరి అంతరేంద్రియాలు కాలానికి అతీతంగా వుంటూ ఆత్మయొక్క చైతన్య పరిణామానికి వేగాన్ని కలుగజేస్తాయి. మీరు ఈ బ్రహ్మాండమైన విశ్వంలో ప్రత్యేకమైన ఉనికి కలిగివున్నారనడానికి మీ ఊహాశక్తి ఒకానొక గీటురాయి.

ఊహాశక్తి ద్వారా పూర్ణాత్మ (Higher Self) మరి మల్టి డైమన్షనల్ ఆత్మ (multi dimensional self) యొక్క లక్షలాది... కోట్లాది శకలాల నుండి

జ్ఞానాన్ని ఈ వర్తమానంలోనే పొందగల మహత్తర అవకాశం మీ చేతుల్లోనే వుంది.

**ఈ వర్తమానంలోనే బ్రహ్మాండమైన శక్తి లేదా అపరిమితమైన శక్తి మీ అంతరంగంలోనే వుంది మరి మీరే దైవాలు అని చెప్పడానికి మీ ఊహాశక్తి ఒక గీటురాయి.**

**కళ్ళు మూసుకుని అనంతమైన ఆత్మశక్తిని దర్శిస్తున్నపుడు ఆశ్చర్యకరంగా వుందా? ఆత్మను దర్శించడం ఆశ్చర్యకరం మరి ఆనందం! ఆత్మను దర్శిస్తున్న ఈ జీవితం ఒక గొప్ప వరం!**

జీవితంలో ఎదురయ్యే సర్వ సమస్యలకూ ఈ వర్తమానం నుండే వాటి సమాధానాలను, పరిష్కారాలను పొందవచ్చు.

**<u>ఉదాహరణకు</u>**: 1. ఒక వృద్ధుడు యవ్వనంలో వుంటున్నట్లు, దేహంలోని అవయవాలన్నీ చాల చురుకుగా పనిచేస్తున్నట్లు, నిత్యోత్సాహంతో ఆనందంతో జీవిస్తున్నట్లు ఊహాశక్తి ద్వారా ఎమోషన్స్ + ఫీలింగ్స్‌తో కలలు గంటున్నట్లయితే అతని దేహంలో హార్మోనులు మరి జీవరసాయనిక మార్పులు (harmonal and biochemical changes) పునరుత్తేజం పొంది దేహంలో అనూహ్యమైన (మీ మెడికల్ సైన్స్ పసిగట్టలేని రీతిలో) మార్పులు కలుగుతాయి. అతడు యౌవ్వనత్వాన్ని తన దేహానికి సంప్రాప్తింపజేసుకుంటాడు.

**అనంతమైన చైతన్యశక్తిలో (infinite consciousness) ఏదైనా సాధ్యమే; ఏదైనా సంభవమే.**

ఇవాళ మీ సమాజం అభివృద్ధి చేసిన సైన్సు మరి మీ ఇంటెలిజెన్స్ దీనిని అంగీకరించి నమ్మే స్థితిలో లేదు. కాని ఒక వృద్ధుడు తన ఊహాశక్తి ద్వారా దేహంలో యౌవనత్వాన్ని ప్రవేశపెట్టడం సాధ్యమే.

**ఉదా (2)** : భర్తచేత లేదా కుటుంబ సభ్యులచేత తిరస్కరింపబడతానని లేదా ద్వేషింపబడతానని భావించే స్త్రీ ఈ విధంగా ఊహాశక్తిని ఉపయోగించవచ్చు. భర్త మరి కుటుంబ సభ్యులందరి చేత ప్రేమను, అప్యాయతను పొందుతున్నట్లు తద్వారా తను సంతోషంగా, ఆనందంగా వుంటున్నట్లు, తన జీవితానుభవాల ద్వారా వారి రియాక్షన్ (reaction) నిర్మాణాత్మకంగా వుంటున్నట్లు... ఇలా అనేక రకాలుగా ఊహాశక్తితో కలలు కనాలి. ఫీలింగ్స్ + ఎమోషన్స్‌తో కలలు గనాలి. ఇలా చేయడం ద్వారా ఆమె తన మనోశక్తి నుండి (mind power) విద్యుదయస్కాంత తరంగాలను ఉద్గారం చేసి వారి మనోశక్తిని కూడ ప్రభావితం చేస్తుంది. పర్యవసానంగా ఆమె భర్త మరి కుటుంబ సభ్యులు ఆమె పట్ల ప్రేమ అప్యాయతలను పంచుతారు.

అయితే ముందరగా మీరు ఏది పొందాలనుకుంటున్నారో దానిని ఇస్తున్నట్లు ఊహాశక్తితో కలలు గనండి. దానిని జాగృతస్థితిలో కూడ ఆచరణలో పెట్టండి. మీరు ఇచ్చే దానినే తిరిగి (అనేక రెట్లు) పొందుతారు.

The conscious realities that exist in the inner self become turned outward through the use of imagination – అంతర్ ప్రపంచంలో దాగివుండే ఈ అచేతన వాస్తవాలను జాగృద స్థితిలోనికి భౌతిక వాస్తవాలుగా రూపాంతరం చెందించడానికి ఊహాశక్తి దోహదపడుతుంది.

By means of the brain the functions of the soul and intellect are connected with the body. Through the characteristics of the brain, events that are of non-physical origin become physically valid. And physical reality takes place through your conscious beliefs. In the present, when your ideas about yourself change, so does your experience – ఆత్మ మరి ఇంటెలక్టు (బుద్ధి) యొక్క కార్యా

కలాపాలు మెదడు అనే మాధ్యమం ద్వారా దేహానికి అనుసంధానింపబడతాయి. లక్ష్యాలు / సంకల్పాలు / భయాలు) సందేహాల ద్వారా మీరు వాంఛిస్తున్న వాటిని మెదడు ఈ భౌతిక ధాతువులకు, తనకు గల బంధం మరి అభిలక్షణాల ద్వారా అంతర్‌శక్తిని (లేదా చైతన్యశక్తిని) భౌతిక జీవితానుభవాలుగా రూపాంతరం చెందిస్తుంటుంది. అంతరంగంలో ఇమిడివుండే చైతన్యశక్తిని వాస్తవరూపం చెందించేది ఈ మెదడే.

మెదడు అనేది అదృశ్యశక్తిని (invisible energy) భౌతిక ప్రపంచంలో దృశ్యవస్తువు లేదా దృశ్యసంఘటనగా రూపాంతరం చెందిస్తుంది.

మీరు ఎరుకతో ఏర్పరచుకున్న నమ్మకాలకు అనుగుణంగా మీ జీవితంలో భౌతిక సంఘటనలు చోటు చేసుకుంటాయి. భౌతిక వాస్తవం అనేది మీ నమ్మక వ్యవస్థకు అనుగుణంగా సృష్టింపబడుతుంది.

ఈ వర్తమానంలో మీ పట్ల మీరు ఎలాంటి అభిప్రాయాలు, నమ్మకాలు కలిగివుంటున్నారో వాటికనుగుణంగా మీ జీవితానుభవాలు వుంటున్నాయి.

అంతర్ ప్రపంచానికి (inner world = inner self) మరి బాహ్య ప్రపంచానికి మధ్య వారధిగా (bridge) వుంటూ మనోశక్తి నుండి (మీ సంకల్పాలను) భౌతిక వాస్తవాలుగా వాస్తవరూపం చెందిస్తుంది మెదడు (brain).

అంతర్ ప్రపంచం మల్టిడైమన్షనల్ వాస్తవం (multi dimensional reality) అయితే బాహ్య భౌతిక ప్రపంచం త్రీ డైమన్షనల్ వాస్తవం (three dimensional reality) అవుతుంది మరి ఈ రెండింటి మధ్య అనుసంధాన కర్తగా మెదడు వ్యవహరిస్తుంది.

చైతన్యశక్తి మీ సంకల్పాల వల్ల ఆలోచనలుగా మరి మెదడు ద్వారా

విద్యుదయస్కాంత + జీవరసాయనిక శక్తితో కూడిన తరంగాలుగా వెలువడి భౌతిక ప్రపంచంలోనికి ప్రవేశిస్తాయి. ఒక నిర్ధిష్ట ఫ్రీక్వెన్సీ గల శక్తి స్థాయివద్ద గల ఆ తరంగాలు భౌతిక జీవితానుభవాలుగాను మరి భౌతిక వస్తువులు గాను వాస్తవరూపం చెందుతాయి.

ఈ వర్తమానంలోని మీ ఆలోచనా తరంగాలు ఎప్పటికప్పుడు మీ జీవితంలో ప్రవేశించే భౌతిక జీవితానుభవాల సృష్టిని ప్రభావితం చేస్తుంటాయి. ఫలానా జీవితానుభవాలు 'వద్దు' అని మీరు సంకల్పించినపుడు తక్షణమే అవి నిష్క్రమిస్తాయి. మీ ఆకాంక్షలకు / సంకల్పాలకు అనుగుణంగా గల జీవితానుభవాలు మాత్రమే మీ జీవితంలో ప్రవేశిస్తాయి.

No matter what happens, no matter how much your life changes, one thing is certain; it is always Now, the present moment. You can never escape from the responsibility given to you in this present moment.

మీ జీవితంలో ఏమి జరుగుతుందీ లేదా మీ జీవితంలో ఏయే మార్పులు సంభవిస్తున్నాయి అనేవి ముఖ్యంకావు. ఈ వర్తమానంలో మీరు ఎలాంటి ఆలోచనా దృక్పథాన్ని కలిగివుంటున్నారనేది చాల ముఖ్యం. ఈ వర్తమానంలోని ఆలోచనలకనుగుణంగా మీ జీవితానుభవాలు మార్పు చెందుతుంటాయి.

ఈ వర్తమానంలో ఈ క్షణంలో మీ జీవితంలో ప్రవేశించిన బాధ్యతలను తప్పించుకోలేరు. వాటిని సమర్ధవంతంగా ఎదుర్కోగలమనే ధీమాతోనే ఆ బాధ్యతలను మీరు ఆకర్షించడం జరిగింది. వాటిని నేరవేర్చడానికి గల సర్వ కార్యదక్షతలూ మీలోనే ఈ క్షణంలోనే ఇమిడివున్నాయి.

వర్తమానంలోని ఈ క్షణమే పరమ పవిత్రమైనది. ఈ క్షణంలో మీ

మనోశక్తి నుండి అనేకానేక సంభావ్య కర్మలు (probable activities) ఉద్భవిస్తున్నాయి. వాటిలో మీరు తీవ్రంగా వాంఛించినవి భూమిమీద వాస్తవరూపం చెందుతాయి. మిగతావి ఇతర డైమన్షన్స్‌లో (వాటి శక్తిస్థాయిని బట్టి) వాస్తవరూపం చెందుతుంటాయి.

మీ లక్ష్యాలు / సంకల్పాలు భౌతికతలంలో (physical plane) వాస్తవరూపం చెందడానికి స్పష్టమైన వాంఛ (clear desire) మరి బలమైన నమ్మకవ్యవస్థ (strong belief system) తప్పనిసరి.

మీ లక్ష్యాలు / సంకల్పాలు ఎప్పుడు నెరవేరుతాయి? ఎలా నెరవేరుతాయి? అని ఆత్రుత + ఆందోళనతో ఎదురుచూడడం అనేది మీకు ఆధ్యాత్మిక జ్ఞానం సరియైన స్థాయిలో లేనపుడు జరుగుతుంది.

In the light of knowledge, you are free – ఆధ్యాత్మిక జ్ఞానం యొక్క వెలుగులో మీరు స్వేచ్ఛగా వుండగలుగుతారు.

Which you? which world? The questions are to be answered in the 'Now', as you understand it, through the realization that your power of action is in the present not in the past. Your only effective point of changing any aspect of your world lies in that miraculous instant connection of Spirit and Self through neurological impact. -

మీరెవరు? మీరు ఏ ప్రపంచానికి సంబంధించినవారు? ఈ ప్రశ్నలకు ఈ వర్తమానంలో ఈ క్షణంలోనే సమాధానాలు పొందవలసి వుంది. జీవితాన్ని మలుపు త్రిప్పేది ఈ వర్తమానమే గాని భూతకాలం ఎంత మాత్రమూ కాదు. ఈ అద్భుతమైన క్షణంలోనే మీ సంకల్పాలు / లక్ష్యాలు జీవశక్తి మరి ఆత్మశక్తితో సంయోగం చెంది మీ జీవితంలో మరి మీ ప్రపంచంలో మార్పులు కలుగజేసి

చైతన్యపరిణామాన్ని వేగవంతం చేస్తాయి. పర్యవసానంగా జీవరసాయనిక శక్తితో నాడీ వ్యవస్థను ప్రభావితం చేసి మెదడు ద్వారా ఆలోచనా తరంగాలను ఉద్గారం చేసి ఒక నిర్దిష్టస్థాయిలో జీవితానుభవాలను వాస్తవరూపం చెందిస్తాయి.

వర్తమానం అనే కేంద్రం ఆధారంగా జీవిత చక్రభ్రమణం కొనసాగుతుంటుంది.

The initiative must come from you, in the present - జీవితంలో ప్రవేశించే భౌతిక అనుభవాలను సమూలంగా మార్పు చెందించడానికి ఈ వర్తమానంలోనే, ఈ క్షణంలోనే మీరే చొరవ తీసుకోవాలి. మీ జీవితం పట్ల మీరే బాధ్యత వహించాలి. ఎవరి జీవితాన్ని వారే ఉద్ధరించుకోవాలి.

You will never be free until you disengage from the past and the future. So, allow life to flow as you find it 'Now' – భూతకాలాన్ని, భవిష్యత్తును అంటిపెట్టుకున్నంత కాలమూ మీరు స్వేచ్ఛగా జీవించలేరు. ఈ ప్రస్తుతంలో ప్రవహిస్తున్న జీవితాన్ని ఆస్వాదించగలిగినపుడే ఆనందంతో వుండగలుగుతారు.

ఈ క్షణంలోని మీ ఆలోచనలే భవిష్యత్తును ఎప్పటికప్పుడు పునర్నిర్మిస్తుంటాయి. భవిష్యత్తులో సంభవించే భౌతిక జీవితానుభవాల గురించి సంఘర్షణకు లోనుకాకండి. బంకమట్టితో మీ ఇష్టమొచ్చిన రీతిలో ఆకారాలను మార్చినంత సులభంగా భవిష్యత్తులో సంభవించే సంఘటనలను ఈ వర్తమానంలో మీరు వెలువడించే ఆలోచనలు + ఫీలింగ్స్ ద్వారా మలుపు త్రిప్పవచ్చు.

The circumstances of your life are an external manifestation of your thoughts and feelings. You learn from them, bless them for that and don't fight them - మీ ఆలోచనలు మరి ఫీలింగ్స్ యొక్క బాహ్యరూపాంతరాలే మీ జీవితంలో ఎదురయ్యే భౌతిక పరిస్థితులు మరి భౌతికానుభవాలు. వాటినుండి పాఠాలు నేర్చుకోండి. మరి ఆనందంతో ఆశీర్వదించి ఆస్వాదించండి. వాటిని అంగీకరించండి. అంతేగాని వాటితో పోరాడకండి. ప్రస్తుతమున్న పరిస్థితులతో పోరాడితే మీకు మిగిలేది మానసిక అశాంతి. ప్రస్తుతం మీ పరిస్థితులను అంగీకరిస్తూ ఊహాశక్తితో ఎలాంటి జీవితానుభవాలు కావాలో వాటిని సృష్టించుకోవడానికి కలలను ఆశ్రయించండి.

This is right at this moment and tomorrow it may change - ఈ క్షణానికి మీ జీవితానుభవం సరియైనదే. అది ఆధ్యాత్మిక పాఠాన్ని బోధించడానికి మీకు ఎదురయ్యింది. ఈ వర్తమానంలోని ఆలోచనలు + ఫీలింగ్స్ + ఎమోషన్స్ వల్ల రేపు ఎన్నో మార్పులు చోటు చేసుకోవచ్చు. రేపటిరోజున అద్భుతాలు జరగవచ్చు.

ఈ క్షణాన్ని ఆస్వాదించకుండా రేపటికోసం నిరీక్షించడం వల్ల మనశ్శాంతిని కోల్పోవడం జరుగుతుంది.

జీవితం యొక్క దిశ ఈ క్షణం వరకే కరెక్టు. మరోక్షణంలో మరో మలుపు తిరగవచ్చు. జీవితంలో ప్రతి మలుపూ అభివృద్ధి వైపే వుంటుంది.

Know and trust that all is well with you. Be satisfied where you are. Know and trust that all is well with the world. Don't express anger, fear, and frustration over the current state of societies and humanity – వర్తమానంలోని జీవితానుభవాలను సంపూర్ణంగా విశ్వసించి అంతా మీ మంచికే అనే భావనతో ఎరుకతో సంతృప్తికంగా జీవించడం నేర్చుకోండి. మీరు ఏ స్థితిలో వుంటున్నారో దానితో సంతృప్తి చెందినపుడు

ఆనందంతో వుండగలుగుతారు. మీ ఆలోచనలు + ఫీలింగ్స్ + ఎమోషన్స్‌తో భవిష్యత్ దానంతట అదే రూపుదిద్దుకుంటుంది.

ప్రస్తుతమున్న సామాజిక పరిస్థితుల పట్ల, మానవజాతి పట్ల భయానికి, ఆగ్రహానికి, నిరాశా నిస్పృహలకు లోనుకాకండి. మానవజాతి ఈ వర్తమానం వరకూ చైతన్య పరిణామం చెందిన దాంతో సంతృప్తిపడడం నేర్చుకోండి. మానవజాతి చైతన్య వికాసంలో ఒక చిన్న అంశమే మీ చైతన్య పరిణామం. అంతేకాకుండా భూమి + జీవజాతుల చైతన్య వికాసంలో ఒక చిన్న అంశం మీరు. అటువంటపుడు జీవజాతులను, సామాజిక పరిస్థితులను, మానవజాతిని ఆగ్రహంతో, భయంతో లేదా నిస్పృహతో ఎలా ట్రీట్ చేస్తారు?

మీ ఆలోచనలతో మానవజాతి చైతన్య పరిణామాన్ని ప్రభావితం చేయగల స్థితిలో మీరు ఉంటున్నపుడు సమాజం నుండి మీరు వేరుగా (seperate) వుంటున్నట్లు భావించడం సరియైన దృక్పథం కాదు. సమాజంలో అన్యాయం, విషాదం వున్నాయనడమూ సరియైన దృక్పథం కాదు.

ఆలోచనా తరంగాలు విద్యుదయస్కాంత శక్తిని కలిగివున్నాయి. ఈ శక్తితో మానవజాతి మరి జీవజాతుల సమస్తాన్ని ప్రభావితం చేయవచ్చు. మీ జీవితంలో చోటుచేసుకునే చైతన్య పరిణామ విస్తరణకు సృష్టి సమస్తమూ ప్రభావితం అవుతుంది.

ఈ వర్తమానంలో మీరు ఎలాంటి సంకల్పాలను, దృక్పథాలను, కలలను కలిగివుంటున్నారనేది ముఖ్యం!

భయం, ఆగ్రహం, నిస్పృహ అనేవి మీ మనస్సు + అహం + పరిమిత ఇంటెలిజెన్స్‌కు వుంటాయి గాని మీ అంతరంగంలో వుండవు. మీ అంతరంగంలో నిత్య శాశ్వతమైన చైతన్యశక్తి మాత్రమే వుంటుంది.

# 5. మరణానంతర జీవితం

మృత్యువు (death) సమీపించే తరుణంలో ఏమి జరుగుతుంది? భౌతిక జీవితానంతరం నేను ఎక్కడికి వెళతాను? మరణం తర్వాత నేను ఎవరిని? నేను ఇలాగే భావోద్వేగాలను కలిగి వుంటానా? మరణం తర్వాత స్వర్గానికి గాని లేదా నరకానికిగాని వెళతానా? ఈ భూమి నుండి నిష్క్రమించేటపుడు నాతోబాటు ఏమి తీసుకెళతాను?

మరణం తర్వాత నేను వెళ్ళే చోటు దగ్గర దేవతలుగాని లేదా పిశాచాలు గాని, లేదా నా శత్రువులు గాని లేదా నన్ను ప్రేమించే వారు గాని తారసపడతారా? ఇక్కడ ఇంతమంది ప్రియమైన కుటుంబసభ్యులను, ప్రియమైన బంధువులను, ఆప్తులను వదిలిపెట్టి మరణానంతరం వారితో సంభాషించగలుగుతానా? వారితో సంబంధం కొనసాగించగలనా? మరణం తర్వాత 'నేను' నేనుగానే వుంటానా? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు మిమ్మల్ని తొలిచేస్తుంటాయి.

మీరు ఎంతో ఉత్సుకతో ఆశిస్తున్న ప్రశ్నలకు నేను (SETH) సమాధానాలిస్తాను. ఇలాంటి ప్రశ్నలు మీకు అందరికీ ఎదురవుతున్నాయి.

అయితే ముందరగా మృత్యువు సమీపించేటపుడు చైతన్యశక్తి యొక్క మెకానిజమ్స్ ఎలా వుంటాయో వివరించి ఆ తర్వాత మరణానంతరం ఏమి జరుగుతుందో వివరిస్తాను.

జీవితం నిత్యమూ పురోగమిస్తూ ముందుకు సాగుతూనే వుంటుంది. నిత్యనదీ ప్రవాహం వలె, నిరంతర భూభ్రమణం వలె జీవితం నిరంతరమూ

ప్రవహిస్తుంటుంది. మరణానికి ముందు మరి మరణం తర్వాత మీ చైతన్యశక్తి + భావసంపద పరంగా మరణానికి ముందు ఎలా వుంటుందో, మరణం తర్వాత కూడ అలాగే వుంటూ పురోగమిస్తుంటుంది.

మరణం అనేది జీవితాన్ని విభజించే బిందువు కాదు. కరెంటు బల్బులో (electric bulb) విద్యుత్ సరాఫరాను ఆపుట మరి మళ్ళీ పంపుట (switch off and on) చేసినపుడు బల్బు వెలుగుట మళ్ళీ ఆరిపోవుట జరుగుతుంది. కరెంట్ స్విచ్‌ని అనేకసార్లు ఆపుట మళ్ళీ వేయుట (switch off and on for several times) చేసినపుడు బల్బు అనేకసార్లు వెలుతురు కోల్పోవుట మరి తిరిగి వెలుతురును పొందుట మాదిరిగానే దేహంలో చైతన్యశక్తి కొంత సమయం దేహంలో వుంటూ మరికొంత సమయం దేహాన్ని వదిలి వేరే డైమన్షన్‌లో వుంటూ ఒక లయబద్ధంగా (rhythm) జీవశక్తి చైతన్య పరిణామాన్ని చెందుతుంటుంది.

ఉచ్ఛ్వాస నిశ్వాసలు ఏరీతిలో లయబద్ధంగా ప్రాణశక్తిని మరి జీవశక్తిని ఉత్తేజితం చేస్తూ వుంటాయో అదే మాదిరిగా చైతన్యశక్తి కూడ ఒక క్రమమైన లయతో దేహంనుండి వెలుపలికి మరియు వెలుపలి నుండి లోనికి నిరంతర ప్రవాహాన్ని కొనసాగిస్తుంటుంది.

శ్వాస తీసుకున్నపుడు దేహం ప్రాణశక్తిని కలిగి వుంటుంది. మరి శ్వాసను వదిలినపుడు (నిశ్వాస) కూడ దేహం ప్రాణశక్తిని కలిగివుంటుంది. జీవశక్తి ప్రక్రియలను శ్వాస నిశ్వాసలు ఏవిధంగా నడిపిస్తుంటాయో, ఆత్మశక్తి యొక్క చైతన్యశక్తి కూడ వెలుపలి నుండి లోపలికి మరియు లోపలినుండి వెలుపలికి ప్రవహించడం ద్వారా నడుస్తుంటుంది.

దేహంలో ప్రతిక్షణమూ జీవకణాలు (cells) మృతి చెందుతుంటాయి. వాటి స్థానంలో మళ్ళీ క్రొత్త జీవకణాలు పుడుతుంటాయి. ఆ విధంగా దేహం నిరంతరమూ మార్పులకు లోనవుతూ వుంటుంది.

జీవితం నిరంతరమూ పురోగమిస్తూనే వుంటుంది. తిరోగమనం అనేది జీవిత ప్రవాహంలో ఉండనే వుండదు. ఖనిజ లవణాలు, ఏకకణ జీవులు, క్రిమి కీటకాలు, వృక్షాలు, జంతువులు ... ఇలా ఒక దశ తర్వాత మరో దశకు జన్మలు తీసుకుంటూ చైతన్య పరిణామ పురోగతి పొందుతూ మానవ జన్మ తీసుకోవడం జరుగుతుంటుంది. మానవ జన్మ పొందిన తర్వాత మళ్ళీ జంతువులుగానో, లేదా వృక్షాలుగానో జన్మలు తీసుకోవడం జరగదు.

ఒకసారి మానవజాతి చైతన్యశక్తి స్థాయిలో జన్మ తీసుకున్న తర్వాత అదే (చైతన్యశక్తి) స్థాయిలో మానవుడిగా జన్మ పరంపరలు సమాంతర లోకాలు (parallel worlds) లేదా ప్రత్యామ్నాయ లోకాలు (alternate worlds), సంభావ్యతా లోకాలు (probable worlds) ప్రయాణించి అక్కడ జన్మ పరంపరలు కొనసాగించడం జరుగుతుంటుంది. మరణం (మృత్యువు) తర్వాత భూమికంటే ఏమాత్రము తక్కువ కాని లోకాలలోనికి ప్రయాణించడమో లేదా అంతకంటే ఉన్నత లోకాలలోనికి ప్రయాణించడమో జరిగి జన్మలు తీసుకోవడం కూడ జరుగుతుంది.

మరణం తర్వాత స్వర్గానికి (heaven) వెళతానా లేదా నరకానికి (hell) వెళతానా? అని మీకు సందేహం తలెత్తుతుంటుంది. ఈ విశ్వంలో ఎక్కడా నరకలోకాలు అంటూ ఏవీ వుండవు. ఒక్కొక్కలోకం ఒక్కొక్క చైతన్యశక్తి స్థాయిలో వుంటుంది. ఈ విశ్వంలో కోటానుకోట్ల లోకాలు వివిధ చైతన్యశక్తి స్థాయిలలో వుంటాయి. ఆయా లోకాలలో జన్మలు తీసుకునే జీవాత్మలు అక్కడగల చైతన్యశక్తి స్థాయికి అనుగుణంగా దేహాలను ధరిస్తాయి.

భూమి మీదగల జీవరాశుల దేహాలలోని ధాతువులు ఒక విధంగానూ, మరోలోకంలోని జీవరాశుల దేహాలలోని ధాతువులు మరోరకంగానూ వుంటాయి. ఇతరలోకంలోని జీవరాశుల దేహనిర్మాణాలు మరి భూమి మీద

జీవరాశుల దేహాలకు ఏమాత్రం పోల్చడానికి వీలులేదు. ఆయాలోకాలలోని చైతన్యశక్తికి అనుగుణంగా మరి అక్కడ గల జీవధాతువులకు అనుగుణంగా జీవాత్మల దేహాలు వుంటాయి.

మరణం తర్వాత భూమి స్థాయి లేదా అంతకంటే ఉన్నతస్థాయి గల లోకాలకు వెళ్ళడం జరుగుతుంది కాని అంతకంటే అధమస్థాయి లోకాలకు (తక్కువ చైతన్యశక్తి స్థాయి గల లోకాలు) వెళ్ళడం జరగదు.

వాస్తవానికి ఈ విశ్వసృష్టిలో అధమలోకాలు మరి ఉన్నతలోకాలు అనేవి వుండవు. ఈ మహామూల ప్రకృతిలో ప్రతిలోకమూ గొప్పదే. లోకాల మధ్య చైతన్యశక్తి స్థాయిలో అంతరాలు (variations) వుండవచ్చు గాని ప్రతిలోకంలోనూ ఆధ్యాత్మిక పాఠాలు (spiritual lessons) నేర్చుకుంటూ జీవిత ప్రవాహాన్ని పురోగతి చెందించుకుంటూ వుండాల్సిందే.

మీ విద్యా విధానంలో ఒకటవ తరగతి (first class) నుండి 10వ తరగతి (tenth class) ఆ తర్వాత కాలేజి విద్య అలా ఒకదాని తర్వాత మరొకటి ఎంత ప్రాముఖ్యాన్ని కలిగి వుంటుందో అదే మాదిరిగా లోకాలలోని జీవాత్మల చైతన్యశక్తి స్థాయిలు అలాంటి ప్రాముఖ్యాన్ని కలిగివుంటాయి. ఒకటవ తరగతి ప్రవేశించకుండా డైరెక్టుగా (directly) కాలేజిలోనికి ఎలా ప్రవేశించలేరో అదే మాదిరిగా వివిధ లోకాలలో జన్మపరంపరలను కొనసాగిస్తూ జీవిత ప్రవాహాన్ని అనంతకాలం కొనసాగించడం జరుగుతుంది.

మరి మల్టిడైమన్షనల్ ఆత్మ (multi dimensional soul) అనే కాన్సెప్ట్ (concept) విషయానికి వస్తే – జీవాత్మగా జన్మ తీసుకున్న ఆత్మశకలం ఒకటవతరగతి నుండి డైరెక్టుగా కాలేజిలోనికి దూకిన మాదిరిగా ఒక నిర్దిష్ట స్థాయిగల చైతన్యశక్తిగల లోకం నుండి అనేక స్థాయిలను అధిగమించి డైరెక్టుగా ఒకానొక ఉన్నత చైతన్యశక్తి స్థాయిగల లోకానికి ప్రయాణించి అక్కడ జన్మ

పరంపరలను కొనసాగించవచ్చు. ఈ కాన్సెప్టును ముందు ముందు మీకు తెలియజేయబడుతుంది.

ఫలానా నిర్ధిష్ట బిందువు, నిర్ధిష్టరేఖ లేదా నిర్ధిష్ట విభజన వద్ద మృత్యువు (మరణం = చావు) సంభవిస్తుందీ అని నిర్వచించడానికి వీలులేదు. ఒక మిణుగురు పురుగు (fire fly) వెలుగును వెదజల్లుతూ మళ్ళీ ఆపివేస్తున్న మాదిరిగా దేహంలోని చైతన్యశక్తి వెలుపలినుండి లోపలికి మరి లోపలినుండి వెలుపలికి నిరంతరాయంగా ప్రవహిస్తూనే వుంటుంది.

ఉచ్ఛ్వాస నిశ్వాసల మాదిరిగా లేదా మిణుగురు పురుగు వెలుగునిచ్చే మాదిరిగా దేహంలోని చైతన్యశక్తి ఒక లయలో (rhythm) అటూ ఇటూ (లోపలికి – వెలుపలికి) ప్రవహిస్తూనే వుంటుంది కాబట్టి మీరు భూమి మీద జీవిస్తున్నంత కాలమూ స్వల్ప వ్యవధితో కూడ మరణాలను పొందుతూనే వుంటారు. చైతన్యశక్తి దేహంలోనికి ప్రవేశించినపుడు జీవిస్తున్నట్లు, చైతన్యశక్తి వెలుపలికి వెళ్ళినపుడు మరణించినట్లు (ఉచ్ఛ్వాస నిశ్వాసల వలె) పరిగణిస్తే జీవితకాలమంతా జీవం మరి చావుల మధ్య కొట్టుమిట్టాడుతున్నట్లు ఎంచబడుతుంది. ఒక క్షణం జీవిస్తే మరుసటి క్షణం మరణిస్తున్నారు.

ఆత్మ యొక్క చైతన్యశక్తి ఈ మాదిరిగా లోపలికి వెలుపలికి ప్రవహిస్తున్నంత కాలమూ మీ దేహం చావు బ్రతుకుల మధ్య లోలకం (pendulum) వలె లేదా స్ప్రింగు (spring) యొక్క కంపనాలు (vibrations) లేదా విద్యుదయస్కాంత తరంగం పాజిటివ్ మరి నెగెటివ్ ప్రకంపనాలను (positive and negative cycles) పొందుతున్న మాదిరిగా జీవిత ప్రవాహం చావు బ్రతుకుల మధ్య ఊగిసలాడుతుంటుంది.

మీ జీవితకాలంలో ఒక లయబద్ధమైన పునర్జీవనం మరి పునర్బ్రతుకు అనే చక్రము (wheel of rebirth and reliving) మీలో లెక్కపెట్టలేనన్ని సార్లు (లేదా అనేకానేక సార్లు) సంభవిస్తుంటుంది.

మీ భౌతిక దేహంలో కూడ క్షణక్షణానికి జీవకణాలు చనిపోతూ వాటి స్థానంలో కొత్త జీవకణాలు పుట్టుకొస్తుంటాయి. మృతి చెందిన జీవకణాలు వాటి చైతన్యశక్తిని తమ వెంట తీసుకెళుతుంటాయి. కాని మీ దేహానికి సంబంధించినంత వరకు ఆత్మ యొక్క చైతన్యశక్తి తన ఉనికిని నిరంతరమూ కాపాడుకుంటూ పరిణామం చెందుతుంటుంది.

మిణుగురు పురుగు వెలుగును ప్రసరిస్తూ ఆపివేస్తూ ఏవిధంగా తన ఉనికిని కొనసాగిస్తుందో ఆ మాదిరిగానే చైతన్యశక్తి అటూ ఇటూ ప్రవహించినప్పటికీ ఆత్మశకలం (మీ ఆత్మ) తన దేహం యొక్క స్వరూపాన్ని నిలబెట్టుకుంటూ పరిణామం చెందుతుంటుంది.

మిణుగురు పురుగు వెలుతురు ఆపినపుడు అది స్వల్ప కాలవ్యవధిలో చనిపోయినట్లు మరి మీరు శ్వాసను వదిలినపుడు స్వల్ప వ్యవధిలో చనిపోయినట్లు ఎంచబడుతుంది. ఈ విధంగా స్వల్ప వ్యవధి గల చావు బ్రతుకుల మధ్య ఈ జీవితం ప్రవహిస్తుంటుంది. స్వల్ప వ్యవధి గల చావును ఆత్మిక చావు అని, స్వల్ప వ్యవధి గల బ్రతుకును ఆత్మిక బ్రతుకు అని మీరు పేరు పెట్టవచ్చు. ఆత్మిక చావులు మరి ఆత్మిక బ్రతుకుల మధ్య మీ జీవితం వూగిసలాడుతుంటుంది.

ఈ ఆత్మిక చావులు మరి ఆత్మిక బ్రతుకులు నిరంతరమూ కొనసాగుతున్న మాదిరిగా మీ దేహపు చైతన్యశక్తి లోపలికి వెలుపలికి ప్రవహిస్తున్న విషయాన్ని మీ బాహ్య ఇంద్రియాలు పసిగట్టలేవు. మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) కూడ పసిగట్టజాలదు. ఈ ఆత్మిక చావులు మరి ఆత్మిక బ్రతుకులు భౌతికంగా మీరిచ్చే నిర్వచనాలకు అందవు. మీరు నిరంతరాయంగా జీవిస్తున్నట్లుగానే అనిపిస్తుంటుంది గాని ఆత్మిక చావులు మరి ఆత్మిక బ్రతుకులు మీ ఆలోచనలకు అందనిరీతిలో కొనసాగుతుంటాయి.

విద్యుదయస్కాంత తరంగాల మాదిరిగా చైతన్యశక్తి యొక్క ప్రకంపనాలు దేహం నుండి లోపలికి వెలుపలికి ఏర్పడుతుంటాయి. వాటిని మీరు ఎరుకతో అంతరేంద్రియాల ద్వారా పసిగట్టవచ్చు.

ఒక క్షణం చావుతోనూ, మరో క్షణం బ్రతుకుతోను ఇలా చైతన్యశక్తి దోబూచులాడుతుంటుంది. ఒక క్షణంలో చైతన్యశక్తి దేహంలో వుంటుంది మరో క్షణంలో చైతన్యశక్తి వేరే తలం (dimension) లోనికి ప్రవహిస్తుంటుంది. దేహంలో జీవశక్తి మరి ప్రాణశక్తి యొక్క కొనసాగింపు చైతన్యశక్తి యొక్క ప్రకంపనల మధ్య వూగిసలాడుతుంటుంది.

ఈ క్షణంలో ప్రాణం (బ్రతుకు) మరో క్షణంలో చావు అని చెప్పడం జరిగింది కాని వాస్తవానికి ఒక క్షణంలో కొన్ని వేల సార్లు బహుశా కొన్ని లక్షల సార్లు ఈ చైతన్యశక్తి లోపలికి వెలుపలికి ప్రవహించడం జరుగుతుంది. కొన్ని లక్షల సార్లు అనడం కంటే కొన్ని కోట్లసార్లు అనడం సబబే! ఈ ప్రకంపనలను భౌతిక శాస్త్రం (physics) భాషలో చెప్పాలంటే – ఎలక్ట్రాను (electron) ప్రకంపనలతో పోల్చవచ్చు.

ఎలక్ట్రాను గమనాన్ని (electron motion) మరి ఎలక్ట్రాను ప్రకంపనాలను (vibrations of electrons) మీ శాస్త్ర పరికరాలు (scientific instruments) పసిగట్టలేవు. కాని ఎలక్ట్రాను తన ఉనికిని కలిగివుంటూ నిరంతర చైతన్యపరిణామం చెందుతుంటుంది. పరమాణువులోని (atom) ఎలక్ట్రానులు (electrons) ఏవిధంగా ప్రకంపిస్తుంటాయో ఆ మాదిరిగా చైతన్యశక్తి ప్రకంపిస్తుంటుంది.

చైతన్యశక్తి యొక్క ప్రకంపనాలను పోల్చడానికి భౌతిక ప్రపంచంలో (physical world) కొన్ని ఉదాహరణలు తీసుకోవడం జరిగింది. కాని వాస్తవంగా చైతన్యశక్తి ప్రకంపనాలను పోల్చడానికి భౌతిక ప్రపంచంలో భాష చాలదు.

పరమాణువులు (atoms) మరి అణువులు (molecules) ఒక క్షణ కాలములో అనేకసార్లు చస్తూ తిరిగి మళ్ళీ జీవిస్తూ వుంటాయి. పరమాణువులు మరి అణువులు ఒక క్షణకాలంలోనే అనేకసార్లు చేతనంతోను, అనేకసార్లు అచేతనంతోనూ వుంటాయి. ఒకసారి చేతనంలో ఆ తర్వాత వెంటనే ఆచేతనంలో వుండడం జరుగుతుంటుంది. ఈ చేతన మరి అచేతన స్థితులు ఒక క్షణంలో లక్షలసార్లు బహుశా కోట్లసార్లు వుంటాయి.

దేహమంతా పరమాణువులు మరి అణువులు ఆవరించి వుంటాయి. (రసాయనిక బంధం (chemical bond) ద్వారా కొన్ని పరమాణువులు కలిసి వుండడాన్ని అణువు (atom) అంటారు. దేహంలోని అణువులు మరి పరమాణువులు క్షణకాలంలో ఎన్నోసార్లు చేతన + అచేతనా స్థితులను పొందుతుంటాయి. దేహం మొత్తమూ ఆవరించి వున్న చైతన్యశక్తి ఈ మాదిరిగానే లోపలికి మరి వెలుపలికి చేతనా + అచేతనా స్థితులను పొందుతూ ప్రవాహాన్ని కొనసాగిస్తుంటుంది.

ఈ విశ్వం లేదా ఈ మహామూల చైతన్యశక్తి లేదా బ్రహ్మాండం ఈ విధంగానే ప్రకంపిస్తుంటుంది. ఈ విశ్వసృష్టి సమస్తమూ పరమాణువులు మరి అణువుల మయమయివుంది. ఇవి ఒక క్రమబద్ధమైన లయలో (a regular rhythm) చేతనా + అచేతనా స్థితులను పొందుతూ చైతన్య పరిణామం చెందుతూ పురోగమిస్తుంటుంది. (ఒకసారి మీ ఉచ్ఛ్వాస నిశ్వాసలను కొన్ని నిముషాల పాటు... గంటపాటు గమనిస్తుండండి. చేతన + అచేతన స్థితుల గురించి కొంత ఎరుక కలుగుతుంది. ఇలా ప్రతిరోజూ కనీసం ఒక గంట సమయం మీ శ్వాసనిశ్వాసలను గమనిస్తుండండి. ఒకానొక రోజు ఈ విశ్వసృష్టి యొక్క చేతనా + అచేతనా స్థితులను పసిగట్టగల ఎరుకను సంప్రాప్తించుకో గలుగుతారు)

ఈ మహామూల ప్రకృతిలో అన్ని జీవాత్మలూ తమ చైతన్యశక్తిలో దేహం లోపలికి – వెలుపలికి ప్రకంపనలు పొందుతూ చైతన్య పరిణామంతో పురోభివృద్ధి చెందుతుంటాయి. ఈ మహా ప్రకృతిలో కోటానుకోట్ల వైవిధ్యాలు ఇమిడి వుంటాయి. ఈ వైవిధ్యాలన్నీ కలిపి... వెరసి మహాప్రకృతి యొక్క జీవ ప్రక్రియలుగా పరిగణింపబడతాయి.

మానవ చైతన్యశక్తి ఆత్మశక్తికి సంబంధించినది. అంతేగాని దేహంలోని జీవకణాలు మృతి చెందినపుడు మానవ చైతన్యశక్తి క్షీణించడంగాని లేదా ప్రభావితం కావడం గాని సంభవించదు. మానవ చైతన్యశక్తి దేహంలోని భౌతిక పదార్థం (physical matter) పై ఆధారపడదు. భౌతిక పదార్థం (లేదా మాంస పిండం) అనేది మానవ చైతన్యశక్తిపై ఆధారపడుతుంది గాని, మానవ చైతన్యశక్తి మాంస పిండంపై ఆధారపడదు.

దేహాన్ని సృష్టించేది ఆత్మేగాని ఆత్మను దేహం సృష్టించదు.

ఆత్మకు సంబంధించిన చైతన్యశక్తి మరణం ద్వారా దేహాన్ని వదిలి పెట్టినపుడు దేహంలోని పరమాణువులు + అణువుల చైతన్యశక్తి వాటిలోనే ఇమిడివుంటుంది. ఆత్మయొక్క చైతన్యశక్తి మాత్రమే దేహంనుండి నిష్క్రమిస్తుంది.

మానవ చైతన్యశక్తి లేదా ఆత్మయొక్క చైతన్యశక్తి (consciousness of the soul or human consciousness) అనేది దేహం యొక్క కణజాలం లోని చైతన్యశక్తి పై ఆధారపడి వుండదు. ఈ రెండూ వేరు వేరుగా వుంటాయిగాని భూమి మీద జీవిత ప్రవాహం వుంటున్నంత కాలమూ పరస్పర సహకారంతో పరిణామం చెందుతుంటాయి.

దేహం నుండి ఆత్మయొక్క చైతన్యశక్తి వదిలివెళ్ళినపుడు మృతశరీరంలోని పరమాణువులు మరి అణువుల (atoms and molecules) చైతన్యశక్తి

వాటిలోనే ఇమిడివుంటుంది.

భూతలం మీద జీవిస్తున్నంత కాలమూ మీ మదిలో దేహానికి ఒక రూపం మరి ఆకారాన్ని ఊహించుకుంటూ వుండడం వల్ల మీలో చాలమంది 'నేను' అంటే దేహం మాత్రమేనని భ్రమపడుతుంటారు. మీలోని 'దేహి' (ఆత్మ)ని గుర్తించడానికి బాహ్యేంద్రియాలు ఉపయోగపడవు.

దేహంలోని కణాలు క్షణ క్షణమూ మృతిచెందుతూ వాటిస్థానంలో క్రొత్త కణాలు పుడుతుంటాయి. ఒక సంవత్సరం క్రితం వుండే జీవకణాలు ఈ వర్తమానంలో మీ దేహంలో వుండే అవకాశమే లేదు. అంతెందుకు గత క్షణంలోని జీవకణాలు ఈ క్షణంలో వుండవు. దేహంలోని జీవకణాలు మృతి చెందుతూ వాటిస్థానంలో క్రొత్త జీవకణాలు పుడుతున్న విషయం మీ స్మృతిలోనికి రావు.

సంవత్సరం క్రితం వున్న (మీ) కంటిపాప ఈక్షణంలో లేదు. ఇపుడు క్రొత్త కంటిపాపతో ఈ ప్రపంచాన్ని వీక్షించడం జరుగుతుంది. మరి సంవత్సరం క్రితం కంటిపాపలోని జీవకణాలు మృతిచెందినపుడు ఇపుడు క్రొత్త జీవకణాలను కలిగినటువంటి కంటిపాప ఆత్మయొక్క చైతన్యశక్తి ద్వారా స్మృతిని కలిగివుంటుంది.

ఆత్మిక మరణాలు, ఆత్మిక జీవితాలు (బ్రతుకులు) చాల స్వల్పమైన సూక్ష్మమైన కాలవ్యవధిని కలిగివుంటాయి. ఒక క్షణకాలంలో లక్షలు... బహుశా కోట్లసార్లు ఆత్మిక మరణాలు మరి ఆత్మిక జీవితాలు సంభవిస్తున్నాయని ఇదివరకే చెప్పడం జరిగింది.

ఆత్మిక మరణం అంటే ఆత్మయొక్క చైతన్యశక్తి దేహాన్ని వదిలి వేరే డైమన్షన్ గల తలంలోకి (other dimensional plane) వెళ్ళిరావడమే. శ్వాస దేహం వెలుపలికి వచ్చిన మాదిరిగానే దీనిని భావించవచ్చు.

**ఆత్మిక మరణం మరి ఆత్మిక బ్రతుకు (జీవం) అనేవి సూక్ష్మకాల వ్యవధి నుండి (micro time interval) నుండి దీర్ఘ కాల వ్యవధి (long time interval) లోనికి మారినపుడు (మీ భౌతిక ప్రపంచ పరిభాషలో చెప్పాలంటే) 'మరణం', లేదా 'మృత్యువు', లేదా 'చావు' సంభవిస్తుంది. మరణం అనేది ఆత్మయొక్క చైతన్యశక్తి ఇంకొక డైమన్షన్‌లోనికి బదలాయించడం ద్వారా సంభవిస్తుంది.**

**ఆత్మిక మరణం మరి ఆత్మిక జీవం యొక్క కాలవ్యవధులు సూక్ష్మ స్థాయి నుండి దీర్ఘస్థాయిలోనికి మారడం ద్వారా భౌతిక ప్రపంచంలోని దేహం నుండి ఆత్మ చైతన్యశక్తి విడిపోవడమే 'మరణం' అంటే.**

సూక్ష్మకాల వ్యవధులతో కూడిన లయ (rhythm) కాస్త దీర్ఘకాల వ్యవధులతో కూడిన లయ (rhythm) గా మారుతుంది. ఆ స్థితిలో ఆత్మకు భౌతిక దేహానికి సంబంధించిన స్మృతి ఉండదు. మెల్లమెల్లగా దేహం యొక్క భ్రాంతినుండి బయటపడడం జరుగుతుంది. మాంసపిండం (=దేహంలోని పదార్థం) గురించి ఏమాత్రం బంధనాలు వుండవు.

ఆ స్థితిలో యాక్సిడెంట్స్ (accidents) లేదా ఇతర కారణాల ద్వారా ఏర్పడే నొప్పులు లేదా బాధలు స్మృతిలోనికి రావు. ఆత్మిక మరణం మరి ఆత్మిక జీవం (బ్రతుకు) సూక్ష్మ కాల వ్యవధి నుండి స్థూలకాల వ్యవధి (దీర్ఘకాల వ్యవధి) లోనికి మారుతున్నప్పుడు దేహాన్ని పూర్తిగా మరచిపోతున్నప్పుడు, స్మృతి పూర్తిగా తొలగిపోతున్నపుడు (దేహానికి తగిలిన) గాయాలు లేదా నొప్పులు ఇంకెక్కడ గుర్తుంటాయి? అవి గుర్తుండే ప్రశ్నే లేదు.

ఆత్మ యొక్క చైతన్యశక్తి భూతలం మీదగల దేహం నుండి నిష్క్రమించిన వెంటనే వేరే డైమన్షన్‌లోనికి వెళ్ళి అక్కడ ఎలాంటి దేహాన్ని లేదా ఎలాంటి రూపాన్ని లేదా ఎలాంటి ఆకృతి పొందుతుంది? అని మీకు చాల ఉత్సుకత వుంటుంది. ప్రాక్టికల్‌గా (practically) చెప్పాలంటే దీనికి సమాధానం చెప్పడం కష్టమే.

మరణం తర్వాత ఆత్మయొక్క చైతన్యశక్తి ఎలాంటి రూపం (లేదా దేహం) పొందుతుంది? అనేది ఈ తలంలో మరి జన్మపరంపరల నుండి పొందిన జ్ఞానం + భావసంపద (సంస్కారాలు) + చైతన్యపరిణామ పురోగతి పైన ఆధారపడి వుంటుంది.

భౌతికతలంలో (భూమిమీద) మీ భావాలు + ఆలోచనలు + ఆకాంక్షలు + నమ్మకాలకు అనుగుణంగా మీ వాస్తవాన్ని సృష్టించుకుంటుంటారు. దైనందిక జీవితంలోని అన్ని సవాళ్ళు, జీవితానుభవాలు మీ భావాలకు అనుగుణంగానే వుంటాయి. (యద్భావం తద్భవతి). అదేమాదిరిగా దేహాన్ని వదిలిపెట్టి మరో డైమన్షన్ గల తలంలోనికి ప్రవేశిస్తున్నపుడు ఇక్కడ ఏర్పరుచుకున్న భావాలు + జ్ఞానం + చైతన్య పరిణామం పురోభివృద్ధికి అనుగుణంగా అక్కడ పరిస్థితులు సృష్టింపబడతాయి.

ఆత్మ యొక్క చైతన్యశక్తి దేహం నుండి నిష్క్రమించడం ఒక్కొక్కరికి ఒక్కొక్క విధంగా వుంటుంది. కొంతమందిలో వెంటనే నిష్క్రమించవచ్చు. మరి కొంత మందిలో చాల మెల్లగా నిష్క్రమించవచ్చు.

చాల సందర్భాలలో వృద్ధాప్యంలో వున్న ఎంతో మందికి మృత్యువు సమీపించే కొన్ని రోజులు ముందరే (చాలమందికి కొన్ని నెలల ముందరే) ఆత్మ యొక్క చైతన్యశక్తిలో కొంతభాగం వేరే డైమన్షనల్ తలం (other dimensional plane) బదలాయించడం (shifting) జరుగుతుంది. వారికి

మృత్యువు కొన్ని రోజులలో లేదా కొన్ని నెలల్లో సమీపించబోతున్నదని (వారి) అంతర్ బోధకు (intuition) తెలుస్తుంటుంది. ఈ ఆత్మయొక్క చైతన్యశక్తిలోని కొంతభాగం ఇతర డైమన్షనల్ తలంలోనికి వెళ్ళినపుడు, మృత్యుభయం వున్నవాళ్ళు కోమా (Coma) = విస్మృతి, అపస్మారక స్థితి) లోనికి జారుకుంటారు. ఆ స్థితిలో (కోమా స్థితిలో) దేహంలోని జీవక్రియలు సవ్యంగానే కొనసాగుతుంటాయి. కాని మృత్యుభయం వల్ల భయభ్రాంతులకు లోనవడం మరి భౌతిక వ్యామోహం చాల తీవ్రంగా వుండడం వల్ల అపస్మారక స్థితి (Coma) ఆవహిస్తుంది. వీరికి ఆత్మ యొక్క చైతన్యశక్తి వేరే తలంలోనికి (other dimensional plane) ప్రవేశించినదని అంతర్ బోధ ద్వారా కొంచెం ఎరుకలోనికి రావడం వల్ల భయాందోళనలకు లోనవుతారు. కోమాలోనికి జారుకున్నవారికి వారి ఆత్మచైతన్యశక్తిలోని కొంతభాగం మాత్రమే వేరే (ఇతర) తలంలోనికి ప్రవేశించివుంటుంది.

కోమా స్థితిలో వున్న వ్యక్తికి టెలిపతి (telepathy) ద్వారా సందేశం ఇచ్చి (లేదా వారు మృత్యుభయం నుండి తొలగినపుడు) సాధారణ స్పృహలోనికి తీసుకురావచ్చు. మృత్యువు అనేది మనిషి తన ఇష్టపూర్వకంగా ఆహ్వానిస్తే వస్తుంది. అంటే ఆత్మశకలం తన చైతన్యశక్తి వేరే డైమన్షనల్ తలంలోనికి తన ఇష్టపూర్వకంగా పంపదలుచుకున్నపుడే మృత్యువు సంభవిస్తుంది. ఈ సత్యాన్ని కోమా (coma)లో వున్న వ్యక్తికి టెలిపతి ద్వారా తెలియజెప్పడం ద్వారా అతనిని తిరిగి (మృత్యువును తప్పించి) భౌతిక జీవితంలోనికి తీసుకురావచ్చు. భౌతిక జీవితంలోనికి మళ్ళీ తిరిగి రావడమా? లేదా మృత్యువును పొందడమా? అనేది కోమాలో వున్న ఆ వ్యక్తి ఇష్టంపైన ఆధారపడివుంటుంది. మీ భాషలో చెప్పాలంటే కోమాస్థితినుండి అటు వెళ్ళిపోవడమా? లేదా ఇటు తిరిగిరావడమా? అనేది అతని ఇష్టం.

కోమాస్థితిలో ఆత్మయొక్క చైతన్యశక్తి (consciousness of the soul) కొంతభాగం మాత్రమే వేరే (ఇతర) డైమన్షనల్ తలంలోనికి వెళ్ళి వుంటుంది. భయభ్రాంతులకు లోనవడం వల్ల మనిషి ఆ స్థితిలోనికి చేరుకుంటాడు. ఈ (కోమా) స్థితి కొన్ని క్షణాలనుండి కొన్ని నెలలపాటు, కొన్ని సంవత్సరాలపాటు కూడ కంటిన్యూ (continue) అవుతుంటుంది.

భూమి మీద మీ జీవితకాలంలో సంప్రాప్తించుకున్న జ్ఞానం + భావసంపద + చైతన్యపరిణామం అనుసారంగా మరణం తర్వాత కూడ (ఇతర డైమన్షనల్ తలాలలో) క్రొత్త జీవితానుభవాలు ఎదురవుతుంటాయి.

జ్ఞానాభివృద్ధి లేకపోవడం వల్లనూ, మీ మతాలు, మీ విద్యావ్యవస్థ, మీ సంఘం ఇచ్చే బుద్ధి... ఇంకా అనేక మార్గాల ద్వారా మీరు పొందిన నమ్మకాల వల్ల మరణం తర్వాత స్వర్గం, నరకం అనేవి వుంటాయని విశ్వసిస్తూ వుంటారు. జీవితం అనేది చీకటి వెలుగుల మధ్య, మంచి చెడుల మధ్య, పాప-పుణ్యాల మధ్య వూగిసలాడుతూ కొనసాగుతుంటుందని, పుణ్యం చేస్తే స్వర్గానికి, పాపం చేస్తే నరకానికి వెళ్ళడం జరుగుతుందని మీకు ఇదివరకే బోధింపబడి వుంటుంది. ఈ పరిమిత జ్ఞానం వల్ల (limited knowledge) మీకు మరణం తర్వాత కూడ అయోమయం (confusion) ఏర్పడుతుంది.

మరణం తర్వాత పైలోకాలలో (లేదా ఇతర లోకాలలో) భూత ప్రేత పిశాచాలు వుంటాయని, దెయ్యాలు మిమ్ములను వేధిస్తాయని మీ మతాలు బోధించాయి. మరణం తర్వాత దుష్ట శక్తులు లేదా ప్రేతాత్మలు మిమ్మల్ని వేధిస్తాయని మరి మీ అభివృద్ధిని అవి కుంటుపరుస్తాయని, మీకు అనేకానేక ఆటంకాలను కలుగజేసి మిమ్ములను భయభ్రాంతులకు గురిచేస్తాయని... ఇలా మిథ్యాజ్ఞానం (pseudo knowledge) మతాల ద్వారా మీకు బోధింపబడి వుంటుంది.

**నేను (సేత్) ఇదివరకే ఎన్నోసార్లు చెప్పాను. మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. భూమి మీద లేదా మరే లోకంలోనైనా ఏ డైమన్షన్ తలంలోనైనా, ఎక్కడ వున్నా, ఏ కాలమాన పరిస్థితులలో వున్నా సరే- మీ వాస్తవాన్ని మీరే సృష్టించుకుంటున్నారు. ఇది అఖండ సత్యం!**

మరణం తర్వాత నరకం అనేది ఎదురవుతుందని మీరు బలమైన నమ్మకాల ద్వారా విశ్వసిస్తున్నట్లయితే అలాంటి పరిస్థితులనే (మరణం తర్వాత) పొందడం జరుగుతుంది.

దెయ్యాలు, భూత ప్రేత పిశాచాలు, దుష్టశక్తులు వెంటాడి వేధించి పీక్కు తింటాయని మీరు నమ్మకాలను ఏర్పరుచుకున్నట్లయితే అలాంటి పరస్థితులే సృష్టింపబడి అనుభవాలను పొందుతారు.

అంతా మంచే జరుగుతుంది, సవ్యంగానే వుంటుంది. జీవితం మరింత పురోగమించి చైతన్యపరిణామం చెందుతుంది, ఇతర డైమన్షన్ తలాలలో అద్భుతమైన అనుభవాలు ఎదురవుతాయని మీరు విశ్వసించినపుడు అలాంటి అనుభవాలే ఎదురవుతాయి.

ఈ విశ్వసృష్టిలో వుంటున్నది ఒకేపదార్థం. అదే మహామూల చైతన్యం (All That Is = బ్రహ్మపదార్థం). సృష్టి సమస్తమూ మంచి పదార్థమే వుంటుంది గాని చెడు పదార్థం అనేది వుండదు. సృష్టి సమస్తమూ జీవాత్మల మయమే! సృష్టి సమస్తమూ చైతన్యశక్తి మయమే!

దెయ్యాలు, భూతాలు, ప్రేతాలు, పిశాచాలు అనేవి పరిమిత జ్ఞానం, పరిమిత నమ్మకాల ద్వారా మీ మనోశక్తిచేత కల్పించబడుతున్నాయి. భూత ప్రేత పిశాచాలు అనేవి ఈ సృష్టిలో ఎక్కడా వుండవు. దుష్టశక్తులు లేదా

నీచమైన శక్తులు అనేవి ఈ మహావిశ్వంలో ఎక్కడాలేవు.

చైతన్య పరిణామం అనేది ముమ్ముందుకే పురోగమిస్తుందిగాని తిరోగమనం చెందడం అనేది వుండదు. భూతప్రేత పిశాచాలు అనేవి మీ నమ్మకాల ద్వారా సృష్టింపబడుతుంటాయి. మీరు ఏవి కోరుకుంటే అవి సృష్టించబడతాయి.

అదే మాదిరిగా ఉన్నతలోకాలు, అధోలోకాలు అనే విభజన వుండదు. ఒక్కొక్కలోకం ఒక్కొక్క ఫ్రీక్వెన్సీ స్థాయిలోగల (frequency level) చైతన్యశక్తి రేంజిలో (the range of consciousness) వుంటూ ముందుకు పురోగమిస్తుంటుంది.

భూమి ఒక విశేషలోకమని, చాల చాల ప్రత్యేక లోకమని ఇంతకు మించిన లోకం మరెక్కడా వుండదని శుష్కంగా నమ్ముతుంటారు. ఈ విశ్వసృష్టిలో ప్రతి లోకమూ విశేషమైనదే, చాల చాల ప్రత్యేకమైనదే. ప్రతి లోకమూ ఎంతో ప్రాముఖ్యమైనదేననే విషయాన్ని మీరు తెలుసుకోవాలి.

మరణం తర్వాత మీరు ప్రయాణం చేసే లోకాలు అన్నీ విశేషమైనవే; అన్నీ కూడ వేటికవి ప్రత్యేకమైనవే. మీ చైతన్యశక్తి యొక్క రేంజికి (range of your consciousness) అనుగుణంగా దాని కంటే కొంత ఉన్నతమైన లోకాన్ని (ఉన్నత చైతన్యశక్తి గల లోకం) ఎంచుకోవడం జరుగుతుంది. భూత ప్రేత పిశాచాలు, నెగెటివ్ శక్తులు (negative energies) అనేవి లేవు. కాని మీరు వాటి పట్ల నమ్మకాలను కలిగి వుంటున్నపుడు అలాంటి వాటినే సృష్టించుకుని అందులో ఇరుక్కుంటారు.

**ఇక్కడ ఒక చక్కటి ఉదాహరణ చెబుతాను: వెలుగు అనేది మంచికి, పాజిటివ్‌కి (positive), పుణ్యానికి, దైవత్వానికి ప్రతీక అని (మీ పరిభాషలో చెప్పాలంటే) నమ్ముతున్నారు. అలాగే చీకటి**

**అనేది చెడుకు,నెగెటివ్‌కి (negative), పాపానికి, భూత ప్రేత పిశాచాలకు ప్రతీక అని (మీరు) నమ్ముతున్నారు.**

**మరి వెలుగు సృష్టికర్త (creator) కాంతి (light) అయితే చీకటి సృష్టికర్త వేరే ఏదో వుండాలి గదా! వెలుగు సృష్టికర్త కాంతి. చీకటి సృష్టికర్త అంటూ ఏదీ (లేదా ఎవరూ) ఈ విశ్వంలో లేనే లేదు.**

కాంతి వుంటే వెలుతురు (వెలుగు) వుంటుంది. కాంతి లేకపోతే చీకటి వుంటుంది. అదే మాదిరిగా జ్ఞాన విస్తరణ ఎంతెంతగా వుంటుందో అంతంతగా స్పష్టతతో మంచి కన్పిస్తుంటుంది. జ్ఞానం లేకపోవడమే అంధకారం అని పిలువబడుతుంది.

జ్ఞానం విస్తారంగా వుంటూ దాని ప్రకాశం ఎంత ఎక్కువగా వుంటే అంతే విస్తారంగా (ఇతర డైమన్షనల్ లోకాలలో) అద్భుతమైన అనుభవాలు సృష్టింపబడుతాయి. జ్ఞానం యొక్క పరిధి (range of knowledge) చాల స్వల్పంగా వుంటున్న వారు భూత ప్రేత పిశాచాలు మరి దుష్టశక్తులు వుంటాయని విశ్వసించడం జరుగుతుంది.

భూత ప్రేత పిశాచాలను, దుష్టశక్తులను సృష్టించే వాడెవడూ ఈ విశ్వంలో లేడు.

మీ అభిప్రాయాలకు, నమ్మకాలకు, ఆకాంక్షలకు అనుగుణంగానే (మరణం తర్వాత) అక్కడి సూక్ష్మలోకాలలో పరిస్థితులు ఎదురవుతుంటాయి. మరణం తర్వాత మీరు చేసిన కర్మల తాలూకు పాపాలకు శిక్షగా అగ్ని గుండంలో త్రోసివేయబడతామని మీరు భావిస్తుంటే అలాంటి పరిస్థితులనే ఎదుర్కొంటారు. మరణం తర్వాత ఉన్నత లోకాలు లేక స్వర్గాల వంటి లోకాలకు

ప్రయాణిస్తామని మీరు విశ్వసిస్తూంటే అలాంటి లోకాలకు వెళ్ళి అక్కడ ఆధ్యాత్మిక పాఠాలు నేర్చుకోవడం జరుగుతుంది. స్వప్నంలో మాదిరిగా మీకు అనుభవాలు ఎదురవుతుంటాయి.

కాని అక్కడి సూక్ష్మలోకాలలో ఎదురయ్యే అనుభవాలన్నీ మీ యొక్క చిత్తభ్రమలకు అనుగుణంగానే సంభవిస్తుంటాయి. దెయ్యాలు, భూతాలు, పిశాచాలు, ప్రేతాలు లేదా దుష్టశక్తులు మిమ్ములను వేధిస్తాయని మీ చిత్తభ్రమల వల్ల నమ్ముతుంటారు కాబట్టి అలాంటి వాటిచేత మీరు బాధింపబడతారు. అవన్నీ చిత్తభ్రమలు అనే ఎరుక కలిగినట్లయితే భయాందోళనలన్నీ పటాపంచలవుతాయి. కాని ఈ చిత్త భ్రాంతులు తాత్కాలికమైనవే. ఎక్కువ కాలం ఈ చిత్తభ్రమల వల్ల బాధింపబడడం అనేది జరగదు. జ్ఞానోదయం (enlightenment) కల్గిన ఆత్మలు తప్ప మిగతా అన్నీ ఆత్మలూ ఎంతో కొంత మేరకు ఈ చిత్తభ్రమలకు లోనవడం జరుగుతుంటుంది.

**మరణం తర్వాత ఎదురయ్యే సూక్ష్మలోకాలలో స్వర్గమూ వుండదు; నరకమూ వుండదు. భూమికి తత్సమానమైన లేదా అంతకంటే ఎక్కువ చైతన్యశక్తి గల సూక్ష్మలోకాలు వుంటాయి.**

ఆత్మశక్తి యొక్క చైతన్యశక్తి నిరంతరమూ తన శక్తి సామర్థ్యాలను విస్తృతపరచుకోవడానికి పరిణామం చెందుతూనే వుంటుంది. చైతన్యశక్తి స్థిరంగా వుండదు. వాయువుల ప్రవాహాల మాదిరిగా పరివర్తనం చెందుతుంటుంది.

మరణం తర్వాత మీ యొక్క చిత్తభ్రమల వల్ల ఏర్పడే స్వర్గము లేదా నరకం ఎంతో కాలం నిలబడదు. అక్కడ సూక్ష్మలోకాలలో (మరణించిన) వెంటనే గైడెన్స్ (guidance) ఇవ్వడానికి ఆధ్యాత్మిక ప్రబోధకులు (spiritual teachers) వుంటారు. భౌతిక దేహాన్ని ఆత్మ యొక్క చైతన్యశక్తి సంపూర్తిగా

వదిలిపెట్టిన తర్వాత కూడ తాను మరణించినట్లు (కొంత మందికి) ఎరుక వుండదు. భౌతిక తలంలో మీకు మరణం సంభవించిందీ అని ఆధ్యాత్మిక ప్రబోధకులు చేప్పే వరకూ మీకు ఆ స్మృతి వుండదు.

మరణం తర్వాత మిమ్ములను ఒంటరిగా వదిలివేయడం జరగదు. (మరణం తర్వాత) ఆత్మ సూక్ష్మలోకాలలోనికి ప్రవేశించినపుడు తికమక పరిస్థితులను ఎదుర్కొనడం జరుగుతుంది. (చాల మందికి భూమి మీద చనిపోయినామనే స్మృతి (ఎరుక) వుండదు. ఆ పరిస్థితుల నుండి మిమ్ములను (మరణం తర్వాత) బయటపడవేయడానికి ఆధ్యాత్మిక ప్రబోధకులు (గురువులు) మీకు సహకరిస్తారు. మిమ్ములను ఎంతో సాదరాభిమానాలతో గౌరవిస్తారు; మిమ్ములను అన్ని విధాలుగా అర్థం చేసుకుంటారు. మీకు కల్గిన తికమక పరిస్థితుల నుండి చిత్తభ్రాంతుల నుండి బయటపడేందుకు సరియైన రీతిలో గైడెన్స్ అందిస్తారు.

ఆత్మ అనేది మహామూల చైతన్యం (All That Is =God=బ్రహ్మ పదార్థం) నుండి వెలువడిన ఒకానొక శకలం. అగ్ని గుండంను మహామూల చైతన్యంతో పోల్చితే దాని నుండి వెలువడిన ఒకానొక నిప్పురవ్వను ఆత్మగా పోల్చవచ్చు.

మీరు (మరణం తర్వాత) సూక్ష్మలోకంలో ఒక భౌతిక రూపాన్ని తీసుకోవడం జరుగుతుంది. భూమి మీద మీరు వదిలి పెట్టిన దేహం యొక్క రూపానికి మరి సూక్ష్మలోకంలో మీరు పొందిన భౌతిక రూపానికి గల వ్యత్యాసం (అంతరం) మీకు స్పష్టంగా తెలుస్తుంది.

మీకు దేహభ్రాంతి ఎక్కువగా వుంటున్నపుడు మరణం తర్వాత కూడ అదే దేహం యొక్క రూపానికి అంటిపెట్టుకుని వుంటారు. మరణం ద్వారా భూమి మీద గల దేహాన్ని వదిలి పెట్టేశారనే విషయాన్ని మీ గైడ్స్ (guiding masters) తెలియజేస్తారు.

మీకు గైడెన్స్ ఇచ్చే మాస్టర్స్‌గా (guiding masters) ఇతర డైమన్షన్స్‌కు చెందిన వారు మరి భూమికి సంబంధించిన వారు కూడ వుంటారు. భూమి మీద ఆధ్యాత్మికంగా కొంత మేరకు పరిణితి చెందిన వారు స్వప్నావస్థలలో సూక్ష్మశరీర ప్రయాణం చేసి గైడెన్స్ (guidance) ఇవ్వడం చేస్తుంటారు. భూమి మీద నుండి (మరణంతో) నిష్క్రమించిన వారికి సూక్ష్మలోకాలలోని మాస్టర్స్‌తో బాటు (భూమి మీద నుండి వచ్చిన) వారు కూడ గైడెన్స్ ఇవ్వడం జరుగుతుంది.

భూమి మీద ఆధ్యాత్మిక పరిణితి (ఎక్కువగా) పొందిన చాల మంది సూక్ష్మ శరీరయానం ద్వారా చాల అధ్యయనం చేసి వుండడం వల్ల వారికి మృత్యువు ద్వారా సూక్ష్మలోకాలు చేరిన ఆత్మలకు గైడెన్స్ ఇవ్వడం చాల చక్కగా తెలుసు.

ఆ గైడింగ్ మాస్టర్స్ (guiding masters) మీకు క్రొత్త వాళ్ళే అయినప్పటికీ మీకు తెలిసిన వాళ్ళ రూపంలో మీకు పరిచయం అవుతారు.

మరణానంతరం సూక్ష్మలోకాలలో ఎదురయ్యే అనుభవాలన్నీ ప్రతిరోజూ మీరు స్వప్నావస్థలలో పొందిన అనుభవాల మాదిరిగానే వుంటాయి. కాని స్వప్నావస్థలలో మీరు సూక్ష్మశరీరయానం ద్వారా పొందిన అనుభవాలు మీ స్మృతిలోనికి రాకపోవడం వల్ల మరణానంతర అనుభవాలు మీకు క్రొత్తవిగా అనిపిస్తాయి.

స్వప్నావస్థలలో సూక్ష్మశరీరయానంలో పొందే అనుభవాలను గనుక మీకు గుర్తుంచుకోగలిగినపుడు, వాటిని కాన్షియస్‌మైండ్ పరిధిలో చక్కగా స్మృతిలోనికి తెచ్చుకోగలిగినపుడు మరణం (మృత్యువు) అంటే భయాందోళనలకు గురి కావడం జరగదు. స్వప్నావస్థలలో సూక్ష్మశరీరయాన అనుభవాలను గుర్తుంచుకోవడం ఇతోధికంగా సాధన చేయవలసి వుంది.

(కాన్షియస్‌మైండ్, సబ్‌కాన్షియస్‌మైండ్, అహం (లేదా అహంకారం), ఇతర పదాలకు సంబంధించిన అర్థాలను వివరంగా 'మైండ్ పవర్' (సేత్ విజ్ఞానం గ్రంథంలో చదువగలరు) .

మరణం తర్వాత ఎలాంటి అనుభవాలు ఎదురవుతాయో (మీ) స్వప్నావస్థలలో ముందుగానే మీ ఎరుకలోనికి తెచ్చుకోవడం వల్ల ఎంతో ఉపయోగముంటుంది.

స్వప్నావస్థలలో పొందే సూక్ష్మశరీరానుభూతులు మరి మరణం తర్వాత పొందే అనుభూతులు రెండూ కూడ ఎంతో జ్ఞానంతో బాటు ఆనందాన్ని కూడ పంచి పెడతాయి. అయితే ముందరగా పరిమిత జ్ఞానం మరి మృత్యుభయం వల్ల ఏర్పడిన చిత్త భ్రాంతుల నుండి బయటపడే స్థాయిలో మీ చైతన్యశక్తి వుండాలి.

సూక్ష్మలోకాలలో (స్వప్నావస్థలలో మరి మరణాంతరం) మీ జ్ఞాన విస్తరణకు అవధులుండవు. అక్కడ విస్తారమైన స్వేచ్ఛ వుంటుంది. భౌతిక ప్రపంచానికి సంబంధించిన నియమాలు అక్కడ వర్తించవు. సూక్ష్మలోకాలలో చైతన్య పరిణామానికి వర్తించే నియమాలు ఎంతో సరళత్వాన్ని కలిగివుంటాయి. చైతన్య పరిణామం + జ్ఞాన విస్తరణకు సూక్ష్మలోకాలలో భౌతిక తలం (physical plane=the earth) కంటే కూడ ఎక్కువగా స్వేచ్ఛ మరి అవకాశాలు వుంటాయి.

భూమి నుండి నిష్క్రమించిన తర్వాత (మరణం పొందిన తర్వాత) సూక్ష్మలోకాలలో విశ్రాంతి తీసుకోవడం జరగదు. మీరు (మీ ఆత్మ) విశ్రాంతి కావాలని తీవ్రంగా వాంఛిస్తే విశ్రాంతిని పొందుతున్నట్లుగా అనుభూతులు పొందడం జరుగుతుంది. మరణానికి ముందూ మరి మరణం తర్వాత కూడ జీవితం నిత్యమూ పురోగమిస్తుంటుంది. జీవిత ప్రవాహం ఎప్పటికీ ఆగే ప్రక్రియ కాదు.

భూమి మీద మరణం తర్వాత సూక్ష్మలోకాలలో ఇలా అన్ని చోట్లా మీ చైతన్యశక్తి నిత్య పరిణామం చెందుతూ పురోభివృద్ధి చెందుతుంటుంది. మరణం తర్వాత సూక్ష్మలోకాలలో మీ శక్తి సామర్థ్యాలను మరింతగా వినియోగించవలసి వుంది. అంతే గాకుండా గత జన్మలలో వదిలి పెట్టిన సవాళ్ళకు (challenges) సంబంధించిన విషయాలను కూడ అధ్యయనం చేయాల్సి వుంటుంది. మరోవిధంగా చెప్పాలంటే భూమి మీద కంటే సూక్ష్మలోకాలలో (మరణం తర్వాత) అపారమైన అనుభవాలను + జ్ఞానాన్ని + చైతన్య పరిణామాన్ని పొందడం జరుగుతుంది.

మరణం ముందూ మరి మరణాంతర జీవితం తర్వాత కూడ మీ నమ్మకాల ఆధారంగా ఆయా తలాలలో (planes) పరిస్థితులు ఎదురవు తుంటాయి. స్వప్నావస్థలలోని సూక్ష్మశరీరయానాలు + వాటి తాలూకు అనుభవాలు గుర్తుంచుకోలేని వారికి (మరణం తర్వాత) సూక్ష్మలోకాలలోని పరిస్థితులు అన్నీ చాల క్రొత్తగా, కొంతమందికి థ్రిల్లింగ్ గాను మరి కొంత మందికి గందరగోళంగాను అన్పిస్తాయి.

**దేహం నుండి వెలుపలికి మరి లోపలికి చైతన్యశక్తి యొక్క రాకపోకల లయ సూక్ష్మాతి సూక్ష్మమైన కాల వ్యవధులనుండి దీర్ఘమైన కాల వ్యవధులలోనికి మీరు జాగృదావస్థలో వుంటున్నపుడు (స్వప్నావస్థలలో కాకుండా) సంభవిస్తే దానిని 'మరణం' లేదా 'మృత్యువు' (death) (మీ పరిభాషలో) అని పిలవడం జరుగుతుంది. అంటే చైతన్యశక్తి లేదా ఇతర డైమన్షన్ (other dimension) గల లోకంలోకి దీర్ఘ కాలవ్యవధి గల లయ (rhythm of long time interval) లోనికి బదలాయించడానినే 'మరణం'గా (death)పిలవబడుతుంది.**

'మరణం' సంభవించే సమయంలో చైతన్యశక్తి ఇతర డైమన్షనల్ లోకంలోనికి (మరణం) ద్వారా బదలాయింపు (జరిగే) మాదిరిగానే మీరు స్వప్నావస్థలలో కూడ (సూక్ష్మ కాలవ్యవధులతో కూడిన లయతో) జరుగుతుంటుంది.

**స్వప్నావస్థలలో (నిదురిస్తున్నపుడు) కూడ అనేక సార్లు చైతన్యశక్తి యొక్క లయ దీర్ఘ కాలవ్యవధులతో కూడిన బదలాయింపును (shifting) కలిగి వుంటుంది. కాని అదే బదలాయింపు జాగృదావస్థలో సంభవిస్తే అది 'మరణం'గా (దేహాన్ని విడిచి పెట్టడం) సంభవిస్తుంది.**

జాగృదావస్థలో సూక్ష్మాతి సూక్ష్మమైన కాలవ్యవధులతో కూడిన లయను (చైతన్యశక్తి దేహం నుండి లోపలికి మరి వెలుపలికి రాకపోకలు) మీ కాన్షియస్‌మైండ్ పసిగట్టే స్థితిలో వుండదు. దీర్ఘ కాలవ్యవధి గల లయను జాగృదావస్థలో పసిగట్టినపుడు అది మరణంగా సంభవించిందని మీ కాన్షియస్‌మైండ్ ఎరుకలోనికి వస్తుంది.

అతి సూక్ష్మాతి సూక్ష్మమైన కాలవ్యవధులతో కూడిన లయను ఎంతో ఆధ్యాత్మిక శక్తి వుంటే తప్ప పసిగట్టలేరు. మరణం తర్వాత సూక్ష్మలోకాలలో ఎదురయ్యే అనుభవాలన్నింటినీ మీరు ఇది వరకే స్వప్నావస్థలలో సూక్ష్మశరీరయానం ద్వారా గుర్తుంచుకోగలిగి వున్నట్లయితే ఎటువంటి భయాందోళనలకు గురికానవసరం లేదు. మరణం అనేది ఒక ఆహ్లాదకరమైన ఆనందకరమైన అనుభవమనే విషయం (స్వప్నావస్థలలోని సూక్ష్మ శరీరయానాన్ని గుర్తుంచుకోగల్గినపుడు) అపుడు మీ అవగాహనకు వస్తుంది.

మరణం సంభవించిన వెంటనే గత జన్మలలోని లేదా (ఈ జన్మలో) ఇప్పటికే గతించిన స్నేహితులు మరి బంధువులు మీకు అక్కడ (సూక్ష్మ లోకాలలో) స్వాగతం చెప్పడమో (లేదా) చెప్పకపోవడమో తటస్థిస్తుంది. అన్నింటి మాదిరిగానే ఇది కూడ (స్వాగతం) మీ వ్యక్తిగత ఇష్టాయిష్టాల పైన ఆధారపడివుంటుంది.

ఈ మధ్యనే (మీ జీవిత కాలంలోనే) చనిపోయిన వారి కంటే గత జన్మలలోని బంధువులు స్నేహితులు మీ స్మృతిలోనికి వస్తుంటారు. వాళ్ళు మీకు స్వాగతం చెప్తారని ఉవ్విళ్ళూరుతుంటారు. మీ ఇచ్ఛానుసారమే వాళ్ళు మీకు స్వాగతం చెబుతారు.

ఇప్పటికే మరణించి సూక్ష్మలోకాలలోనికి ప్రవేశించిన బంధువులు / స్నేహితులు మీ ఆలోచనా తరంగాలను పసిగట్టి వాటికనుగుణంగా మీకు సహాయ సహకారాలు అందిస్తారు. మీరు మరి వారు ఒకరి భావనలు+ ఆలోచనలను పరస్పరం టెలిపతీ (telepathy) ద్వారా తెలుసుకోవడం జరుగుతుంది. మీలోని భావాలు / ఆలోచనలు మరి వారిలోని భావాలు / ఆలోచనలు టెలిపతీ ద్వారా తెలుస్తుండడంతో కపటత్వంతో నటించడానికి వీలుపడదు. సూక్ష్మ లోకాలలో ఎదురుచూస్తున్న మీ స్నేహితులు బంధువులు ఎంతో (భూమి మీద జీవితంలో కంటే కూడ) పరిణితి చెంది వుంటారు; విశాల దృక్పథం అలవడి వుంటుంది.

భూమి మీద మీ జీవితకాలంలో తల్లిదండ్రుల పట్ల, బంధువుల పట్ల సరియైన ఆదరాభిమానాలు ఇవ్వకపోయి వున్నప్పటికీ వారు వాటిని ఏమాత్రం ఎంచకుండా ఎంతో సాదరంగా మిమ్ములను ఆహ్వానిస్తారు. మీకు కావలసిన గైడెన్స్‌ను ఇవ్వడానికి సంసిద్ధులుగా వుంటారు.

చైతన్యశక్తి (మీలో) తక్కువ స్థాయిలో వుంటున్నపుడు అహం (ego లేదా అహంకారం) పరిధిలో మీకు రాగద్వేషాలు అధికంగా వుంటుంటాయి. (భూమి మీద) అత్యధిక చైతన్యశక్తిని (మీరు) కలిగి వుంటున్నట్లయితే సకల జీవజాతుల పట్ల+సకల మానవజాతి పట్ల గౌరవం మరి షరతులు లేని ప్రేమను (unconditional love) కురిపిస్తారు.

అల్పమైన చైతన్యశక్తి స్థాయిలో నిరాశాకర దృక్పథం (negative thinking) తో కూడిన గుణాలు (మిమ్ములను) ఆవహిస్తాయి; మరి వినాశకర ధోరణి (destructive nature) కూడ ఎక్కువగా వుంటుంది.

భూమిపైన మీ జీవితకాలంలో ఏర్పరచున్న అభిప్రాయాలు, భావనలు లేదా నమ్మకాలు ఎంత పరిమితమైనవో ఎంతటి అపరిపక్వమైనవో సూక్ష్మలోకాలలో తెలుసుకుని ఆశ్చర్యానికి లోనవుతుంటారు; రాగ ద్వేషాలు అనేవి అర్థం పర్థం లేనివిగా (అపుడు) తెలుస్తుంటుంది.

అలాగని సూక్ష్మలోకాలలోనికి మీరు ప్రవేశించేటపుడే అపారమైన జ్ఞానంతో వుండడం జరగదు. భూమి మీద మీరు సంప్రాప్తించుకున్న జ్ఞానం + భావసంపద + చైతన్యపరిణామానికి పొడిగింపుగా మాత్రమే అక్కడ (సూక్ష్మ లోకాలలో) జీవితానుభవాలను పొందుతూ ముందుకు పురోగమిస్తూ వుంటారు. కాకపోతే భూమికంటే ఎక్కువగా స్వేచ్ఛవుంటుంది మరి ఒకరి ఆలోచనలు / భావాలను మరొకరు టెలిపతీ (telepathy) ద్వారా సంగ్రహించే వీలుంటుంది. భూమి మీద కంటే అక్కడ మెరుగైన అవకాశాలు మీకు అందుబాటులో వుంటాయి.

మీరు మరణిస్తే (లేదా ఏ మనిషి మరణించినా) భూమికంటే కూడ ఎంతో కొంత మెరుగైన అవకాశాలు గల సూక్ష్మలోకాలలోనికి ప్రయాణిస్తారే గాని అధోలోకాలు లేదా నీచ లోకాలు (మీ మతాలు చెప్పినట్లుగా) అంటూ ఏవీ వుండవు.

మీ జీవిత కాలమంతా (భూమి మీద) మీరు ద్వేషించిన మీ శత్రువు మీ ప్రేమాభిమానాలను ఆకాంక్షిస్తుంటాడు. మీ శత్రువుకు మీరు ద్వేషించిన విషయం స్మృతిలోనికి వచ్చినప్పటికీ ఎంతో మానసిక వికాసంతో, మానసిక పరిణితితో మిమ్ములను ప్రేమిస్తాడు మరి మీ నుండి ప్రేమాభిమానాలను ఆశిస్తూ (మీకు) సహాయ సహకారాలు అందించడానికి సంసిద్ధంగా వుంటాడు.

సూక్ష్మలోకాలలో అందరి ఆలోచనలు / భావాలు టెలిపతీ ద్వారా తెలుస్తుంటాయి. కనుక పగ, ప్రతీకారాలు, ద్వేషాలు ఇంకా ఇతర నెగెటివ్ గుణాలను అధిగమించడానికి అక్కడ కూడ (సూక్ష్మలోకాలలో) సాధన చేయవలసి వుంటుంది. ఇక్కడ (భూమి మీద) మాదిరిగానే ఆత్మచైతన్య పురోభివృద్ధి, మీ శక్తి సామర్థ్యాలను ప్రకటితం చేసుకోవడం, జ్ఞాన విస్తరణలను మీ సంకల్పశక్తి + ఇచ్ఛాశక్తి ద్వారా సమృద్ధి పరచుకోవలసి వుంటుంది. ఏలోకంలోనైనా సరే కృషి పట్టుదల, దీక్ష అనేవి తప్పనిసరి!

(మరణం తర్వాత) సూక్ష్మలోకాలలో టెలిపతీ ద్వారా ఒకరి భావాలను మరొకరు ఎంతో స్పష్టంగా గ్రహించగలరు కనుక పరస్పరం ఓపెన్ మైండ్‌తో (open mind) సహాయ సహకారాలు అందుకోవడం జరుగుతుంది. అలాగని మీ ఎమోషన్స్ (emotions = భావావేశాలు, భావోద్వేగాలు), ఫీలింగ్స్, ఉద్దేశ్యాలను అగౌరపరచడమో, లేదా కించపరచడమో (ఎవరూ) చేయరు.

సూక్ష్మలోకాలలోనికి ప్రవేశించిన తర్వాత (అంటే మరణం తర్వాత) అక్కడకు ఎందుకు రావలసి వచ్చిందీ, భూమి మీద జీవితకాలంలో ఆలోచనలు + భావావేశాలు (ఎమోషన్స్) ఏవిధంగా మిమ్ములను మరి ఇతర జీవజాతులను ప్రభావితం చేశాయో మీకు అవగతం అయిన తర్వాత అక్కడ (సూక్ష్మ లోకాలలో) ఇంకా చైతన్య పరిణామాన్ని పొందవలసి వుందనే ఎరుక కలుగుతుంది. మీరు ఒక దేహానికి మాత్రమే పరిమితం కాలేదు, ఇంకా అనేకానేక దేహాలలో (లక్షలాది దేహాలతో... కోట్లాది దేహాలతో) వుంటూ

చైతన్య పరిణామం చెందడం సంభవిస్తుందని మీకు ఎరుక కలిగి ఆ తర్వాత (సూక్ష్మలోకాలలో) ఆధ్యాత్మిక పాఠాలను నేర్చుకోవడం మరి దానిని వేగవంతం చేయడం చేస్తారు.

మీరు ఏకదిశలో పరిణామం (evolution) చెందుతున్న ఆత్మ కాదు, అనేకానేక దిశాతలాల్లో (multi dimensional plane) వ్యాపించి పరిణామం చెందుతూన్న ఆత్మ అని మీ ఎరుకలోనికి మెల్లమెల్లగా రావడం జరుగుతుంది. మీరు మల్టిడైమన్షనల్ ఆత్మ అని ఎరుకలోనికి తెచ్చుకోవడానికి అక్కడ (సూక్ష్మ లోకాలలో) ఎంతో సాధన చేయవలసి వుంటుంది.

భూతలం (the earth plane) మీదనే కాకుండా ఇతరలోకాలలో ఇతర తలాల్లో కూడ జీవితం నిరంతరమూ ప్రవహిస్తూనే వుంటుందని, జీవితానికి (ప్రతి తలంలోనూ) ఒక లక్ష్యం మరి ఒక పరమార్థం వుంటుందని మీకు (ఆ సూక్ష్మలోకంలో) ఎరుక కలిగినపుడు ఇక నిత్య జాగరూకతతో మీ చైతన్యశక్తిని మరింత పురోభివృద్ధి చెందించుకోవడానికి పూనుకుంటారు. ఈ సృష్టిలో ఎన్నో లోకాలున్నాయి; ఆత్మ చైతన్య పరిణామానికి అనంతానంత అవకాశాలున్నాయని గ్రహించడం జరుగుతుంది. జీవిత ప్రవాహాన్ని మరింత పురోగమింపజేయడానికి (మరణం తర్వాత కూడ జీవితం కొనసాగుతుందీ మరి ఆత్మశక్తికి పరిమితులు లేవు మరి ప్రతి లోకంలోనూ జీవితానికి ఒక పరమార్థం ఇమిడి వుందీ అని తెలిసిన తర్వాత) పూనుకుంటారు.

సూక్ష్మలోకాలలో చైతన్యశక్తి పరిణామ గతి, మరి మల్టి డైమన్షనల్ ఆత్మ, గత జన్మల స్మృతి, సమాంతర ఆత్మలు + సంభావ్యత ఆత్మలు + ప్రత్యామ్నాయ ఆత్మలు, మరి ఇతర లోకాల గురించి (కొంత మేరకు) అవగాహన మరియు అర్థం అయిన తరువాత తీసుకొనబోయే జన్మ (rebirth) + ఎంచుకోబోయే లోకం (selecting the world) గురించి ప్రణాళికలు వేయడం జరుగుతుంది.

మళ్ళీ భూమి మీద జన్మ తీసుకోవడానికి నిర్ణయం తీసుకోవడమో, లేదా ఇక్కడకు (మళ్ళీ జన్మ తీసుకోనే ముందర) రావడానికి ముందర విశ్వసృష్టిలోని ఒకానొక లోకంలో జన్మను కొనసాగించి ఆ తర్వాత భూమి మీద జన్మ తీసుకోవడమో (సాధారణంగా) జరుగుతుంటుంది. సూక్ష్మలోకాలలో మీరు పొందిన జ్ఞానం ఇక్కడ (భూమి మీద) జన్మ తీసుకున్న తర్వాత మీ కాన్షియస్ మైండ్ స్మృతిలోనికి రాదు. ఎంతో ఆధ్యాత్మిక శక్తి వున్నవారికి మాత్రమే సూక్ష్మలోకాలలోని అనుభవాలు (జన్మ తీసుకునే ముందర పొందినవి) వారి కాన్షియస్ మైండ్ స్మృతిలోనికి వస్తాయి.

సూక్ష్మలోకాలలో ఆధ్యాత్మిక పాఠాలు బోధింపబడతాయి. ఇతర లోకాల గురించి, ఆత్మ యొక్క మల్టిడైమన్షనల్ తత్వం గురించి, చైతన్య పరిణామ పురోభవృద్ధికి గల అపారమైన అవకాశాల గురించి బోధింపబడినప్పటికీ – ప్రగతి, జ్ఞానవిస్తరణ అనేది మీ సంకల్పశక్తి + ఇచ్ఛాశక్తిపై ఆధారపడి వుంటుంది. అక్కడ (సూక్ష్మలోకాలలో) కొంత కాలం జీవితానుభవాలు పొంది చైతన్యపరిణామం (కొంత మేరకు) పొందిన తర్వాత భూలోకం, లేదా తత్సమాన రేంజిలో (range) చైతన్యశక్తి గల సమాంతరలోకాలు, లేదా ప్రత్యామ్నాయ లోకాలలో జన్మ తీసుకోవడం జరుగుతుంది.

❁ ❁ ❁

భూమి మీద మరణం (death) సంభవించినపుడు మీ చైతన్యశక్తి (ఆత్మకు సంబంధించినది) దేహం నుండి సంపూర్తిగా తొలగిపోతుంది. ఇంతకు ముందే చెప్పినట్లు ఈ (ఆత్మ యొక్క) చైతన్యశక్తి సూక్ష్మలోకంలోనికి ప్రయాణిస్తుంది. కాని దేహంలోని పరమాణువులు+ అణువులు మరియు ఇతర అవయవాల చైతన్యశక్తి మాత్రం ఇక్కడే (దేహంలోని పదార్థంలో) మిగిలి వుంటుంది.

భూమి మీద పొందిన అనుభవాలను గత జన్మలలో పొందిన అనుభవాలను క్షుణ్ణంగా అవగాహనకు తెచ్చుకుని అందులోనుండి ఏయే విధంగా నేర్చుకోవాల్సి వుందో పరిశీలించడం జరుగుతుంది.

కాన్షియస్ మైండ్ (conscious mind) పరిధిలో వుండే మానవ ఇంటెలిజెన్స్ (human intelligence) మరి అంతర్ బోధ లేక సహజావ బోధన (intuition) రెండూ ఒకదానితో ఒకటి సమాంతరంగా సమన్వయపరచుకుని అంతర్‌శక్తి నుండి సందేశాలు (messages) పొందగలిగే సామర్థ్యాన్ని మీరు (భూమి మీద జీవితకాలంలో) వినియోగించి వుంటే మరణానంతరం సూక్ష్మలోకాలలో చక్కటి జీవితానుభవాలను ఎంపిక చేసుకునే అవకాశం ఎక్కువగా వుంటుంది. అందుకే అంతర్‌శక్తి నుండి బాహ్య జీవితంలోనికి మీ శక్తి యుక్తులను రాబట్టడం ఎంతగానో ప్రాక్టీసు (practice) చేయవలసి వుంది.

సూక్ష్మలోకాలలో (మరణానంతరం) ఎదురయ్యే అనుభవాలు చాల క్రొత్తవిగాను, గందరగోళ పరిచేవిగాను (భూమి మీద కాలంలో స్వప్నావస్థలలోని సూక్ష్మ శరీరయానం మీ ఎరుకలోనికి రాకపోవడం వల్ల) వుంటాయి. అయినప్పటికీ కొన్ని ఒడిదొడుకులు, సర్దుబాట్ల తర్వాత సూక్ష్మలోకాలకు అక్కడి పరిస్థితులకు అలవాటుపడడం జరుగుతుంది.

మతాలు బోధించే పరిమిత జ్ఞానానికి అలవాటు పడినందు వల్ల మరణంతోనే జీవితం పరిసమాప్తం అవుతుందని భావించడం జరుగుతుంది. మరణంతో చైతన్యశక్తి దేహంనుండి పూర్తిగా తొలగిపోయినపుడు భూమిపై జీవితం విస్మృతికి వస్తుంది. గతం గురించి ఈ విస్మృతి (మరుపు) అతికొద్ది కాలం మాత్రమే వుండి మళ్ళీ మీ స్మృతిలోనికి రావడం జరుగుతుంది. ఆ తర్వాత స్మృతిలోకి వచ్చినపుడు (భూమి మీద వదిలిపెట్టిన) మీ దేహాన్ని

సంభ్రమాశ్చర్యాలతో వీక్షించడం జరుగుతుంది. మతాచారాల ప్రకారం దేహాన్ని పాతిపెట్టడం లేదా దహనం చేయడాన్ని కూడ మీరు వీక్షిస్తుంటారు. ఆత్మ విజ్ఞాన సంపద విస్తారంగా వున్నవారికి సంభ్రమాశ్చర్యాలకు లోనవడమో లేదా భౌతిక వ్యామోహాల పట్ల మళ్ళీ ఆకర్షితమవడమో సంభవించదు. ఇక్కడ వివరిస్తున్నది మెజారిటీశాతం మానవుల మరణాంతర జీవితానుభవాల గురించి.

చిరిగిన వస్త్రాలను వదిలిపెట్టడంతో మీరు కంగారుపడకుండా వున్నట్లే, శవంగా మిగిలిన మీ దేహాన్ని విడిచిపెట్టినందుకు కంగారు వుండదు. కాని భౌతిక సుఖాల పట్ల వ్యామోహాలు ఇంకా మిమ్ములను వెంటాడుతుంటాయి. మరణించిన వెంటనే భయాందోళనలకు గురవడమూ, గందరగోళానికి లోనవడమూ తటస్థించినప్పటికీ మీకు గైడెన్స్ ఇవ్వడానికి మాస్టర్స్ (masters) సిద్ధంగా వుంటారు.

మరణానంతర జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు మనిషి మనిషికీ వేరుగా వుంటాయి. వారు పొందిన ఆధ్యాత్మిక జ్ఞానం + భావసంపదకు అనుగుణంగా అక్కడ (సూక్ష్మలోకాలలో) ఎదురవుతుంటాయి.

గత జన్మలనుండి కంటిన్యూ (continue) అవుతున్న సంస్కారాలు + భావ సంపద + జ్ఞానానికి పొడిగింపుగా భూమిమీద జన్మ పురోగమిస్తుంటుంది. ఇక్కడ దేహం వదిలిపెట్టిన తర్వాత (సూక్ష్మలోకాలలో) కూడ ఇక్కడ పొందిన సంస్కారాలు + భావసంపద + జ్ఞానానికి పొడిగింపుగా అక్కడ మీ ఆలోచనలు + భావాలు + ప్రవర్తన వుంటూ మరింత పురోగమించడానికి అవకాశముంటుంది. ఆత్మ చైతన్య పరిణామం ఎల్లప్పటికీ పురోగమిస్తుంటుంది గాని తిరోగమనం ఉండడమంటూ వుండదు.

భౌతికతలంలోని (on the earth) జీవితం ఎంతటి సార్ధకత + పరమార్థాన్ని కలిగివుండునో అదేమాదిరిగా మరణాంతర జీవితం కూడ సార్ధకత + పరమార్ధకతను కలిగి వుంటుంది.

మనిషి మరణించేటప్పుడు ఒక పద్ధతి ప్రకారం లేదా ఒక క్రమమైన మార్గంలో (ఆత్మ యొక్క చైతన్యశక్తి బదలాయింపు జరిగేటపుడు) భూతలాన్ని విడిచిపెడుతున్నట్లు భ్రాంతికి లోనవుతుంటాడు. ఉదాహరణకు : మరణం పొందిన మనిషి ఒక నది ప్రవాహంలో ప్రయాణిస్తున్నట్లుగానో, లేదా ఒక సొరంగం (tunnel) గుండా ప్రయాణిస్తున్నట్లు తన భ్రాంతి ద్వారా అనుభూతులను పొందుతుంటాడు. అంటే భూతలం (the earth) నుండి మరోతలం (another plane) లోకి మారుతున్నపుడు ఏదో ఒకదాని అన్వయంతో (reference) ప్రయాణిస్తున్నట్లు భ్రాంతి చెందడం ఆవశ్యకమవుతుంటుంది.

ఆత్మ (యొక్క) చైతన్యశక్తి ఒక నిర్దేశిక అన్వయం (reference) ద్వారా ప్రయాణించి సూక్ష్మలోకం చేరుకోవడమూ మరి అక్కడ (ఇప్పటికే మరణించిన) స్నేహితులు + బంధువులు మిమ్ములను స్వాగతించడానికి ఒక ఉత్సవం నిర్వహించడమూ జరుగుతున్నట్లు చిత్తభ్రాంతులకు లోనవడం జరుగుతుంది. భూమి మీద ఉత్సవాలు, పండుగలు, ఊరేగింపుల వంటివాటికి అలవాటు పడడం వల్ల అక్కడ కూడ (సూక్ష్మలోకాలలో) అటువంటివాటిని ఆశించడం వల్ల (అలాంటివే) ఎదురవుతుంటాయి.

నది మార్గంలో లేదా సొరంగ మార్గంలో ప్రయాణిస్తున్నట్లు చిత్తభ్రాంతులు ఏర్పడినప్పటికీ ఆ స్థితిలో అవి యదార్థంగానే సంభవిస్తున్నాయి. ఆ స్థితిలో అది కరక్టే!

క్రైస్తవ మతంతో సహా అన్ని మతాలు పాపం–పుణ్యం, స్వర్గం – నరకం, పాపప్రక్షాళన, పాపం నుండి పునరుజ్జీవనం లాంటి కాన్సెప్టులను (concepts) బోధించాయి కాబట్టి మరణానంతరం సూక్ష్మలోకాలలో కూడ వాటినే విశ్వసిస్తూ (అక్కడ మత గురువులు, దేవతలు లేదా ప్రబోధకులు ఎదురవుతుంటారమోనని నమ్ముతుంటారు). ఆ నమ్మకాలకు అనుగుణంగా మీకు క్రైస్తవ మతాలలోని గురువులు లేదా మీ మతాలతో ముడిపడిన గురువులు దర్శనమిచ్చి మీకు ఆధ్యాత్మిక పాఠాలను బోధిస్తారు. మిమ్ములను భ్రాంతి నుండి బయట పడవేసేందుకు ప్రయత్నం చేస్తారు.

మీ మత విశ్వాసాలకనుగుణంగా ప్రవక్తలు, సందేశకులు, సంరక్షకులు మిమ్ములను కాపాడుతారని వారి ద్వారా మాత్రమే మీరు పాప ప్రక్షాళన పొందుతామని మీరు (భ్రాంతికి లోనైన మీరు) సూక్ష్మలోకంలో కూడ విశ్వసిస్తుంటారు. అక్కడ మాస్టర్స్ (masters) మీ ఆలోచనా తరంగాలను పసిగట్టి మీ విశ్వాసాలకు అనుగుణంగానే మీ మత గురువులు, ప్రవక్తలు, సంరక్షకుల రూపంలో మీకు దర్శనమిస్తారు. (ఆ రూపంలోనే కంటిన్యూ అవుతూ) మిమ్ములను భ్రాంతి నుండి విముక్తుల్ని చేసి ఆధ్యాత్మిక పాఠాలను బోధిస్తారు. వారి బోధనల ద్వారా మీరు సూక్ష్మలోకాలలో వుంటున్నట్లు గ్రహిస్తారు.

భూమి మీద మీ మతాలు మీకు నేర్పిన జ్ఞానమంతా ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతిలో ఇచ్చే పాఠ్యపుస్తకంలోని జ్ఞానం లాంటిదే. దానివల్ల మీకు ఏమాత్రం ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ జరగదు. మీ మతాలు మీ ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణను ఆటంకపరుస్తున్నాయి. 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' మాదిరిగా భూమి మీద మీ ఆధ్యాత్మిక జ్ఞాన విస్తరణ చాల స్వల్పంగా వుండుట వలన భూమి మరియు తత్సమానమైన చైతన్యశక్తిగల సమాంతర లోకాలలో అనేకానేక జన్మలు తీసుకోవలసి వస్తుంది.

**ఒకటవ తరగతి పాఠ్యపుస్తకాన్ని జీవితకాలమంతా చదివితే ఏ విధంగా వుంటుందో ఆ మాదిరిగా భూమిమీద జీవితకాలమంతా ఒక గానుగెద్దు ప్రవృత్తితో స్వల్పమైన పరిణామంతో (evolution) ఎదుగుదల కాస్త మాత్రమే వుంటుంది. మీ మతాలు + మత గురువులు చేస్తున్నదదే.**

మరణం తర్వాత ఇక జీవితం వుండదు. స్వర్గం లేదా నరకానికి వెళ్ళి అక్కడ తీర్పు చెప్పబడుతుంది. మళ్ళీ జన్మలు అనేవి వుండవు. మరణం తర్వాత 'దేవుడు'లో లేదా 'పరమాత్ముడు'లో లీనమై పోవడమో, లేదా లయమైపోవడమో సంభవిస్తుంది – ఇలా రకరకాలుగా మీ మత విశ్వాసాల ఆధారంగా మీ నమ్మకాలు వుంటాయి. మరణానంతరం సూక్ష్మలోకాలలో కూడ (ఇవి) బలంగా మీ మనస్సులో నాటుకుపోవడం వల్ల ఆ భ్రాంతినుండి ఆ నమ్మకాల నుండి మిమ్ములను బయటపడవేసేందుకు ఆధ్యాత్మిక గురువులు చాల కృషిచేస్తారు.

ఇంకా భూమి మీద జీవించియే వుంటున్నట్లు, భూమి మీద మీ సంపాదన, ఆస్తులు, మీ భార్య, భర్త, పిల్లలు మీతోనే వుంటున్నట్లు, అసలు తాను మరణించనే లేదని... ఇలా భ్రాంతులు మిమ్మల్ని (ప్రారంభదశలో) ఆవహిస్తాయి. మీ భ్రాంతులకు అనుగుణంగానే అక్కడ మీ సంపాదన, ఆస్థులు, భర్త / భార్య, పిల్లలు, బంధువులు అక్కడ (భ్రాంతి వలన) కన్పిస్తుంటారు. అసలు తాను మరణించనే లేదని అన్పిస్తుంటుంది. ఇలాంటి అనుభూతులు మీలో చాలమందికి (మరణాంతరం) ఎదురవుతుంటాయి. ఆధ్యాత్మిక జ్ఞాన పరిధి ఎక్కువగా వున్న మనిషి పొందే అనుభూతులు వేరే విధంగా వుంటాయి. వాటిని తర్వాత చర్చిద్దాం!

ఇక్కడ నేను చెబుతున్నది మరణం సంభవించిన వెంటనే జరిగే పరిణామం గురించి, అనుభవాల గురించి (మెజారిటీశాతం) మనుషులు (వారి మరణాల తర్వాత) పొందే అనుభవాలు + అనుభూతుల గురించి వివరిస్తున్నాను.

సూక్ష్మలోకాలలో గైడెన్స్ ఇవ్వడానికి మీ మనోఫలకంలో (mental plane) భూమిపై మీ మత విశ్వాసాలకు అనుగుణంగా వున్న మత ప్రవక్తలు, మత ప్రబోధకులు, మత సందేశకులు మీకు గైడెన్స్ ఇవ్వడం జరుగుతుందని ఆకాంక్షిస్తుంటారు.

ఉదాహరణకు ఒక క్రైస్తవ వ్యక్తి (మరణానంతరం) సూక్ష్మలోకాలలో తనకు ఎదురయ్యే గురువు ఒక ఇస్లాం మతగురువు లేదా హిందూ మతగురువు కన్పిస్తే వారిని ఏమాత్రం విశ్వసించడు. వారినుండి గైడెన్స్‌ను పొందడానికి నిరాకరిస్తాడు. ఒక హిందువు మరణిస్తే సూక్ష్మలోకంలో అతనికి ఎదురయ్యే మాస్టర్ జీసస్ లేదా మోసెస్ రూపంలో కన్పిస్తే గైడెన్స్ తీసుకోవడానికి నిరాకరించడం జరుగుతుంది.

భూమి మీది మతాలు మానవజాతి చైతన్య పరిణామాన్ని వేగంగా ఎదగనీయకుండా చేస్తున్నాయి. మనిషి మత ఛాందస భావాల నుండి బయటపడాల్సిన తరుణమిది. ఇంకా ఎన్నాళ్ళు మతాల ఉచ్చులో చిక్కుకుంటారు? మతాలు అనేవి భూమి మీద మనిషిమీద బలవంతంగా రుద్దబడుతున్నాయి. కాని విశ్వభాషలో (cosmic language) ఆత్మశక్తి, చైతన్యశక్తి అనేవి వుంటాయి.

ఆత్మయొక్క అపరిమిత తత్వం గురించి, ప్రతిఒక్కరూ తమ స్వంత ఆత్మశక్తితో జీవితంలో ఎదురయ్యే సవాళ్ళను (challenges) ఎలా పరిష్కరించుకోవచ్చునో, స్వేచ్ఛగా ఆనందంగా ఎలా జీవించవచ్చునో ఇత్యాది

విషయాల పైనా (సూక్ష్మలోకాలలో) మీకు ఆధ్యాత్మిక గురువులు బోధించడం జరుగుతుంది. నేర్చుకోవడం లేదా నేర్చుకోకపోవడం అనేది మీ ఇచ్ఛాశక్తిపై ఆధారపడివుంటుంది.

మరణం సంభవించిన వెంటనే మిమ్ములను గైడ్ (guide) చేయడానికి కనీసం ఇద్దరు మాస్టర్స్ (two masters) సిద్ధంగా వుంటారు. భయాందోళనలు + మానసిక భ్రాంతులు అనేవి ఉత్తుత్తివేనని, ఈ విశ్వమంతా మహామూల చైతన్యశక్తితో ఆవరించి వుందని, ఆత్మశక్తికి పరిమితులంటూ ఏవీ వుండవని మీకు బోధించడం జరుగుతుంది.

ఒక కనురెప్పపాటు కాలంలో (ఆ సూక్ష్మలోకాలలో) మీ ఆకాంక్షలకు, అభీష్టాలకు, నమ్మకాలకు అనుగుణంగా ఎంచుకోవడానికి పది లేదా అంతకంటే ఎక్కువ పరిసరాలు (environments) మీకు కన్పిస్తాయి. అవి అలా కనిపించడానికి కారణాలు లేదా సందర్భోచితాలు అంటూ ఏవీ వుండవు. ఒకదాని తర్వాత ఒకటి చకచకా అవి కన్పిస్తాయి. ఆ పరిసరాలు దృశ్యాలు ఎందుకలా కన్పిస్తున్నాయి అనేదానికి నిర్ధిష్టమైన కారణాలంటూ ఏవీ వుండవు. సినిమా రీళ్ళు చకాచకా మారిన విధంగా అలా కన్పిస్తాయి.

వాటినుండి మీ ఆలోచనలు, ఆకాంక్షలు, నమ్మకాలకు అనుగుణంగా వున్నదానిని ఎంచుకుని ఆ పరిస్థితులు + పరిసరాలకు అనుగుణంగా మీ జీవితానుభవాలు వుండేటట్లుగా ఎంచుకోవడం జరుగుతుంది.

భూలోకమైనా లేదా మరేలోకమైనా మీ వాస్తవాలను మీరే సృష్టించు కోవటం జరుగుతుంది. సర్వకాల సర్వ అవస్థలలోనూ మీకు గైడెన్స్ ఇవ్వడానికి మీ అంతర్ ప్రపంచంనుండి మరియు బాహ్యప్రపంచం నుండి ఈ విశ్వం సంసిద్ధంగా వుంటుంది.

మరణానంతరం ఎదురయ్యే జీవితానుభవాలను తర్వాత పుస్తకాలలో ఇంకా వివరించడం జరుగుతుంది.

పరిశుద్ధమైన భావనలతో అపరిమితమైన ఆత్మశక్తి పట్ల అచంచలమైన విశ్వాసంతో చైతన్య పరిణామ పురోగతిని వేగంగా పొందుదురుగాక!